www.ninadam.co.in

సోమవారం
5-2-2024
సంపుటి : 20 సంచిక : 146
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

నినాదం

నిఖార్సైన జర్నలిజం

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

కృష్ణానదిలో జలదోపిడీకి కారణం

కేసీఆరే

- వారి పాపాలు కప్పిపుచ్చి.. కాంగ్రెస్ మీద నెట్టే పనిలో ఉన్నారు
- విభజన చట్టం వల్ల రాష్ట్రానికి నష్టం జరిగితే కేసీఆరే బాధ్యులు
- ప్రజలను గందరగోళానికి గురిచేసి బీఆర్ఎస్ నేతలు లబ్ధి పొందారు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కృష్ణా, గోదావరి నదులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు చేసిన పాపాలను కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తున్నారని, దీని వల్ల రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మాట్లాడారు. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు లొంగిపోయిన విధానం వివరించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) : విభజన చట్టం ప్రకారం కృష్ణ గోదావరి నదుల మీద ప్రాజెక్ట్‌ల ను కేంద్రాన్ని అప్పగించే విది విధానాలు ఖారారు చేశారని అన్నారు. దీని కోసం బోర్డులను కూడా ఏర్పాటు చేశారని, ఇది పార్లమెంట్ ఆమోదం కూడా పొందిందన్నారు. 2014లో వారి హయాం లో చట్టం రూపొందిచారని, ఈ చట్టం ఇలా ఉండటానికి కారణం వీరేనని ఆరోపించారు. 811 టీఎంసిలను ఎలా విభజించుకోవాలి.. దీనిపై ఇరు రాష్ట్రాలు ఎలా పెంచుకోవాలి అనేదానిపై కేంద్ర ప్రభుత్వం ఓ కమిటీ వేసిందన్నారు. 2015 లో జరిగిన సమావేశంలో ఏపీకి 512, తెలంగాణకు 299 అంటూ అప్పుడే ఒప్పందానికి ఒప్పుకున్నారని అన్నారు. 299 టీఎంసీ లకు ఒప్పుకున్నది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కృష్ణ పరి వాహకం తెలంగాణలోనే ఎక్కువ ఉంటుందన్నారు. కానీ పరి వాహక ప్రాంతం ఆధారంగా పంపకాలు జరగలేదని మండి పడ్డారు. 500 టీఎంసీల నీటి హక్కులను ఏపీ కి దారదత్తం చేశారని ఆరోపించారు. గత ఏడాది జనవరి 27న 16 వ కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందన్నారు. ➤ మిగతా 2వ పేజిలో..

దావాజీ బడి... మూతబడి...

- సర్కారు సదువుకోసం తండాల తండ్లాట
- టీచరు రాక చదువుకు దూరమైన విద్యార్థులు
- మూతబడ్డ పాఠశాల కాస్త పశువుల పాకగా మారిన వైనం
- ప్రైవేటులో చేరలేక చదువు చాలించిన కొందరు
- నిర్లక్ష్యానికి నిదర్శనం వనపర్తి జిల్లా విద్యాధికారగణం

ప్రభుత్వాలు ఎంతటి ప్రణాళికలతో పనిచేసినా, వాటిని అమలుచేసే అధికారుల్లో అంకితభావం లోపిస్తే ఏ శాఖలోనూ సత్ఫలితాలు రావు. పరిస్థితి, దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా మారుతుంది. విద్యా, వైద్య సేవల స్థాయే దేశ,రాష్ట్ర అభివృద్ధి స్థాయిని నిర్ణయిస్తుంది.తరువాతి తరం ప్రగతికి పునాదిగా మారుతుంది. అంతటి ప్రాధాన్యత గల సదరు ఆ శాఖల్ని లోపాలు ఆవహించినా,సంబంధిత అధికారగణం నిర్లక్ష్యం వహించినా అక్కడి సమాజం దుష్పరిణామాల బారిన పడుతుంది. సరిగ్గా ఇదే కోవకు చెందిన వనపర్తి జిల్లాలోని ఓ మారుమూల తండావైపు నినాదం తొంగిచూసింది. ఆ ప్రాంత పేద విద్యార్థులు చదువుకోసం పడుతున్న నానా అవస్థలపై ఆలోచింపదగిన ప్రత్యేక కథనాన్ని ఆవిష్కరించింది.

వనపర్తి జిల్లా పానగల్ మండల పరిధిలోని దావాజీ పల్లి తండాకు చెందిన ప్రభుత్వ పాఠ శాల మూడేళ్ల క్రితం మూతపడింది. మొదట్లో ఈ పాఠశాల విద్యార్థుల స్థెంతు సుమారు 30 వరకు ఉండేదని గ్రామస్థులు చెబుతున్నారు. క్రమేపీ విద్యార్థుల సంఖ్యతగ్గటంతో ప్రభుత్వం సదరు పాఠశాలను పూర్తిగా ఎత్తివేసింది.

➤ మిగతా 2వ పేజిలో..

గత పాలకులు దేశ చరిత్రను

నిర్లక్ష్యం చేశారు

అస్సాంలో ర్యాలీలో ప్రధాని నరేంద్రమోడీ

అస్సాం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) : ప్రధాని నరేంద్రమోడీ పరోక్షంగా కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేశారు. అస్సాంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం వెళ్లిన ప్రధాని, అక్కడ ర్యాలీలో మాట్లాడారు. స్వాతంత్ర్యానంతరం అధికారంలో ఉన్న వారు ప్రార్థనా స్థలాల ప్రాముఖ్యతను అర్థం చేసుకోలేకపోయారని, తమ సంస్కృతిని, గతాన్ని చూసి సిగ్గు పడ్డారని ఆదివారం అన్నారు. రాజకీయ, సొంత ప్రయోజనాల కోసం తమ స్వంత సంస్కృతి మరియు చరిత్ర గురించి సిగ్గుపడే ధోరణిని ప్రారంభించారని, ఏ దేశం కూడా ➤ మిగతా 2వ పేజిలో..

విపక్ష కూటమిలో ఆరని చిచ్చు

రాహుల్ యాత్రకు ఆహ్వానం అందలేదన్న అఖిలేష్ యాదవ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) : లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్ధుబాటు సహా ఇతర అంశాల్లో విభేదాలతో విపక్ష ఇండియా కూటమిలో చిచ్చు రేగిన నేపథ్యంలో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన ➤ మిగతా 2వ పేజిలో.

కంపెనీలు పెడతారా... భూములు ఇచ్చేస్తారా

రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): రాష్ట్ర విభజనకు ముందు జరిగిన భూకేటా యింపులు, తర్వాత జరిగిన కేటాయింపుల పై మంత్రి సమీక్షించారు. 2014 తర్వాత జరిగిన భూ కేటాయింపులు, ఏయే కంపెనీలు యెంత మేర, ఏ అవసరాల నిమిత్తం భూమి పొందింది, ప్రస్తుత వినియోగం ఎంత, నిరుపయోగంగా ఉన్న భూముల వ్యవహారాలపై మంత్రి ఆరా తీశారు. ఏళ్ళు గడిచిన సంబంధిత కంపెనీలు భూములు వినియోగించుకోకపోవడం పై అధికారుల ద్వారా ఆరా తీశారు. భూములు పొందిన సంస్థలు వారి ప్రయోజనాలకు కాకుండా థర్డ్ పార్టీలకు లీజుకు ఇచ్చిన అంశాలపై ఆరా తీశారు, అలా థర్డ్ ➤ 2వ పేజిలో..

నమీబియా అధ్యక్షుడు

కన్నుమూత

మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్‌ను

మడతపెట్టి కొట్టుడే

- అరవై రోజులైనా ఆరు గ్యారంటీలకు దిక్కులేదు...
- కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే హామీలు అమలు చేస్తరంట
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- లంక బిందెల కోసం కాంగ్రెస్ వాళ్లు గడ్డపారలతో తిరుగుతున్నారు
- ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- బిఆర్ఎస్ కార్పొరేటర్‌లు, నాయకులపై చేస్తున్న బెదిరింపులను మూకుమ్మడిగా ఎదుర్కొంటాం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్): వంద రోజులలో ఆరు గ్యారంటీ పథకాలను అమలు పరుస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుకుంటే ఆ ఆ తర్వాత నుండి ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మల్కాజ్ గిరి లోని లక్ష్మీ సాయి గార్డెన్స్ లో ఆదివారం మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంబిసి చైర్మన్ నందికంటి శ్రీధర్, బిఆర్ఎస్ యువ నాయకులు డాక్టర్ చామాకూర భద్రా రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తాన్నారు. మల్కాజిగిరి ముఖచిత్రాన్ని మార్చామని, చేసిన అభివృద్ధితో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి అత్యధిక ఓటింగ్ చేసుకుంటూ మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థిని గెలిపించుకుం టామన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన యాభై రోజుల్లోనే ఈ పాలనలో తెలంగాణ ప్రజలు విసిగివేజారి మాకొద్దు ఈ ప్రభుత్వము అనే స్థాయికి తీసుకొచ్చారన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని 28 కోట్ల వ్యాయమంతో రైల్వే గేటు వద్ద ➤ 2వ పేజిలో..

పద్మ పురస్కార గ్రహీతలకు తెలంగాణ సర్కార్ సన్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) : పద్మ పురస్కార గ్రహీతలను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. పద్మా అవార్డు గ్రహీతల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మెగాస్టార్ చిరంజీవితో పాటు మరో ఆరుగురిని ప్రభుత్వం సత్కరించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, మొదటి సినిమాలో ఎలాంటి తపన ఉందో 46 ఏళ్ల తరువాత కూడా చిరంజీవిలో అదే తపన ఉందన్నారు. ➤ 2 లో..

బీజేపీ ముందు తలవంచను

- నన్ను బీజేపీలో చేరమని అడుగుతున్నారు
- బీజేపీలో ఎప్పటికీ చేరబోనని చెప్పాను
- బీజేపీ ఎలాంటి కుట్ర పనైనా చేయగలదు
- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. తనను బీజేపీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆప్ ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్న ఆరోపణల కేసు విచారణ నేపథ్యంలో కేజ్రీవాల్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'బీజేపీ ఎలాంటి కుట్ర పనైనా చేయగలదు. నేను కూడా గట్టిగానే ఉన్నా. ఎప్పటికీ లొంగిపోను. నన్ను బీజేపీలో చేరమని అడుగుతున్నారు. నన్ను ఒంటరిని చేయాలని ప్రయత్నిస్తున్నారు. బీజేపీలో ఎప్పటికీ చేరబోనని చెప్పాను. అది ఎప్పటికీ జరగదు.' అని ఢిల్లీలోని రోహిణిలో పాఠశాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆప్ అధినేత మాట్లాడారు. ➤ 2వ పేజిలో..

ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్

- వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు ఓటు వేయడం దండగ
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) : వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు పడుతున్నాయన్నారు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్. ఇవాళ ఆయన కరీంనగర్‌లో మాట్లాడుతూ.. దేశాన్ని ఆర్థికంగా నిలబెట్టేలా చర్యలు .. ప్రపంచంలోనే ఇండియాను 3వ స్థానానికి తీసుకెళ్లడానికి నిరంతర కృషి చేశారన్నారు. బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా దేశాభివృద్ధి కోసం శ్రమిస్తుందని, దేశ ప్రజలంతా మోడీ ప్రభు త్వంపై విశ్వాసంతో ఉన్నారన్నారు. దేశంలో రాబోయేది.. ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అని ఆయన వ్యాఖ్యానించారు. కేసీఆర్ బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వం పోయినా. కాంగ్రెస్ రూపేనా మరో అవినీతి ప్రభుత్వము వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సర్కార్ జాతీయ కాంగ్రెస్‌కి ➤ 2వ పేజిలో..

న్యాయ వ్యవస్థలో టెక్నాలజీ వాడకంతో

సమూల మార్పులు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) : న్యాయ వ్యవస్థలో టెక్నాలజీ వాడకం తో మొత్తం వ్యవస్థ సరళతరం అవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఢిల్లీలో ఆదివారం జరిగిన కామన్‌వెల్త్ అటార్నీస్ సొలిసిటర్స్ జనరల్ సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను అందరికీ ➤ 2వ పేజిలో..

ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా

ప్రాంతీయపార్టీలు

- ప్రాంతీయ పార్టీల మెడకు బిగుస్తున్న ఉచ్చు
- ఇడి, సిబిఐ వేధింపులతో దెబ్బతీసే యత్నం
- ఇదే జరిగితే బపలడేది కాంగ్రెస్ మాత్రమే

ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవ న్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదము ట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ఈ క్రమంలో మరోమారు ఇడి ఆయనను విచారణల పేరుతో పిలుస్తూనే ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో ➤ 2వ పేజిలో..

ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రాంతీయపార్టీలు

బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాటకలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడింది. తెలుగుదేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ ఆత్మరక్షణలో పడిందనడానికి నిదర్శనం. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. ఈ పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికల నాటికి దక్షిణాదిలో బీజేపీ వ్యూహం ఏ విధంగా ఉంటుందన్నదే ముఖ్యం. తెలంగాణలో మోదీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది.

తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల తర్వాత ఎన్ని ప్రాంతీయ పార్టీలు ఉంటాయో, ఎన్ని మిగిలిపోతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే.

కృష్ణానదిలో జలదోపిడీకి కారణం కేసీఆరే

ఈ సమావేశంలో కేంద్రానికి ప్రాజెక్ట్‌లను అప్పగిస్తామని ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. 17 వ బోర్డు సమావేశంలో కూడా ఇదే జరిగిందన్నారు. 2023 మార్చిలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో దీని నిర్వహణ కోసం బోర్డుల కోసం ప్రభుత్వం నిధులను కేటాయించిందన్నారు. ప్రజలను గందరగోళానికి గురిచేసి బీఆర్ఎస్ నేతలు లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాపాలను కాంగ్రెస్‌పై నెట్టే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. కేసీఆర్ ఎంపీగా ఉ?న్నప్పుడే విభజన చట్టంలో ఈ అంశాలు పొందుపర్చారని గుర్తుచేశారు. కేసీఆర్ సూచన మేరకే అప్పట్లో ఈ చట్టాన్ని రూపొందించారని అన్నారు. ఇప్పుడు విభజన చట్టం వల్ల రాష్ట్రానికి ఏదైనా నష్టం జరిగితే దానికి కేసీఆరే బాధ్యులని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కృష్ణా, గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వంకు అప్పగించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగీకరించిందని ?అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో సెక్షన్ 84 నుంచి 89 వరకు విధివిధానాలను ఖరారు చేసే రూల్స్ ఫ్రేమ్ చేశారని తెలిపారు. ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే పక్రియకు పునాది రాయి వేసింది 2014లోనని అప్పుడు కేసీఆర్ ఎంపీగా మద్దతు ఇచ్చారని తెలిపారు.

గత పాలకులు దేశ చరిత్రను నిర్లక్ష్యం చేశారు

దాని చరిత్రను నిర్లక్ష్యం చేయడం ద్వారా అభివృద్ధి చెందదని ప్రధాని అన్నారు. గత పదేళ్లలో పరిస్థితి మారిపోయిందని, బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి, వారసత్వ రక్షణను చేస్తోందని వెల్లడించారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ ఆహ్వానాన్ని కాంగ్రెస్ నేతలు ఖర్గే, సోనియాగాంధీ, అధిర్ రంజన్ చౌదరి తిరస్కరించిన కొద్ది రోజుల తర్వాత ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కాంగ్రెస్ ఈ కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్/ బీజేపీదిగా వర్ణించింది. తాజాగా అస్సాం పర్యటనలో ప్రధాని మోడీ రూ. 498 కోట్లతో కామాఖ్య దివ్యలోక్ పరియోజన కారిడార్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. గత 10 ఏళ్లలో అస్సాంలో శాంతి నెలకొందని, 7,000 మందికి పైగా ప్రజలు ఆయుధాలను వదిలేశారని అన్నారు. మొత్తం రూ.11,600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోడీ ఆవిష్కరించారు.

నమీబియా అధ్యక్షుడు కన్నుమూత

విండ్‌హోక్: నమీబియా అధ్యక్షుడు హేజ్ గింగోబ్(82) క్యాన్సర్‌తో కన్నుమూశారు. కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న హేజ్.. ఆదివారం తెల్లవారుజామున గెంగోబ్ విండ్‌హోక్‌లోని లేడీ పోహంబా ఆసుపత్రిలో మరణించాడని ప్రెసిడెన్సి తెలిపింది. హెజ్ గింగోబ్ మృతిచెందారని సోషల్ మీడియా పోస్టు కూడా విడుదల చేశారు. కొన్ని రోజుల క్రితం సాధారణ వైద్య పరీక్షల తర్వాత ఆయనకు క్యాన్సర్ సోకినట్లు వైద్య బృందాలు తెలిపాయి. ఈ క్రమంలో చికిత్స కోసం యునైటెడ్ స్టేట్స్‌కు వెళతానని హేజ్ పేర్కొన్నట్లు ప్రెడిడెన్సీ తెలిపింది. 2014లో ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే తనకు ప్రోస్టేట్ క్యాన్సర్ సోకినట్లు హేజ్ తెలిపారు. మరుసటి సంవత్సరం ఆయన అధ్యక్షుడయ్యాడు.

మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్‌ను మడతపెట్టి కొట్టుడే

నిర్మాణంతోపాటు మల్కాజిగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్‌లో నివాసముంటున్న నివాసితులకు కోర్టు ద్వారా స్టే ఆర్డర్ తో పాటు, ఆ ప్రాంతంలో ఉన్న నివాసాలకు బూస్టర్ ద్వారా మంచి ప్రెషర్ తో నీళ్లందించడం, మహీంద్రా హిల్స్ లో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం వంటి సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు పరుసామని చెప్పే గద్దెనెక్కిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే 101 వ రోజు నుంచి బొంద తొవ్వడం మొదలు పెడదామన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటినుండి కేసీఆర్ ను బదనాం చేయడం తప్ప రేవంత్ రెడ్డి చేసే పని ఏమీ లేదన్నారు. మల్కాజిగిరి ఎంపీగా ఉన్న, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మల్కాజిగిరిలో సమస్యలపై ప్రశ్నిస్తానని చెప్పి ఎ ఒక్కరోజు మల్కాజిగిరి సమస్యలను పార్లమెంట్ లో ప్రశ్నించలేదన్నారు. ఇక్కడ మల్కాజిగిరిలో పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి ఉధృత్వానికి లోనవుతున్నారన్నారు. ప్రజలను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే వేధింపులకు పాల్పడితే రాష్ట్రవ్యాప్తంగా అందరం వచ్చి మల్కాజిగిరి లో దిగుతామన్నారు. మల్కాజిగిరి ప్రజలు ధైర్యంగా ఉండాలని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి లో బిఆర్ఎస్ జండాలు ఎగర వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ కార్పొరేటర్ లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మున్నీష్, మాజీ కార్పొరేటర్ లు జీ కే శ్రీదేవి హనుమంత్ రావు, ఆకుల నర్సింగ్ రావు, సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, రావుల అంజయ్య, జితేందర్ రెడ్డి, అమీనుద్దిన్, డొలి రమేష్, ఢిల్లీ పరమేష్, సిద్ది రాములు, కిట్టు, శివ కుమార్ గౌడ్, జెకె సాయి గౌడ్, ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్

ఫండింగ్ చేస్తోందని, రాహుల్ యాత్ర కోసం రేవంత్ రెడ్డి విలువైన బస్సును ఏర్పాటు చేశారన్నారు. దేశంలో అధికారంలోకి రాని కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు ఓటు వేయడం దండగ అని ఆయన వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సంక్షేమంను సమతూకం తో బడ్జెట్ ప్రవేశపెట్టారని, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి లక్ పతి పథకం ప్రవేశ పెట్టి 3కోట్ల మంది మహిళలకు లబ్ది చేకూరేలా బడ్జెట్ కేటాయించిందన్నారు. గత పదేళ్లుగా మహిళల అక్షరాస్యత శాతం 25 పెరిగిందని, బీఆర్ఎస్ కు రాజకీయ భవిష్యత్తు లేదని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది .. అది కాంగ్రెస్ గెలుపు కాదని, గ్యారెంటీ లు అమలు చేయకుండా దాట వేస్తోందన్నారు. ఓఆర్ఆర్, కాళేశ్వరం, ధరణి అవినీతి అని ప్రస్తావించిన రేవంత్ రెడ్డి నేడు నోరు మెదపడం లేదని, సీబీఐ విచారణ అని గతం లో చెప్పిన రేవంత్ రెడ్డి మిన్నకుండి పోవడం దేనికి సంకేతమన్నారు. కాంగ్రెస్ నేతలు బీజేపీ ని నిలువరించే ప్రయత్నం చేస్తున్నారని, తెలంగాణా లో పదికి తగ్గకుండా పార్లమెంట్ స్థానాలను గెలుస్తామన్నారు.

పద్మ పురస్కార గ్రహీతలకు తెలంగాణ సర్కార్ సన్మానం

పద్మ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం జరపడం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత అని, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేస్తోందన్నారు. ప్రతీ ఒక్క పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు 25 లక్షల క్యాష్ రివార్డ్ ప్రభుత్వం ఇస్తోందన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు ప్రతీ నెలా 25 వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

న్యాయ వ్యవస్థలో టెక్నాలజీ వాడకంతో సమూల మార్పులు

అందుబాటులో ఉండేలా, జవాబుదారీతనంతో, పరిమిత ఖర్చులో న్యాయం అందేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ దిశగా సరైన ఫలితాలు సాధించాలంటే న్యాయ వ్యవస్థలో టెక్నాలజీ వాడకం పెరగడం కీలకమని స్పష్టం చేశారు. 19వ శతాబ్దపు చట్టాలతో 21వ శతాబ్దంలో మనం న్యాయాన్ని ప్రసాదించలేమని పేర్కొన్నారు. సవాళ్లతో కూడిన సంక్లిష్ట సమయంలో న్యాయ వ్యవస్థలో సాంకేతికతతోనే మొత్తం న్యాయ ప్రక్రియను సరళతరం చేయవచ్చని అమిత్ షా అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు చట్టాల అమలుతో భారత క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంతాధునిక క్రిమినల్ జస్టిస్ వ్యవస్థగా ఎదుగుతుందని షా పేర్కొన్నారు. ఇక ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా హాజరయ్యారు.

విపక్ష కూటమిలో ఆరని చిచ్చు

భారత్ జోడో న్యాయ్ యాత్రకు సంబంధించి తనకు ఇప్పటివరకూ ఆహ్వానం అందలేదని పేర్కొన్నారు. ఆహ్వానం కోసం తామెందుకు వేచిచూడాలని ఆయన ప్రశ్నించారు. రాహుల్ యాత్ర ప్రస్తుతం జార?ండ్‌లో సాగుతుండగా యూపీ సహా పలు రాష్ట్రాల మీదుగా వెళుతూ ముంబైలో ముగియనుంది. రాహుల్ జోడో న్యాయ్ యాత్ర యూపీలో ప్రవేశిస్తే మీరు హాజరవుతారా అని ప్రశ్నించగా అఖిలేష్ బదులిస్తూ ఎన్నో భారీ కార్యక్రమాలు జరుగుతున్నా తమకు ఆహ్వానాలు అందడం లేదని అన్నారు. ఆహ్వానం కోసం తాము ఎందుకు అడగాలని ఆయన ప్రశ్నించారు. కాగా భారత్ జోడో న్యాయ్ యాత్ర ఆదివారం ధన్‌బాద్ గుండా జార?ండ్‌లోకి ప్రవేశించింది. ఈ యాత్ర ఫిబ్రవరి 14న యూపీలో ఎంటరవనుంది. 67 రోజుల అనంతరం రాహుల్ యాత్ర మార్చి 20న ముంబైలో ముగుస్తుంది.

బీజేపీ ముందు తలవంచను

ఢిల్లీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం తన బడ్జెట్‌లో 40 శాతాన్ని పాఠశాలలు, ఆసుపత్రుల కోసం ఖర్చు చేయగా, బీజేపీ నేతృత్వంలోని కేంద్రం జాతీయ బడ్జెట్‌లో 4 శాతం మాత్రమే ఖర్చు చేస్తుందని కేజ్రీవాల్ ఆరోపించారు. జైలులో ఉన్న ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ గురించి కూడా కేజ్రీవాల్ ప్రస్తావించారు. "ఈరోజు అన్ని కేంద్ర ఏజెన్సీలు మన వెంటే పడుతున్నాయి. మంచి పాఠశాలలను నిర్మించడమే మనీష్ సిసోడియా చేసిన తప్పు. మంచి ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్‌లు నిర్మించడమే సత్యేంద్ర జైన్ చేసిన తప్పు. పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయకపోతే మనీష్ సిసోడియా జైలుకు వెళ్లేవారు కాదు. బీజేపీ అన్ని రకాల కుట్రలు చేస్తోంది. కానీ మమ్మల్ని అడ్డుకోలేకపోయారు" అని అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. ఆప్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్న ఆరోపణల కేసులో మంత్రి అతిశీకి నోటీసులు అందించేందుకు ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నేడు ఆమె నివాసానికి చేరుకున్నారు. ఆమె లేకపోయేసరికి చాలా సేపు అక్కడే వేచి ఉన్నారు. కార్యాలయ సిబ్బందికి నోటీసులు అందించాలని అతిశీ కోరినప్పటికీ వారు నిరాకరించారు. ఇదే కేసులో సీఎం కేజ్రీవాల్‌కు శనివారం నోటీసులు అందించారు.

కంపెనీలు పెడతారా...

భూములు ఇచ్చేస్తారా

పార్టీలకు జరిగిన లీజు అగ్రిమెంట్లు, పొందుతున్న ఆదాయం అంశాలపై నివేదిక సమర్పించాలని సంస్థ ఉన్నతాధికారులను ఆదేశించారు. గతంలో భూములు పొంది, ఈడీ , సిబిఐ లాంటి సంస్థలు జప్తు చేసిన భూములపై హక్కు తిరిగి పొందేలా న్యాయస్థానాల్లో పోరాటం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జాయింట్ వెంచర్ లో భాగంగా పలు సంస్థలు, కంపెనీలు డివిడెండ్, షేర్ హోల్డ్ అమౌంట్ చెల్లించని అంశాలపై మంత్రి నివేదిక అందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఏర్పాటు జరిగిన పలు పారిశ్రామిక పార్కుల ప్రస్తుత పరిస్థితిపై సంస్థ అధికారులు మంత్రికి వివరించారు. టీఎస్ఐఐసి అధికారులు అందరు అందుబాటులో ఉండాలని, చాలా జిల్లాల్లో ప్రజాప్రతినిధులకు అధికారుల అందుబాటు ఉండటం లేదన్న వార్తలు వినిపిస్తున్నాయని, ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాల్నయి సూచించారు. రాష్ట్ర అభివృద్ధిలో పరిశ్రమల శాఖ అధికారుల కృషి చాల ఉందని, మరింతగా సంస్థ అభివృద్ధి కోసం సూచనలు, సలహాలతో పాటు సమస్యలు కూడా లిఖిత పూర్వకంగా ఇవ్వాలని ఉద్యోగులకు మంత్రి సూచించారు. ప్రతి అధికారి ఫీల్డ్ విసిట్ చేసి, కేటాయించిన భూములు, సంబంధిత కంపెనీ వినియోగించ భూమి, ఒక వేళా ఎందుకు వినియోగించలేదు అన్నదానిపై కారణం, తదితర అన్ని వివరాలతో త్వరితగతిన నివేదిక అందించాలని సంస్థ ఎండిని మంత్రి ఆదేశించారు.

పాలమూరులో కాషాయ జెండా ఎగరడం ఖాయం

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ప్రవాస్ యోజన సమావేశం లో భాగంగా కార్యకర్తలను క్షేత్ర స్థాయిలో కలిసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మహబూబ్ నగర్ జిల్లా బీజేపీ పార్టీ కి అడ్డా పాలమూరు లో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు బండి సంజయ్. తెలంగాణ లో 10 కి పైగా పార్లమెంట్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని, బీఆర్ఎస్ పార్టీ దగాకోరు పార్టీ ప్రజలను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురించేసింది కబ్జాలకు పాల్పడిన నాయకులందరు కాంగ్రెస్ పార్టీలోకి వలస వెళ్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా కృష్ణా జలాలపై బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలపై బీజేపీ ప్రజల్లోకి వాస్తవ విషయాలను తీసుకెళ్తుంది గత ప్రభుత్వాలు చేసిన అక్రమాలను బీజేపీ బయట పెట్టిందన్నారు. కేటీఆర్ ఇప్పటికి కేసీఆర్ సీయం అనుకుంటున్నారు బీఆర్ఎస్ పార్టీ కొంప ముంచిందే కేటీఆర్ అని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలమూరు లో బీజేపీ పార్టీ జెండా ఎగురుతుంది.. మరోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ అని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్, బిఆరెస్ పార్టీ లు రెండు ఒక్కటే అని బండి సంజయ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలంగాణ లో బీజేపీ అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలవాల్సిందేనని, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ కి వ్యతిరేకంగా ఓట్లు వేస్తే కాంగ్రెస్ గెలిచిందే తప్ప.. కాంగ్రెస్ మీద అభిమానంతో జనం ఓట్లు వేయలేదని తెలిపారు. అన్ని సర్వే ఫలితాలు పాలమూరు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని చెప్పారు ఎంపీ బండి సంజయ్.

ఆటో ఈఎంఐ కట్టలేకపోతున్నాం..

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువులో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పర్యటించారు. పటాన్ చెరు బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు హరీశ్ రావు. ఈ సందర్భంగా పలువురు ఆటో కార్మికులు ఈఎంఐలు కూడా చెల్లించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో రోడ్డున పడ్డామని వాపోయారు. మాకు సహాయం చేయాలని కోరారు. ప్రభుత్వాన్ని వేడుకున్నట్లు తెలిపారు. కుటుంబ పోషణకు ఆటో నడపడం ఒక్కటే మార్గమని దిక్కని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఉచిత బస్సు మంచిదే అయినా కస్టమర్లు లేక ఆటోలు నడపలేకపోతున్నామని అన్నారు. రోజుకు రూ.100 కూడా సంపాదించే పరిస్థితి లేదని వాపోయారు. కొత్త తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై స్పందించిన హరీష్ రావు.. ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తామన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసమస్యల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని ఆటోడ్రైవర్‌లకు హితవు పలికారు. 6.5 లక్షల మంది ఆటోడ్రైవర్ల తరపున అసెంబ్లీలో బీఆర్ఎస్ గళం వినిపిస్తామన్నారు. ఆత్మహత్యల వంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రభుత్వం నెలకు 10 వేలు ఇచ్చే వరకు పోరాడుతామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ఆటో కార్మికులు తదితరులు ఉన్నారు. విషయంలో కాంగ్రెస్ చేతులెత్తేసిందని అన్నారు. మేం గెలిచాక 15 వేల రైతుబంధు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. వడ్లకు బోనస్, వృద్ధాప్య పెన్షన్ పెంపు, 2 లక్షల రుణమాఫీ చేస్తామంటూ ప్రచారం చేశారని,, ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టింది..12 మంది డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల కరెంట్ ఇస్తే ఇప్పుడు 15 నుంచి 16 గంటల కరెంటు వస్తుందన్నారు. కాంగ్రెస్ వచ్చాక ఇన్వెటర్లు, జనరేటర్లకి డిమాండ్ పెరిగిందన్నారు. గల్లీలో, ఢిల్లీలో ఎవరన్నా తెలంగాణ ప్రజల తరపున

పోరాడేది మాత్రమే అన్నారు. మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీని 40 సీట్లు తెచ్చుకోమని ఛాలెంజ్ చేసిందని, ఇండియా కూటమి పని అయిపోయింది..ఒక్కొక్కరు కూటమి నుంచి బయటికి వస్తున్నారని తెలిపారు. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చితే మేం శభాష్ అంటామన్నారు. నిరుద్యోగులకు ఫిబ్రవరి 1న గ్రూప్ నోటిఫికేషన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మనకి స్పీడ్ బ్రేకర్ లాంటివన్నారు. రాజస్తాన్, ఛత్తీస్ ఘడ్ లో ఐదేళ్లకే కాంగ్రెస్ ఇంటి బాట పట్టిందన్నారు. బీజేపీ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఒక్క రూపాయి అయినా తెలంగాణకి తెచ్చాడా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో అధికారంలో వచ్చే పరిస్థితి లేదన్నారు. రాముడు అందరి వాడు..రాజకీయంగా వాడుకొని ఓట్లు అడుగుతామంటే ఎవరు వెయ్యరన్నారు. ఏం చేశారో చెప్పుకోవడానికి ఏం లేక దేవుడి పేరుతో ఓట్లు అడుగుతున్నారన్నారు.

దావాజీ బడి... మూడేళ్లుగా మూతబడి...

వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (నినాదం న్యూస్): ప్రభుత్వాలు ఎంతటి ప్రణాళికలతో పనిచేసినా, వాటిని అమలుచేసే అధికారుల్లో అంకితభావం లోపిస్తే ఏ శాఖలోనూ సత్ఫలితాలు రావు. పరిస్థితి, దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా మారుతుంది. విద్యా,వైద్య సేవల స్థాయే దేశ,రాష్ట్ర అభివృద్ధి స్థాయిని నిర్ణయిస్తుంది. తరువాతి తరం ప్రగతికి పునాదిగా మారుతుంది. అంతటి ప్రాధాన్యత గల సదరు ఆ శాఖల్ని లోపాలు ఆవహించినా,సంబంధిత అధికారగణం నిర్లక్ష్యం వహించినా అక్కడి సమాజం దుష్పరిణామాల బారిన పడుతుంది. సరిగ్గా ఇదే కోవకు చెందిన వనపర్తి జిల్లాలోని ఓ మారుమూల తండావైపు నినాదం తొంగిచూసింది. ఆ ప్రాంత పేద విద్యార్థులు చదువుకోసం పడు తున్న నానాఅవస్థలపై ఆలోచింపదగిన ప్రత్యేక కథనాన్ని ఆవిష్కరించింది. వనపర్తి జిల్లా పానగల్ మండల పరిధిలోని దావాజీ పల్లి తండాకు చెందిన ప్రభుత్వ పాఠశాల మూడేళ్ల క్రితం మూతపడింది. మొదట్లో ఈ పాఠశాల విద్యార్థుల స్టెంతు సుమారు 30 వరకు ఉండేదని గ్రామస్థులు చెబుతున్నారు. క్రమేపీ విద్యార్థుల సంఖ్య తగ్గటంతో ప్రభుత్వం సదరు పాఠశాలను పూర్తిగా ఎత్తివేసింది.

ఉన్న ఒక్క టీచరూ రాకనే....

సదరు పాఠశాలకు ఒకే ఒక్క టీచరు వచ్చివెళ్లేది. ఆ ఒక్కరు సైతం సక్రమంగా విధులకు రాకపోవటంతో అటు విద్యార్థులకు,ఇటు తల్లిదండ్రులకు చదువుపై ఆసక్తి తగ్గింది. దీంతో దిన దినం విద్యార్థుల హాజరు శాతం తగ్గిపోయి అంతిమంగా ప్రభుత్వం ఆ పాఠశాలనే ఎత్తివేసింది. ఉన్న ఒక్క ఉపాద్యాయురాలు సరిగా రాకపోవటం, సంబంధిత శాఖ ఉన్నతాధికారులుసైతం దృష్టిసారించని మూలంగానే తమ గ్రామం

మాశెట్టి శ్రీనివాస్‌ను అభినందించిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డా. పట్టిహిల్

మిర్యాలగూడ ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) : ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ మెంబర్ షిప్ 1.5 మిలియన్ మెంబర్ షిప్‌గ్రోత్‌లో భాగంగా మిర్యాల గూడలో నిర్వహిస్తున్నటువంటి మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం 453రోజులుగా నిర్విరామంగా నడిపిస్తూ రెండు కొత్తక్లబ్‌లు ఏర్పాటు చేశారు. ఆయా క్లబ్‌లలో 100మంది కొత్తసభ్యులనుచేర్పిం చినందుకుగాను లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ మాశెట్టి శ్రీనివాస్‌ను ఆదివారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నవాబ్ జాయిన్ యర్ జంగ్ బహదూర్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన కన్వెన్షన్ లోజరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పట్టిహిల్ చేతుల మీదుగా "పిన్" శ్రీనివాస్ డైమండ్‌కు బహూకరించి అభినందించారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ మాశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లో మేము చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి మిర్యాల గూడ పట్టణంలో రెండు కొత్తక్లబ్‌లను ప్రెసిడెంట్లతోపాటు లయన్ లీడర్ల అందరి సహాయ సహకారాలతో ఏర్పాటు చేసి 100మంది మెంబర్స్‌ను చేర్పించిన సందర్భంగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ద్వారా పిన్ అందుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు.మా శెట్టి శ్రీనివాస్ మల్టిపుల్ డిస్ట్రిక్ ఇంచార్జ్ తీగల మోహన్‌రావు, గవర్నర్ శివ ప్రసాద్, లయన్స్ క్లబ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ మీల్స్ ఆన్ వీల్స్ టీం సభ్యులు తదితరులు అభినందించారు.

క్రీడలు శరీరధారుడ్యానికి ఎంతో దోహదపడతాయి

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): చిన్ననాటి నుండే క్రీడలపట్ల మక్కువ పెంచుకోవాలని,అంతేకాకుండా క్రీడల వలన శరీరధారుడ్యానికి ఎంతో మేలు జరుగుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం ఆర్యవైశ్య భవనంలో కాకా గడ్డం వెంకటస్వామి మెమోరియల్ జాతీయ స్థాయి యోగా,కరాటే చాంపియన్ షిప్ పోటీలు ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యే లు వినోద్,గడ్డం వివేక్,గడ్డం వెంకటస్వామి మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షులు గడ్డం వంశీకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతు దేశం నలుమూలల నుండి చిన్నారి క్రీడాకారులు సైతం అధిక సంఖ్యలో ఈ క్రీడా పోటీలలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.కరాటే విద్య ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని,ఈ విద్య నేర్చుకోవడానికి కఠోర దీక్ష ఎంతో అవసరం అని అన్నారు.అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే మాట్లాడుతు విద్యతో పాటు క్రిడలకు ప్రాముఖ్యత ఇస్తే మనిషి ఆరోగ్యంగా,దృడంగా ఉంటారని,క్రీడల్లో దృఢసంకల్పంతో ముందుకు వెళితే జీవితంలో ఎన్నో విజయాలు సాధించ వచ్చన్నారు.అనంతరం పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు అవార్డులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, ఎంపిటిసి ముడిమడుగుల మహేందర్, టిపిసిసి రాష్ట్ర కన్వీనర్ నాతరి స్వామి, నాయకులు మునిమంద రమేష్, చిలుముల శంకర్, ఆదర్శ వర్ధన్, పోటీల నిర్వాహకులు ఎనగందుల వెంకటేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
Andhra
Corporation
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాతవాహన నగర్ బ్రాంచ్,
చిరునామా: ఇ.నెం. 3-6-347, ప్లాట్ నెం. 9,
లక్ష్మీనారాయణ కాలనీ, ఎల్‌బి నగర్, సరూర్‌నగర్ రోడ్
మెయిల్ ఐడి: ubin0826588@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు సెక్షన్ 13(2) క్రింద

రుణగ్రహీతలు: 1ఎ. శ్రీ ధీరావత్ పంతులాల్, ఇ.నెం. 33-44 (పాతది), 33-82 (కొత్తది), ఏడుకొట్ల తాండ, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ-508207.
శ్రీ ధీరావత్ పంతులాల్, ఫ్లాట్ నెం. 303, 3వ అంతస్తు, "శ్రీ ధర్మ శాస్త్ర ఎన్‌క్లేవ్", ప్లాట్ నెం. 224 & 225, సర్వే నెం. 58, అనుపమ నగర్, కర్మన్‌ఘాట్ గ్రా॥, సరూర్‌నగర్ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500074.
1బి. శ్రీమతి ధీరావత్ బుజ్జి, ఇనెం. 33-44 (పాతది), 33-82 (కొత్తది), ఏడుకొట్ల తాండ, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ-508207.
శ్రీమతి ధీరావత్ బుజ్జి, ఫ్లాట్ నెం. 303, 3వ అంతస్తు, "శ్రీ ధర్మ శాస్త్ర ఎన్‌క్లేవ్", ప్లాట్ నెం. 224 & 225, సర్వే నెం. 58, అనుపమ నగర్, కర్మన్‌ఘాట్ గ్రా॥, సరూర్‌నగర్ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500074.
డియర్ సర్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద మా యొక్క శాతవాహన నగర్ బ్రాంచ్, అధీకృత అధికారి మా బ్యాంకు నుండి పొందిన రుణ ఖాతాలలోని బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా తేది: 20.01.2024 గల నోటీసును మీరు ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి అందజేయబడలేదు. కావున సదరు డిమాండ్ నోటీసులోని విషయములను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము.
మీరు పొందిన క్రెడిట్ సదుపాయములు/రుణ సదుపాయములను తేది: 15.01.2024న ఎన్‌పిఎగా వర్గీకరించినారు. బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ మరియు మీరు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయములకు రుణపత్రములను అమలుపరచినారు. అట్టి క్రెడిట్ సదుపాయములు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.
తేది: 20.01.2024 నాటికి రుణముపై రావలసిన బకాయి మొత్తం రూ. 57,39,662.69

సదుపాయ స్వభావము	ఎన్‌పిఎ తేది అనగా 15.01.2024 నాటికి రావలసిన బకాయి మొత్తం	15.01.2024 నుండి 20.01.2024 వరకు లెక్కించని వడ్డీ	అపరాధ వడ్డీ (బారు)	బ్యాంక్ ద్వారా ఖర్చు చేసిన చార్జీలు/ధరలు	మొత్తం బకాయిలు
గృహ రుణము-265830100012701	రూ. 56,87,766.69	రూ. 50,484	రూ. 314	రూ. 1100.00 (లీగల్ చార్జీలు)	రూ. 57,39,662.69
మొత్తం బకాయిలు: రూపాయలు యాభై ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల అరవై రెండు మరియు పైసలు అరవై తొమ్మిదిమాత్రమే)					57,39,662.69

సెక్యూర్డ్ ఆస్తులు:
అందుకని మీలోని పైన తెలిపిన నెం. 1గా ఉన్న రుణగ్రహీత పైన తెలిపిన నోటీసులోని నిబంధనలకు అనుగుణంగా పైన తెలిపిన బకాయి మొత్తం రూ. 57,39,662.69 భవిష్య వడ్డీ మరియు చార్జీలతో కలిపి ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడుచున్నారు. ఒక వేళ విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద తమకు గల ఏదైనా లేదా పూర్తి అధికారాలను వినియోగించుకొనుటకు హక్కు కలిగియున్నారు. సదరు సెక్షన్‌లోని 13(13) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను ఈ నోటీసు తేదీ నుండి బ్యాంకు ముందస్తు అనుమతి లేకుండా ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలులేదు. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.
తేది: 04.02.2024, ప్రదేశం: హైదరాబాద్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్యాన్సర్ డెత్ సెంటెన్స్ కాదు..

క్యాన్సర్ మహమ్మారిని ముందస్తుగా గుర్తించాలి
'ఐయామ్ అన్ స్టాపబుల్' బుక్ ఆవిష్కరణ

హైదరాబాద్, 4 ఫిబ్రవరి, (నినాదం న్యూస్): క్యాన్సర్ వచ్చిందంటే మరణం సంభవిస్తుం దన్న అపోహ వీడాలని, ఆవ్యాధి ఎన్నడూ డెత్ సెంటెన్సా భావించకూడదని యశోద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటి అన్నారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా శనివారం సాయంత్రం సోమాజిగూడలోని యశోద దవాఖానలో 'వీ ఇన్స్పైర్' పేరుతో ఏర్పాటు చేసిన క్యాన్సర్ సర్వైవర్స్ సపోర్ట్ గ్రూప్, 'ఐ యామ్ అన్ స్టాపబుల్' అనే పుస్తకాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పవన్, కన్సల్టెంట్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ సచిన్ మర్డా, యశోద హాస్పిటల్స్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ విభాగం జనరల్ మేనేజర్ విమలా ప్రసాద్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ సోములు,రచనా ముదుంబైతో కలిసి ఆవిష్కరించారు. డాక్టర్ పవన్ మాట్లాడుతూ 20 ఏండ్ల క్రితం క్యాన్సర్ వ్యాధి అంటే మరణానికి దగ్గరకావ డమేనని భావించే వారని, నాటి చికిత్స విధా నంలో సర్వైవల్ రేట్ కూడా తక్కువేనన్నారు. నేడు వైద్య శాస్త్రంలో ఆధునికత సంతరించుకున్నదని, కొత్త ఆవిష్కరణలు, చికిత్స విధానాలు అందు బాటులోకి వచ్చాయన్నారు. మరెన్నో పరిశోధనలు జరుగుతున్నాయని, ఫలితంగా సర్వైవల్ రేట్ పెరిగిందన్నారు. కీమో, రేడియో థెరపీలతో పాటు అధునాతన పద్ధతులు ఉన్నాయని, రోబోటిక్ సర్జరీ, ఇమ్యూనోథెరపి లాంటి చికిత్స విధానాలతో క్యాన్సర్ కణాలను పూర్తిగా నశింపచేయవచ్చ న్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ యశోదలో చికిత్స పొంది వ్యాధిని జయించిన వరంగల్ వాసి శ్రీకాంత్, కెన్యా దేశానికి చెందిన 78 ఏండ్ల జోసెఫ్ తమ అనుభవాలను పంచుకున్నారు.

క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజం

ఓడిన క్రీడాకారులు మరింత నైపుణ్యం సాధించాలి...టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) : క్రీడా పోటీలలో పాల్గొని క్రీడాకారులకు గెలుపు ఓటములు సహజం అని ఓడిన క్రీడాకారులు మరింత నైపుణ్యం సాధించాలని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. అమచూర్ కబడ్డీ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (ఏకెఎఫ్ఐ) వారి అధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి లో నిర్వహిస్తున్న 49వ జాతీయ నేషనల్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీల వేడుకలకు మాజీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు టిపిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులను ఆయన అభినందిం చారు. అనంతరం జాతీయస్థాయి కబడ్డీ జూనియర్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నర్సారెడ్డి భూపతిరెడ్డి అంజన్ కుమార్ యాదవ్ తో కలిసి ప్రోత్సాహ కాలను చేశారు. బాచుపల్లి లో జాతీయస్థాయి జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహిస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాసాని వీరేష్ ముదిరాజు లనువారు మనస్ఫూర్తిగా అభినందించారు.

ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు

ఘనంగా హజరత్ ఖజా గరీబ్ నవాజ్ ఉరుసు

కోదాడ, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్): ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు అని వివిధపార్టీలకు చెందిన నాయకులు, పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో ప్రసిద్ధి గాంచిన హజరత్ ఖజా గరీబ్ నవాజ్ ఉరుసు 74వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభిం చారు. మొదటిరోజు ఉత్సవాల్లో భాగంగా అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల నడుమ అన్ని పార్టీలకు చెందిన నాయకులు గంధమును శిరసున ధరించి మేళతాళాలతో ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని ఇటువంటి ఉత్సవాలు ప్రజల్లో ఐకమత్యాన్ని చాటి చెపుతాయని అన్నారు. హజరత్ ఖజా గరీబ్ నవాజ్ దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పేర్కొ న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి,ఉరుసు నిర్వాహ కులు షేక్. భాజన్, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, బషీర్,గంధం. యాదగిరి, షాబుద్దీన్, కర్రీ. సుబ్బారావు, దేగ. శ్రీధర్,శమీ,ఎమ్మెస్పీ నాయకులు ఏపూరి రాజు, దర్గా ముజావర్ కాజా, బచ్చు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హోరా హోరుగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్

తల్లిదండ్రుల కేరింతల నడుమ ముగిసిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్

జవహర్ నగర్ ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో ఆదివారం నిర్వహించిన మేడ్చల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. వివిధ పాఠశాల నుంచి 200 మంది అండర్-8,10,12 అండ్ 14 బాల బాలికలు పాల్గొని వారి క్రీడా ప్రతిభను చాటారు ప్రారంభ కార్యక్రమంలో నిర్వహలు ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యమైనదని క్రీడలకు మొదటి మెట్టు విద్యార్థి దశనని ఈ దశలో ఉపాధ్యాయుల అడుగుజాడలలో ఉత్తమ క్రమశిక్షణలో చదువుతోపాటు ముందుండాలని విద్యార్థికి కావలసిన శారీరక మానసిక ఉత్సాహం క్రీడల ద్వారా మాత్రమే సాధ్యమని తెలియజేశారు, మేడ్చల్ జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ సబ్ జూనియర్ అథ్లెటిక్స్లో ఎంపిక కాబడిన క్రీడాకారులు ఈనెల 10 న కొత్తగూడెంలో జరిగే 12వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ క్రీడా పోటీలలో మేడ్చల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలియజేశారు క్రీడాకారులు మేడ్చల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నాగర్ కర్నూల్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ సోలాపూర్ స్వాములు, భూపాలపల్లి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి సమ్మయ్య, తెలిపారు, క్రీడల అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగిందని, బహుమతి ప్రధానోత్సవం తల్లిదండ్రుల కేరింతల మధ్య జరిగింది ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, జాయింట్ సెక్రెటరీ అశోక్, దయాల్, వీర శేఖర్, రవి, మణికంఠ, హర్ష వర్ధన్ రెడ్డి, సురేందర్, శ్యాంసుందర్ మరియుతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరిలో ఆధార్ సెంటర్ లేక అవస్థలు

- తప్పులు సవరణ కోసం తిప్పలు
- ఆర్థిక భారంతో పాటు సమయం వృధా
- ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు

కోదాడ, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్): ఆధార్ సామాన్యుడి హక్కు కానీ ఈ కార్డు లేకపోతే మనిషికి అసలు గుర్తింపే ఉండదు. అలాంటి గుర్తింపును ఇచ్చేకార్డు పొందాలంటే అనం తగిరి మండల ప్రజలు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనంతగిరి మండలంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో నానా కష్టాలు పడుతున్నారు. ఆధార్లో తప్పుల సవరణ బయోమెట్రిక్ ఆధార్ నెంబర్ మొబైల్ నెంబర్ లింక్‌అప్ కొరకు మండల ప్రజలు కోదాడ పట్టణానికి తరలి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోదాడ పట్టణంలో జనం తాకిడి తీవ్రంగా ఉండడంతో చిలుకూరు మండలం వెళ్లి నానా ఇబ్బందులు పడడంతో పాటు 40 మంది వరకే టోకెన్లుఇస్తుండడంతో దాంతో చేసేది ఏమీ లేక మండల ప్రజలు వెనుతిరిగి వస్తున్నారు. సమయం వృధాచేసుకుం టున్నారు. ఏమైనా ధ్రువీకరణ పత్రం అధికారుల సంతకాలు లేకపోతే మళ్లీ తిప్పి పంపుతున్నారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల వరకే వెళ్లి క్యూ లైన్ లో నిలబడే పరిస్థితి ఏర్పడిందని అలా వెళ్లిన కూడా ఆధార్ సెంటర్ నిర్వాహకులు రోజుకు 30 నుండి

ఆధార్ సెంటర్ ఏర్పాటు చేస్తే..

అనంతగిరి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేస్తే మండల ప్రజలు పక్క మండలాలకు, కోదాడ పట్టణం కాకుండా సొంతం మండలంలో పనిచేసుకోవచ్చు అని పలువురు ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాసిల్దార్ కార్యాలయంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రజక సంఘాల సమన్వయ కమిటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ బసవరాజ్ శంకర్

లోయర్ టాంక్ బండ్ , ఫిబ్రవరి 4,(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రజక సంఘాల సమన్వయ సమావేశం లోయర్ టాంక్ బండ్ రజక అభివృద్ధి భవన్‌లో జరిగింది. సీనియర్ రజక సంఘం నాయకులు పంజగారి ఆంజనేయులు అధ్యక్షత న జరిగిన ఈ సమావేశంకు రజక సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బసవరాజ్ శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ రజక సంఘాల నాయకుల సూచనలను పరిగణలోకి తీసుకుని పార్టీలకు అతీతంగా అన్ని సంఘాల సభ్యులకు కమిటీలో చోటు కల్పిస్తామని అన్నారు.అదే విధంగా అన్ని పార్టీల్లో పనిచేస్తున్న రాజకీయ నాయకులకు కూడా ప్రాధాన్యం కలిపిస్తమన్నారు.రాబోయేరోజుల్లో రజకుల సమస్యలను పరిష్కరించుటకు ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరిగే విధంగా పనిచేస్తామని అన్నారు.
ముఖ్యంగా ఉప్పల్ భగాయత్‌లో ఇచ్చిన 3ఎకరాల స్థలంను రక్షించుటకు, భవన నిర్మాణంకు తక్షణమే ప్రభుత్వంపై వత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా రజకులు రాజకీయంగా ,సామాజికంగా చైతన్యవంతం కావాలని,అన్ని రజక సంఘాలు ఏకథాటి మీదకు వచ్చి ఐక్యంగా ముందుకు పోవాలని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొండూరు సత్యనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ్మారపు బ్రమ్మయ్య, దుబ్బాక రమేష్,ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు జయరామ్ ,రజక సంఘం జాతీయ నాయకులు చిరుకలి శంకర్,బాలాపూర్ బాలరాజు,కోట్ల శ్రీనివాస్, పోసెట్టి,వనపర్తి జిల్లా రజక సంఘం అధ్యక్షులు బండలయ్య ప్రశాంత్,కారింగుల అభి,అంజయ్య ,కోడూరి రవి , దుర్గా దేవి, ముఖ్యరజక నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON-ERABLE LIADDL SENIOR CIVIL JUDGE MEDICHEAL MALAKJ-GIRI DISTRICT AT MALAKJGIRI
OS NO 1098/2022
(OLD 192/2017)

BETWEEN:
Smt D Laxamamma Rep by her GPA Holder, Heerakar Mahesh,

... PLAINTIFF
AND

1 Srl, Bade Maliki Zabihullah 2. Syed Mohammed Abdul Samad S/o Syed Mohammed Abdul Qadeer. Aged about 38 years, Occ Business E/o H No 5-9-47/11, Bhsheerbagh, Himatnagar,, Hyderababd TS 3.Syed Asif Ali, S/o Sued Yousif Ali Aged about 38 years, Occ Business R/o H No 13-1-108, Aziz Baghm Chisti Chaman. Asif nagar, Karwan sahu, Hyderabad

... DEFENDANTS

WHEREAS the above named Petitioner/Plaintiff has made an application to this Court. YOU are Defendant No 2 & 3 hereby wanted to appear in this court in person or through advocate duly instructed on the 28- 2-2024 January at 10-30 am, to show Cause against the Application failing which the said Application will be heared and determines expertly.

BY ORDER OF THE HON'BLE COURT
Advocate Counsel or the Petitioner
9848911958

IN THE COURT OF HONOUBLE III ADDL. SENIOR CIVIL CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR

0.S.NO. 7 OF 2024

BETWEEN:
Soma Vijay Kumar & others
...Plaintiff
AND.

The Thasildhar, MRO,
Saroor Nagar Mandal,
Ranga Reddy District.

...Defendants

To,
The All Concerned

Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs has legal heirs of Late **Late Soma Kalavathi** The suit is posted to 20-02-2024 for appearance if any person or persons having any objection/claims kindly the Respondents appear either in person or through an advocate in the above Court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided on merits.

SUIT SCHEDULE A PROPERTY

All that piece and parcel of land bearing plot No. 133 Eastern part,admeasuring 267 Sq. Yards or 223.21 Sq. Mtrs, in Sy. No. 52/1, 25/2, 53/1, 53/2, 54 and 55, situated at Ward No.7, Block No. 2, Durganagaror Bairamalguda village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, Under L.B.Nagar Municipality, Registration Sub-District, Champapet and bounded by:

North : 24ft wide Road,
South : Plot No. 140,
East : Plot No. 132,
West : Plot No. 133, Western Part,

// By Order of Court//

K. SUDHAKAR
ADVOCATE
cell.no. 9248184415
OFFICE Plot No.71,
Durga Nagar colony,
Karmanghat

IN THE COURT OF THE HON'BLE II ADDITIONNAL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MALKAJGIRI

O.S.No. 696 OF 2020

Between:-

M/s.Bank of Baroda (Earlier Vijaya Bank), Rep.by its Branch Manager
... Plaintiff
AND
E.Sandhya Devi and another
... Defendants

To

1. **Mrs. E.Sandhya Devi,** W/o. P.Chandra Sekha, Aged about 32 years, Occ. Proprietor, Sandhya Electronics and Home Appliances, R/o.H.No.12-5-35/A/B, Flat No.T-2, 4th Floor, Ballad Estates, Tarnaka, Secunderabad-17.
2. **P.MaruthiSreeram,** S/o. Venkaeshwar Rao, Aged about 35 years, Business, R/o. Flat No.204, Plot No.1 & 2, Ramachandra Enclave, East Anand Bagh, East Malkajgiri, Secunderabad-47.

... Defendants

NOTICE

Please take notice that the above Plaintiff Bank has filed the above suit in O.S.No. 696 of 2020 before the Hon'ble II Addl. Junior Civil Judge, Medchal-Malkajgiri District atMalkajgiri against you seeking for recovery of Rs.59,460/- along with interest and costs and the said suit is posted on 12-02-2024. Therefore, you are hereby directed to attend personally or through Advocate before the above court on 12-02-2024 at 10.30 A.M. and to file your objections, else the above matter will be decided by the Hon'ble Court in your absence.

BY ORDER OF THE COURT.

M/s.K.S.Srinivasa Baba,
Advocate,
O/o. Flat No.401,
Parimala Goutham Apartment,
Beside Jain Mandir,
Maruthi Nagar,
Kothapet, Hyderabad-60.
Cell No. 9000422232.

సంపాదకీయం

అన్ని రంగాఘుఎయ్యిలో అభివృద్ధే బిజెపి ప్రభుత్వ లక్ష్యం

భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థ కల్గిన దేశంగా భారతదేశాన్ని శాశ్వతంగా నిలపాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భావించింది. అందుకే 2014 వ సంవత్సరంలో కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి దేశ ప్రజల సంక్షేమంతో పాటు దేశ అభివృద్ధి పైనే ఎక్కువగా దృష్టి సారిస్తుంది. దేశంలో వేగవంతమైన అభివృద్ధిని సాధించేందుకు, అన్ని రంగాలలో మౌళిక సదుపాయాలను కల్పించడమే ధ్యేయంగా 47.66 లక్షల కోట్లతో తాజాగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ దేశ ప్రగతిలో కీలకమైన మైలురాయిగా నిలవడం ఖాయమని తెలుస్తుంది. ఈ బడ్జెట్ అన్ని రంగాలకు పెద్దపీట వేసింది. దేశ ప్రజల ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకోని ఈ బడ్జెట్ లో ఆయుష్మాన్ భారత్ పథకానికి 7500 కోట్లను కేటాయించారు. గ్రామీణ ప్రాంతాలలో అంగన్ వాడీ, ఆశా వర్కర్ల పాత్ర మరవలేనిది. వారు చేసే సేవలను గుర్తించి అంగన్ వాడీ , ఆశా వర్కర్లకు ఆయుష్మాన్ భారత్ పథకం వర్తించేలా కేంద్ర ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రస్తుతం ఈ ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కుటుంబానికి 5 లక్షల వరకు ఆరోగ్య భీమా సదుపాయాన్ని కేంద్రం కల్పించింది. దేశంలో పర్యాటక రంగం రోజురోజుకు బలోపేతం అవుతుంది. అందుకు తగ్గ విధంగా మౌళిక సదుపాయాలను కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరిలో ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్షద్వీప్ ను సందర్శించడంతో ప్రస్తుతం లక్షద్వీప్ ల పేరు మారుమోగుతోంది. రాబోయే పర్యాటకులను దృష్టిలో పెట్టుకోని లక్షద్వీప్, మరియు ఇతర దీవులను మరింత అభివృద్ధి చేసి, పర్యాటక రంగానికి కొత్త ఊపు తేవాలని భావించింది. అందుకే దీవుల అభివృద్ధికి ఈ బడ్జెట్ తగిన ప్రాధాన్యతను ఇచ్చింది. గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి రక్షణ రంగంలో పేను మార్పులు సంభవించాయి. మన శత్రు దేశాలు భయపడే విధంగా రక్షణ శాఖను నరేంద్రమోదీ ప్రభుత్వం బలమైన శక్తిగా తయారు చేసింది. అయితే రాబోయే రోజులలో సైనిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఈ బడ్జెట్ లో రక్షణ శాఖకు 6.2 లక్షల కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. రైల్వేరంగంలో నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో రైళ్ళలో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య పెరుగుతుంది. అయితే ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకోని 40 వేల సాధారణ బోగీలను వందే భారత్ మోడల్ లోకి మార్పు చెయ్యాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సొంత ఇళ్ళను నిర్మించడం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద వచ్చే అయిదేళ్లలో 2 కోట్ల ఇళ్ళను నిర్మించాలని ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చారు. పాఠశాల విద్యలో నాణ్యతతో కూడిన విద్యను అందించడం ద్వారా విద్యార్థులలో నూతన ఆలోచన శక్తితో పాటు భవిష్యత్ లో ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు వీలు కల్గుతుందని కేంద్ర ప్రభుత్వం భావించింది. అందుకే చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పాఠశాల విద్యకు ప్రాధాన్యతను ఇచ్చి, ప్రత్యేకంగా పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగానికి కేంద్రప్రభుత్వం 73 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ నిధుల ద్వారా పాఠశాల విద్యను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదం చేయనుంది. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే దృఢ సంకల్పంతో దశల వారిగా భారతదేశాన్ని నరేంద్రమోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది.

కేతూరి శ్రీరామ్, ఎంఏ పొలిటికల్ సైన్స్,
ఉస్మానియా యూనివర్సిటీ.

బుర్రకథా పితామహుడు నాజర్

ఫిబ్రవరి 5.. నాజర్ జయంతి

ప్రాచీన జానపద కళారూపమైన బుర్రకథకు కొత్త జీవం పోసి, మెరుగులు దిద్ది, ప్రత్యేక ఆహార్యంతో తగిన హావ భావలతో ఎన్నో ప్రదర్శనలిచ్చి బుర్రకథా ప్రక్రియకు విస్తృత ప్రచారం కల్పించిన బుర్రకథా పితామహుడు నాజర్, నటుడు, ప్రజారచయిత, గాయకుడు. " ఈ గండపెండేరాలూ, ఊరేగింపులూ, సన్మానాలూ, పద్మశ్రీలూ అన్నీ కలిపి, నాకు జనం వేసే ఒక్క ఈలతో సాటి కాదు" అని తన కళను ప్రజా ప్రయోజనానికే అంకితం చేసిన ప్రజా కళాకారుడు. అంగాంగ విన్యాసాల ద్వారా ఆటపాట ద్వారా జాతిని మేల్కొలిపి ఉత్తేజపరిచిన గొప్ప ప్రతిభాశాలి షేక్ నాజర్.

నాజర్ ప్రతిభకు ముగ్ధుడైన సినీ సంగీత దర్శకులు సాలూరు రాజేశ్వరరావు సినీరంగంలో స్థిరపడమని కోరినా, ఆ లోకం తన లోకం కాదని సవినయంగా చెప్పి, జనపదమే తన పథమని బుర్రకథలు చెప్పుకుంటూ జనంతో మమేకమై, జీవితాంతం ప్రజా కళాకారుడిగా కొనసాగిన ప్రజా గాయకుడు నాజర్.

బుర్రకథా పితామహుడుగా పేరొందిన షేక్ నాజర్ (ఫిబ్రవరి 5, 1920 – ఫిబ్రవరి 22, 1997) బుర్రకథా కళాకారుడు, నటుడు, ప్రజా రచయిత, గాయకుడు. పద్మశ్రీ అవార్డు గ్రహీత. గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో ఓ పేద దూదేకులముస్లిం కుటుంబంలో 1920, ఫిబ్రవరి 5 వ తేదీన షేక్ మస్తాన్, బీబాబీలకు దంపతులకు జన్మించారు. నాజరు పూర్తి పేరు

"షేక్ నాజరు వలి". మహ్మదీయ సభ పేరిట నాటకా లాడి మంచిపేరు గడించారు. ఆయన కృష్ణలీలలో దేవకి, శ్రీ కృష్ణ తులాభారంలో రుక్మిణి, భక్త రామదాసులో ఛాందిని వంటి ఆడవేషాలు వేసి మెప్పించారు. పాదుకా పట్టాభిషేకంలో కైకేయి, ఖిల్జీ రాజ్యపతనంలో కమలారాణి పాత్రలు పోషించారు. పాఠశాల స్థాయిలో "ద్రోణ" పాత్రకు జీవం పోశారు. ఆర్యమత సిద్ధాంతం నచ్చి మాంసాహారం మానేశారు. నాస్తికుడయ్యారు.

తెనాలిలోని "బాలరత్న నాటక సమాజం"లో ప్రారంభమైన నాజర్ కథాకథన ప్రస్థానం నాలుగు దశాబ్దాలు సాగింది. కమ్యూనిస్టు పార్టీలోచేరి ప్రజానాట్య మండలి వేదిక ద్వారా పార్టీ సిద్ధాంతాలను కార్యక్రమాలను బుర్రకథల ద్వారా ప్రచారం చేశారు. వీరిని 1940వ దశకంలో కమ్యూనిస్టు పార్టీ నెల జీతం మీద కథలు చెప్పించి పల్లెలలో తమ పార్టీ ప్రచారానికి ఉపయోగించు కున్నది. పల్నాటి యుద్ధం, వీరాభిమన్యు, బొబ్బిలి యుద్ధం, అల్లూరి సీతారామరాజు, ప్రహ్లాద, క్రీస్తు, బెంగాల్ కరువు మొదలగు ఇతివృతాలలో సమకాలీన రాజకీయాలు జోడించి బుర్రకథలు రూపొందించారు. పద్మశ్రీ నాజర్ జీవిత చరిత్రను అంగడాల వెంకట రమణమూర్తి... పింజారీ అనే పుస్తకంగా ప్రచురించాడు. కొంతకాలం విరసం సభ్యులుగా ఉన్నారు.

అగ్గిరాముడు, బలేబావ, నిలువు దోపిడీ, పెత్తందార్లు, పుట్టిల్లు, మనుషులంతా ఒక్కటే – సినిమాల్లో నాజర్ బుర్రకథలు కన్పిస్తాయి. పూల రంగడు సినిమాలో "అక్కినేని"కి నేర్పించారు. చాలా మందికి ఈ గాంధర్వ విద్య నేర్పారు. ఆయన గళ గాంభీర్యాన్ని, మాధుర్యాన్ని గమనించి, "ఆసామీ" నాటకాన్ని రచించారు. ఆంధ్రనాటక కళాపరిషత్తు పోటీల్లో ఆసామీ నాటకం ప్రథమ బహుమతి పొందింది. నాజర్ ఏడుసార్లు జైలు జీవితాన్ని అనుభవించారు.

ఆంధ్రనాటక అకాడమీ 1981లో "ఉత్తమ కళాకారుడు" అవార్డుతో సత్కరించింది. 1986 లో భారత ప్రభుత్వం "పద్మశ్రీ" బిరుదుతో నాజరును సత్కరించింది. రంగస్థల మహానటుడు బళ్లారి రాఘవా చార్యులు, నాజరు బుర్రకథ విని అమితానందంతో బళ్లారికి ఆహ్వానించడం, మద్రాసులో ప్రదర్శన చూచిన గోవిందరాజుల సుబ్బారావు నాజరుని అభినందిస్తూ కౌగిలించు కోవడం, ప్రముఖ పాత్రికేయుడు కె. అబ్బాస్ నాజరును "ఆంధ్ర అమరపేక్" అని అభివర్ణించడం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నాజరు ప్రజా భాషకు ముగ్ధుడై "నా బిడ్డడు ఎంత ఎదిగిపోయాడో" అని ఆలింగనం చేసుకోవడం, నాజరు లోని కళా ప్రతిభకు తిరుగులేని నిదర్శనాలు.

"నాటకాల్లో బుర్రకథ బ్రహ్మ నాజర్ దగ్గర శిక్షణ తీసుకోవటం నా నట జీవితానికి పట్టం కట్టింది" అని ప్రముఖ నటి జమున వ్యాఖ్యానించారు. గుంటూరుకు ఎన్‌టిఆర్ వచ్చినప్పుడు "నేను మీ అభిమానిని" అని నాజర్ చెపితే... "నేను మీ ఫాన్‌ను" అని ఎన్‌టిఆర్ చెప్పి అందరినీ ఆనంద పరిచారు.

"హరికథకు ఆదిభట్ల ఎలాంటివాడో బుర్రకథకు నాజర్ అలాంటివాడు" అని ముదిగొండ శివప్రసాద్ తదితర ప్రముఖుల అభిప్రాయాలు ఉంటే నాజర్ గొప్పతనం స్పష్టం అవుతున్నది. కటిక పేదరికాన్ని మరణించే వరకు అనుభవించిన నాజర్ 1997, ఫిబ్రవరి 22 న అంగలూరులో మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

రిసోర్స్ పర్సన్స్‌కు కనీస వేతనం

రూ.18,000 ఇవ్వాలి

యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రకళ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో, పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా)లో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) కనీస వేతనం రూ.18,000లు ఇవ్వాలని రిసోర్స్ పర్సన్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జాజుల చంద్రకళ కోరారు. ఆదివారం స్థానిక శాంతినగర్ కమ్యూనిటీ హాలులో జరిగిన పట్టణ ఆర్పిల సంఘం సమావేశంలో ఆమె మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని అసరోపించారు. జిఒఎంఎస్ నెంబర్ 164 ప్రకారం పిఎల్ఆర్ స్ధీ నిధి నుండి గౌరవ వేతనం రూ.4000లు కాకుండా ప్రభుత్వం కనీస వేతనం రూ.18,000లు కనీస వేతనం ఇవ్వాలని కోరారు. బ్యాంకుల నుండి టిఎల్ఎఫ్, టివిఎఫ్, స్వయం సహాయక సంఘాలకు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశంలో కె.రజిత, పద్మ, సరితనాగలక్ష్మి, మైత్రి, నాగమణి, కళావతి, లీల, విజయ, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, సుధ, పుష్పలత, సౌజన్య, లక్ష్మిప్రసన్న, సుజాత, రజనిలు పాల్గొన్నారు.

అడ్వర్టయింజింగ్ దిగ్గజం ఏజీకే

ఫిబ్రవరి 5...ముద్రా కమ్యూనికేషన్స్ వ్యవస్థాపకులు ఎ.జి.కృష్ణమూర్తి వర్ధంతి

మానవులు పుడతారు. చనిపోతారు . కొంతమంది మాత్రమే తమ జీవితంలో మేథో మథనంతో, స్వయం కృషితో, ప్రజలకు గుర్తుండే, పనులు చేసి, చిరస్థాయిగా నిలిచి పోతారు. ప్రచార రంగంలో అలాంటి కృషి చేసి ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యాపార దిగ్గజం ఎ.జి.కృష్ణమూర్తి. దేశంలోనే ప్రచార రంగంలో తనదైన ముద్ర వేసుకున్న 'ముద్ర' వ్యవస్థాపకుడు ఎ.జి.కృష్ణమూర్తి.



ముద్రా కమ్యూనికేషన్స్ సంస్థాపక అధ్యక్షుడు ఎ. జి. కృష్ణమూర్తి. కేవలం 35 వేల నగదు తో, ఒకే ఒక క్లయింట్ తో వ్యాపార ప్రకటనా సంస్థ స్థాపించి, కేవలం తొమ్మిదేళ్ళల్లో ముద్రా భారతదేశంలో ఉన్న పెద్ద వ్యాపార ప్రకటనా సంస్థలలో మూడవ స్థానాన్ని, స్వదేశీ వ్యాపార ప్రకటనా సంస్థలలో ప్రథమ స్థానాన్ని చేరుకునెలా కృషి చేశారు. ప్రభుత్వంలో చిన్న గుమస్థా ఉద్యోగంతో ప్రారంభించిన ఎ. జి. కె. తెలుగువారు గర్వించదగ్గ అతి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ధీరూభాయ్ అంబానీకి అతి చేరువలో ఉండి ఈ సంస్థని ఇంత త్వరగా ఉన్నత స్థాయికి లేవనెత్తి ఆయనచేత శభాష్ అనిపించు కున్నారు.

ఎ.జి.కృష్ణమూర్తి (అచ్యుతాని గోపాల కృష్ణమూర్తి) 1942, ఏప్రిల్ 28న గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు. అయన ముద్రా కమ్యూనికేషన్స్ సంస్థాపక అధ్యక్షులు. తెలుగువారు గర్వించదగ్గ వ్యాపార దిగ్గజం.

ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి చరిత్రలో బి.ఏ హానర్స్ పట్టా పుచ్చుకొని 1968లో 60, 70వ దశకాలలో వస్త్ర పరిశ్రమలో బాగా పేరున్న కాలికో మిల్స్ లో గిరాబెన్ సారాభాయికి సహాయకుడిగా చేరారు. 1972లో అదే కంపెనీకి చెందిన వ్యాపార ప్రకటన సంస్థ అయిన "శిల్పా అడ్వర్టైజింగ్" లో అకౌంట్ ఎగ్జిక్యూటివ్ గా పదోన్నతి పొందారు. 1976లో రిలయన్స్ సంస్థలకు అడ్వర్టైజింగ్ మేనేజరుగా చేరి, నాలుగు సంవత్సరాలు తిరక్కుండానే సొంత వ్యాపార ప్రకటనా సంస్థ "ముద్రా కమ్యూనికేషన్స్" ను 1980, మార్చి 25న స్థాపించారు. రిలయన్స్ సంస్థ ప్రధాన కార్యాలయంలో అడ్వర్టయిజింగ్ డెరైక్టర్‌గా చేరిన ఏజీకే అడ్వర్టయి జింగ్ రంగంలో శిఖర సదృశుడైన ఫ్రాంక్ సియాయిస్‌తో కలసి అద్భుతాలు చేశారు. రిలయన్స్ సంస్థ ఉత్పత్తి చేసిన సిల్కు చీరలూ, ఇతర దుస్తులకూ విమల్ బ్రాండ్‌తో ప్రకటనలు తయారు చేయడంలో ఫ్రాంక్ అనేక విన్యాసాలు చేశారు.

'ఓన్లీ విమల్' అన్నది అందరికీ, ఎప్పటికీ గుర్తు ఉండే సృజనాత్మక ప్రకటన. విమల్ కోసం తయారు చేసిన మొదటి అడ్వర్టయిజ్ మెంట్ ... "ఒక స్త్రీకి ఎన్నెన్నో మనోభావాలు". అడ్వర్టయిజ్ మెంటు రకరకాల రూపాలు సంతరించుకొని అత్యధికంగా పత్రికలలో, రేడియోలలో వచ్చి విమల్ చీరలకు అసాధారణమైన ఆదరణ తెచ్చింది.

ఫ్రాంక్ సియాయిస్ సొంత ఏజెన్సీ పెట్టుకున్న తర్వాత, రిలయన్స్ ప్రత్యర్థులు ఆయన క్లయింట్లు అయిన కారణంగా రిలయన్స్ స్వయంగా ఒక అడ్వర్టయిజింగ్ ఏజెన్సీని నెలకొల్పాలనీ, దానికి 'ముద్ర' అని పేరు పెట్టాలనీ ఏజీకే చేసిన సూచనను ధీరూభాయ్ అంబానీ ఆమోదించారు. ఆయన రూ. 35 వేల నగదు తోను ఒకే ఒక క్లయింట్ తోను వ్యాపార ప్రకటనా సంస్థ స్థాపించారు. కేవలం తొమ్మిదేళ్ళల్లో ముద్రా భారత దేశంలో ఉన్న పెద్ద వ్యాపార ప్రకటనా సంస్థలలో మూడవ స్థానాన్ని, స్వదేశీ వ్యాపార ప్రకటనా సంస్థలలో ప్రథమ స్థానాన్ని చేరుకుంది. 1980లో ముద్ర వెలిసింది. ఒక వెలుగు వెలిగింది. కార్పొరేట్ రంగంలో "అడ్వర్టయింజింగ్ జీనియస్"గా ఏజీకే గుర్తింపు పొందారు. దేశ వ్యాప్తంగా విమల్ షోలు నిర్వహించి విమల్ విజయ పరంపరను కొనసాగించడంలో ఏజీకేది అద్వితీయమైన పాత్ర. 'ఐ లవ్ యూ రస్నా' కూడా ఆయన సృష్టే. ప్రభుత్వంలో చిన్న గుమస్థా ఉద్యోగంతో ప్రారంభించిన ఎ. జి. కె. తెలుగువారు గర్వించదగ్గ అతి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ధీరూభాయ్ అంబానీకి అతి చేరువలో ఉండి ఆ సంస్థను అంత త్వరగా ఉన్నత స్థాయికి లేవనెత్తి ఆయన చేత శభాష్ అనిపించు కున్నారు. ఆయన తమ అనుభవాలను పుస్తకాల రూపంలోనూ, పత్రికా శీర్షికల ద్వారా రాసి యువతను ఉత్తేజ పరిచారు. కృష్ణమూర్తి తెలుగు పత్రికలో వారం వారం అనే శీర్షికను, ఆంగ్ల పత్రికలలో ఏజికె స్పీక్ (%ూ+ఖ ూజూఖుఎ%) అనే శీర్షికను రాశారు. ఆయన 'ధీరూభాయిజమ్' అనే పేరుతో తెలుగులో, ఇంగ్లిష్‌లో పుస్తకం రాశారు. 'ఎదురీత' పేరుతో మరో పుస్తకం రాశారు. వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసే ఆయన రచనలను వివిధ భారతీయ భాషలలోకి అనువదించారు. 'ఇదండీ నా కథ' అనేది ఏజీకే ఆత్మకథ. అదే ఆయన చివరి రచన. అంచెలంచెలుగా ఎదుగుతూ యాడ్స్ రంగ దిగ్గజ వ్యక్తుల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్న కృష్ణమూర్తి తెలుగు, ఆంగ్లంలో 15కు పైగా పుస్తకాలు రచించారు. 2013లో ఇఫ్ యు కెన్ డ్రీమ్ పేరుతో తన ఆత్మకథను పుస్తక రూపంలో విడుదల చేశారు.

ముద్రా కమ్యూనికేషన్స్ చైర్మన్‌గా పదవీ విరమణ చేసిన తర్వాత ఎ.జి.కె. బ్రాండ్ కన్సల్టింగ్‌ను స్థాపించారు. కాలమిస్టుగా, రచయితగా ఆంగ్లంలోనూ, తెలుగులోనూ పలు వ్యాసాలు, పుస్తకాలు ప్రచురించారు. ఆయన పుస్తకాలు అతి కొద్దికాలంలో పలు భారతీయ భాషల్లో ప్రచురింపబడి, ఎంతో మందికి స్ఫూర్తినిచ్చి ఒక కొత్త ఒరవడిని సృష్టించాయి. ఆయన 73వ యేట ఫిబ్రవరి 5, 2016న హైదరాబాదులో మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

కళారంగ ఘనాపాఠి గరికపాటి

ఫిబ్రవరి 5... గరికపాటి రాజారావు జయంతి

కళలు సామాజిక ప్రగతికి దోహదం చెయ్యాలని, జనాన్ని చైతన్య స్ఫూర్తితో ముందుకు నడిపించాలని, అందుకు కళలు కరదీపికలు కావాలని ప్రతికరణ శుద్ధిగా నమ్మి ఆ లక్ష్య సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి గరికపాటి రాజారావు. కళ ప్రజాచైతన్యం కోసమేనని నమ్మి, జీవితాన్ని కళకే అంకితం చేసిన ప్రజా కళాకారుడు, ప్రజావైద్యుడు రాజారావు. నాటకరంగం ద్వారా ప్రజాకళా రంగానికి దిక్సూచిగా నిలచిన వైతాళికుడు డాక్టర్ గరికపాటి రాజారావు. తెలుగు నాటక రంగంలో అతి నవీన భావాలతో వినూత్న విలువలను ఆవిష్కరించి తెలుగు నాటక దశను, దిశను మార్చి సామాన్య ప్రజల సాంస్కృతిక సైనికుడిలా నిలచిన కళాస్రష్ట ఆయన. ప్రముఖ నటీనటులు జమున, అల్లు రామలింగయ్యను వెండితెరకు పరిచయం చేసిన ఘనత ఆయనదే.



గరికపాటి రాజారావు (ఫిబ్రవరి 5, 1915 – సెప్టెంబరు 8, 1963) తెలుగు సినిమా దర్శకుడు, నాటకరంగ ప్రముఖుడు, ఆంధ్ర ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులు. ప్రజానాట్య మండలి సాంఘిక నాటకాలకు పెద్దపీట వేసింది. ఈ నాటక సంఘం ద్వారా అనేకమంది ప్రతిభా వంతమైన కళాకారులు పరిచమయ్యారు. చెప్పికోదగిన వారిలో దేవిక, అల్లు రామలింగయ్య, సంగీత దర్శకులు మోహన్ దాస్, టి.చలపతిరావులు, నృత్యదర్శకుడు వేణుగోపాల్, రచయితలు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, బుర్రకథ కళాకారుడు షేక్ నాజర్ ఉన్నారు.

రాజారావు 1915 ఫిబ్రవరి 5వ తేదీన రాజమండ్రిలో గరికపాటి కోటయ్య, దేవరా రామలింగమ్మల దంపతులకు జన్మించారు. చిన్నప్పుడే కాకినాడలోని ఆదిభట్ల నారాయణదాసు హరికథకు వెళ్లి, పాటకు తగిన తాళం వేసి తన ప్రతిభను నిరూపించుకుని అభినందనలు పొందారు. చదువు కుంటున్న రోజుల్లో విచిత్ర వేషధారణలో ఆసక్తి చూపించిన రాజారావు, హరిశ్చంద్ర నాటకంలోనూ ఓ వేషం ధరించి పాఠశాల అధ్యాపకుల మెప్పు పొందారు. తరువాత విజయ నగరంలో మేనమామ సుబ్రహ్మణ్యం ఇంట చేరి ఎస్–ఎస్ఎల్‌సి పూర్తి చేశారు. రాజారావుకు 15వ ఏటనే నాగేశ్వరమ్మతో వివాహం జరిగింది. తండ్రి ఉద్యోగం చేసిన సికిందరా బాదు లాలాగూడ వర్క్‌షాపులో చిన్న గుమాస్తాగా జీవనం సాగిస్తూ, పై ఉద్యోగి పీడన భరించలేక దానికి రాజీనామా చేసి 1937లో మద్రాసు చేరారు. మద్రాసులో ఎల్.ఐ.యం చదువుతున్న రోజులో పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి (పుచ్చలపల్లి సుందరయ్య సోదరుడు) డాక్టర్ రామదాసు ఆయనకు ప్రాణ స్నేహితులు. అలాంటి స్నేహ వాతావరణ ప్రభావం వలన రాజారావు మార్క్సిస్టు రాజకీయ ఉద్యమాలవైపు ఆకర్షితులయ్యారు.

మద్రాసలో చదువుతున్నప్పుడే సహ విద్యార్థులతో కలిసి గుళ్లపల్లి నారాయణ మూర్తి రచించిన విడాకులు నాటకానికి దర్శకత్వం వహించాడు. మద్రాసులో రాజారావు దర్శకత్వంలో ప్రదర్శించిన షాజహాన్ నాటకం సంచలనాన్ని సృష్టించింది. షాజహాన్‌గా ఎస్‌విఆర్ సాంబశివరావు, జహనారాగా డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు, ఔరంగజేబుగా రాజారావు అద్భుతంగా నటించి పలువురి ప్రశంసలు పొందారు. ఆ నాటకంలో రాజారావుకు సుప్రసిద్ధ నటుడు రూపశిల్పి దేవీప్రసాద్ రాయ్ చౌదరి మేకప్ చేయడం విశేషం. మద్రాసులో విద్యార్థులను సమీకరించి భమిడిపాటి బాగుబాగు, గాలి బాల సుందరరావు అపోహ వంటి నాటకాలను ప్రదర్శించారు.

వృత్తి రీత్యా వైద్యుడైన రాజారావు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి విజయవాడలోని పోరంకిలో ప్రజా వైద్యశాల నెలకొల్పి ఫీజులు తీసుకోకుండా మందులు కూడా తనే కొనుగోలు చేసి ఉచితంగా రోగులకు సేవ చేసేవారు. కొంతకాలం రాజమండ్రి లోనూ ప్రజావైద్యశాల నిర్వహించారు.

రాజారావు 1953లో పుట్టిల్లు సినిమాను స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు జమున, అల్లు రామలింగయ్యను వెండితెరకు పరిచయం చేశారు. పుట్టిల్లు సినిమాలో వివిధ నటులు తమ నటనకు ప్రశంసలందుకున్నా ఈ సినిమా ఆర్థికంగా లాభించ లేదు. దానితో రాజరావు ఆర్థికంగా దెబ్బతిని అప్పుల పాలయ్యారు. కానీ వృత్తిరీత్యా వైద్యుడైన రాజారావు సంఘసేవ మాత్రం ఆపలేదు. ఒక్క రూపాయికి వైద్యం చేసిన సేవా తత్పరులు. పేదవారికి ఉచితం వైద్యం చేస్తుండేవారు.

ఆ తరువాత ఈయన 1962లో విడుదలైన ఆరాధన వంటి సినిమాల్లో చిన్నాచితక పాత్రలు కూడా పోషించారు. ఆరాధనలో రాజశ్రీకి తండ్రి షావుకారు పాత్ర వేశారు. జైభవానీ నాటకాన్ని ప్రదర్శించే సమయంలో గుండెపోటు రావడంతో తీవ్ర అస్వస్థులయ్యారు. అదే సమయంలో దేవుడుచేసిన మేలు చిత్రాన్ని నిర్మించినా ఆర్థిక కారణాలవల్ల ఆ చిత్రం విడుదల కాలేదు. మానసికంగా కుంగిపోయిన రాజారావు 1963 సెప్టెంబరు 8న మద్రాసులో మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

ముదిరాజుల సమస్యలు పరిష్కరించండి

- గత ప్రభుత్వ హాయంలో ముదిరాజులను నిర్లక్ష్యం చేసింది
- ముదిరాజులకు సబ్సిడీ రుణాలు అందించాలి
- ముదిరాజ్ మహాసభ బ్యూరో సభ్యులు నారాయణ

మునిపల్లి ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ముదిరాజుల సమస్యల పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పోలీస్ బ్యూరో సభ్యులు బానిస నారాయణ కోరారు. ఆదివారం మునిపల్లి మండలంలోని పెద్ద చల్మెడ గ్రామంలో బానిస నారాయణ ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బానిస నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హాయంలో ముదిరాజుల నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చేప పిల్లల పేరుతో వానకాలం విడవాల్సిన చేప పిల్లలను కాలం వెళ్ళిన తర్వాత చెరువులలో చేప పిల్లలను వదులుతున్నారని దానితో చేప పిల్లలు ఎదుగక మత్స్యకారులు నష్టపోతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఎలాంటి సబ్సిడీ వాహనాలు అందలేదన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను గుర్తించి వారికి వాహనాలు మంజూరు చేసి మత్స్యకారులకు సబ్సిడీపై లోన్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వట్పల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బాగన్న, సదాశివపేట్ రఘు సూదనయ్య, ఓంశాంతి మల్లన్న,లక్ష్మణ్, తులసి రామ్ పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో గంధం ఊరేగింపు

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): సదాశివపేట పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో మద్దూర్ నగర్ కాలనీలోని ఆధ్యా సుల్తాన్ భాష సాహెబ్ దర్గా 5వ ఉర్సు ఉత్సవాల్లో గంధం ఊరేగింపు నిర్వహించారు. సిపిఐ పార్టీ తరఫున గంధం ఊరేగింపు కార్యక్రమం నిర్వహణానికి సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద రూ.25 కిలోల బియ్యాన్ని వేయి రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ముస్తఫా, యాకూబ్, సాదిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

యాప్రాల్‌లో యాదే పాజల్ 42వ ఉర్స్ ఆరాధన ఉత్సవాల ముగింపు

అల్వాల్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): అల్వాల్ యాప్రాల్ లోని అప్ప గారి ఆశ్రమంలో ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం శని ఆదివారాలు యాదే పాజిల్ ఉర్స్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీశ్రీ సద్గురు హజరత్ ఖాజా మహమ్మద్ షరీఫ్ సాబేర్ చిషి గారి 16వ ఆరాధన జరుగును. కార్యక్రమమునకు సిద్దిపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ సద్గురు ఖాజా మహమ్మద్ హఖీం షరీఫ్ చిషి గారి ఆధ్వర్యంలో జరుగును. ఈ కార్యక్రమానికి నగర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం రాత్రి జెండా మరియు గంధమాల ఊరేగింపు భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, సబితా అనిల్ కిషోర్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఉదయం 9 గంటల నుండి ఖతముల్ ఖురాన్ వేదాంతి భరిత భజనలు నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు రాజకీయ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు..
బడుగుల సమస్యలు ఒక్కటే

- రైల్వేలో రిటైర్ అధికారి త్యాగరాజు

అల్వాల్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): సమాజంలో అట్టడుగు వర్గాలను చైతన్య చేయడం కోసం ఎందరో మహానుభావులు కృషి చేశారని దక్షిణ మధ్య రైల్వేలో కార్మిక నాయకుడు ప్రముఖ అంబేద్కర్ వారి జి త్యాగరాజు తెలిపారు. ఆదివారం లోతుకుంట అంబేద్కర్ విగ్రహం వద్ద 47వ జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు . స్వాతంత్రం కన్నా ముందు స్వాతంత్రం తరువాత దేశంలో అట్టడుగు వర్గాలు అనగారిన వర్గాల ను చైతన్యం చేయటానికి ఎందరో కృషి చేశారని చెప్పారు. ప్రధానంగా హైదరాబాదులో బొల్లారం నుండి కోటి వరకు పూర్తిస్థాయిలో కంటోన్మెంట్ పరిధిలోనే ఉండేదని బ్రిటిష్ పాలకులు పేద వర్గాల చదువుల కోసం పాఠశాలలో నెలకొల్పారని ఆయన చెప్పారు. నాడు నైజాం స్టేట్ ఉమ్మడి తెలంగాణలో దళిత వర్గాలు కీలక భూమిక పోషించాలని దాదాపుగా అందరు విద్యావంతులై బస్తీల వారిగా సమావేశాలు పాఠశాలలు ఏర్పాటు చేసి స్త్రీలకు సైతం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత భాగ్యరెడ్డి వర్మకు దక్కుతుందని వివరించారు. ప్రతి ఒక వ్యక్తి విద్య ద్వారానే చైతన్యవంతులైనారని నైజాం స్టేట్ హైదరాబాదులో భాగ్యరెడ్డి వర్మ , బి ఎస్ వెంకట్రావు. రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో లోతుకుంట జ్ఞానమాల నిర్మాణ కమిటీ సభ్యులు అనంత రాజ్ , కేడి రమేష్ , ఆస శ్రీరాములు, రామ్ చందర్, ఆస శ్రవణ్ కుమార్, బండారు రాజు, జాకప్ , పురం కన్నయ్య, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్, పిబి ఓంకార్ , ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

84 కిలోల ఎండు గంజాయి పట్టివేత

- గంజాయి విలువ రూ. 12 లక్షలు
- నిందితుడిని రిమాండ్ చేసిన పోలీసులు

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): అక్రమంగా ఎండు గంజాయి రవాణా చేస్తున్న 84 కిలోల ఎండు గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం పటాన్చెరువు ఓఆర్ఆర్ టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు జరుపుతుండగా కారులో ఎండు గంజాయి తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారించారు. నల్లగొండ జిల్లా బొల్లారంపట్టి గ్రామానికి చెందిన రమావత్ రమేష్ చంద్రగా ఆ వ్యక్తిని గుర్తించారు. వాహనాన్ని తనిఖీ చేయగా సుమారు 12 లక్షల విలువైన 84 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బెలొనో కారు (టీఎస్ 27ఎఫ్7775)తో పాటు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్ కు తరలించారు.

ప్రతి ఉద్యోగి పదవీ విరమణ పొందాల్సిందే..

- విజయ్ రాథోడ్

మహేశ్వరం ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): 1985 సంవత్సరములో మేడిగడ్డ తండా నుంచి మొట్టమొదగా ప్రభుత్వ బ్యాంక్ లో క్యాషియర్ గా ఉద్యోగ%శీ% సాధించిన ఏకైక ఉద్యోగి పత్య నాయక్ ను సన్మానిస్తున్న విజయ్ రాథోడ్ 1994 సం"లో నూతనంగా ఏర్పడిన మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ నుంచి మొదటి సర్పంచ్ గా పదవి చేపట్టిన హేమి పత్య నాయక్ ఏ.పి.జి.బీ బ్యాంక్ లో క్యాషియర్ నుంచి మేనేజర్ గా మరియు ఆడిటింగ్ ఆఫీసర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పత్య నాయక్ గారు పదవీ విరమణ ఉద్యోగికి తన సర్వీసులో పదవీ విరమణ అనేది తప్పదని.విధులు నిర్వహించడంలో చేసిన సేవలు మాత్రం ఎన్నటికీ గుర్తుండిపోతాయని కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు.1985 సం"లో మొదటిసారిగా బొమ్మనపల్లి గ్రామంలో నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో పదవి బాధ్యతలు చేపట్టి సంగారెడ్డి జిల్లా లో విధులు నిర్వహిస్తు ఈరోజు పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని వి.ఎస్.ఆర్ ఫంక్షన్లలో పదవీ విరమణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి విజయ్ రాథోడ్ హాజరై బ్యాంక్ మేనేజర్ పత్య నాయక్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఆ అనంతరం విజయ్ రాథోడ్ మాట్లాడుతూ మొదటగా ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన తర్వాత మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ కి వారి సతీమణి హేమి భాయి గారు మొదటి సర్పంచ్ గా ఎన్నికై అనేక అభివృద్ధి పనులు చేశారని. ఆ తర్వాత గ్రామ ప్రజలుకు సేవలు చేస్తూ.ప్రభుత్వ ఉద్యోగన్నీ బాధ్యతమైన విధులు నిర్వహించి ఎనలేని సేవలతో అధికారుల మన్ననలు పొందారని విజయ్ రాథోడ్ కొనియాడారు.

సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

మహేశ్వరం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): బంజారా జాతిలో భగవత్ స్వరూపునిగా, అవతార పురుషునిగా, సామాజిక క్రాంతి వీరుడుగా, సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా పూజలందుకుంటున్నారుని, మహారాజ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే తరానికి గుర్తింపు ఉండాలని బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు రాజేష్ నాయక్, నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం చంపాపేట్, కర్మన్ ఘాట్, బడంగ్ పేట్, జిల్లాల గూడా, నాదర్గల్ పలు ప్రాంతంలో నివసిస్తున్న బంజారా నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15 న రాష్ట్రప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన పేర్కొన్నారు. జయంతి వేడుకలు బంజారా నాయకులు 18న ఆదివారం ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ప్రజ్ఞశాలి గోర్ బంజారా ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమకారుడు, విముక్తి కోసం కంకణం కట్టుకున్న మహారాజ్ సంస్కృతి సాంప్రదాయంగా వస్తుందన్నారు ప్రతి ఒక్కరు ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు నడుము బిగించాలని కోరారు. మహారాజ్ ఆలయం నిర్మాణం చేపడతామని బంజారా జాతి ఐక్యత వర్ధిల్లాలని బోననాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాములాల్ నాయక్, బన్సీలాల్ నాయక్, రాజు నాయక్, శంకర్ నాయక్, శివలాల్ నాయక్, మోతిలాల్ నాయక్, నాగేష్ నాయక్, తులసి రామ్ నాయక్, శ్రీకాంత్, భాష నాయక్, రవితేజ నాయక్, పెద్దలు అభిమానులు నాయకులు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కొలను హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కొలను హనుమంత రెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 22,23వ డివిజన్ వాసులు 100 మంది కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు,సి ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకి ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను అరుకులైన వారందరికీ అందేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, రమేష్, అరవింద్, వీరబాబు, టేకుల ప్రవీణ్ రెడ్డి, మహేష్, శ్రీశైలం యాదవ్, రఫాత్, అమృత రావు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజ్ఞాన్ విద్యాసంస్థలలో ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ లోని విజ్ఞాన్ స్కూలు నందు విజ్ఞాన్ విద్యాసంస్థల సౌజన్యంతో లైఫ్ లైన్ ఫౌండేషన్, వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా పిల్లల కొరకు రక్తదాన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంను డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్, ఆకార్ ఆకాష్ హాస్పిటల్ ఫౌండర్%డ% డైరెక్టర్ డాక్టర్ స్వయన్, విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్ పర్సన్ రాణి రుద్రమదేవి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరి చౌదరి ,ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా, ఎన్ ఎం సి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 70 మందికి పైగా రక్త దానం చేశారు. 600 మందికి పైగా వివిధ రకాల బిపి ,షుగర్ ,ఈసీజీ, 2డి ఎకో, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ ,గైనకాలజీ కంటి పరీక్షలు ,దంత పరీక్షలు, చిన్నపిల్లలకు సంబంధించిన పరీక్షలు, గ్యాస్ట్రాలజీ , ఈఎన్టి, పల్మనాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్ వంటి అనేక పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి సహకరించిన హోలిస్టిక్ హాస్పిటల్ వైద్య బృందం, ఓమ్ని హాస్పిటల్ వైద్య బృందం, ఇతర వైద్య బృందానికి, లైఫ్ లైన్ ఫౌండేషన్, వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు విజ్ఞాన్ స్కూల్ విద్యాసంస్థల యాజమాన్యం, సిబ్బందికి, లైఫ్ లైన్ ఫౌండేషన్, వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేయడంతోపాటు మోమెంటు అందజేశారు.

అందుబాటులోకి ఐలాండ్ కంటి ఆసుపత్రి

అల్వాల్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): అత్యాధునిక సదుపాయాలతో ఐ ల్యాండ్ కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేసారని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావ్, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్ లు అన్నారు. ఆదివారం అల్వాల్ పట్టణంలో శ్రీ బేకరి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐ ల్యాండ్.(కంటి ఆసుపత్రిని) ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నీలాంబర రావు, డాక్టర్ శరత్ చంద్రలు మాట్లాడుతూ తమ విద్యాలయంలో అన్ని విధాల కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు జరుగుతాయని, ప్రజలకు అనుగుణంగా సేవలందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, రాజ సింహారెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీశైలం యాదవ్, కృష్ణ గౌడ్, లక్ష్మి కాంత్ రెడ్డి, జోసఫ్, మధుసూదన్, దేవేందర్, కిట్టు, సాయికుమార్ పాల్గొన్నారు.

సతి కోసం పతి ప్రయత్నం...

- సీటు కోసం కోట్లు ఖర్చు..
- బలం కోసం విందు,వినోదం,తాంబూలం..
- అవిశ్వాసం నెగ్గేందుకు ఒక్క అడుగు అటా..ఇటా ..?

ఇల్లందు, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్): సతి కళ్ళల్లో సంతోషం చూడాలని ఏకైక లక్ష్యంతో తాను సిండికేట్ లో సంపాదించిన సొమ్ములో కొంత మొత్తాన్ని ఖర్చు చేసి ఇల్లందు చైర్మన్ దక్కించుకోవాలనుకునే 22వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత భర్త గణేష్ చేస్తున్న ప్రయత్నానికి ఒక్క అడుగు దూరంలోనే ఉన్నట్లు తెలుస్తుంది.ఆ ఒక్క అడుగు అటా..ఇటా..అన్నట్టుగా సస్పెన్స్ లో కొనసాగుతుంది.ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును గద్దె దింపాలన్న ఏకైక లక్ష్యంతో అసమ్మతి కౌన్సిలర్లు అందరినీ కూడగట్టి రెండు సార్లు క్యాంపుకు తరలించిన విషయం విధితమే.ఈ క్యాంపుకు ఇప్పటివరకు చేసిన ఖర్చు లక్షల్లోనే.క్యాంపులో ఉన్న కౌన్సిలర్లకు విందు,వినోదం,ఆర్థిక తాంబూలం.వీరిని కాపాడుకునేందుకు కోర్టులు పోలీసుల రక్షణ కోరటం.ఆరు నెలల కాలం ఉన్న ఈ మున్సిపల్ చైర్మన్ పదవి కోసం ఎందుకింత ఆరాటపడుతున్నారనేది అర్థం కాని ప్రశ్న.గౌరవించడం లేదు ఆత్మ అభిమానం కోసమే ప్రస్తుతం ఉన్న చైర్మన్ ను తొలగించాలనుకుంటున్నామని అసమ్మతి కౌన్సిలర్లు ఈ క్యాంపులో డబ్బులకు ఎందుకు అమ్ముడుపోయి అజ్ఞాత జీవితాన్ని గడుపుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నీతి,నిజాయితీ నిగ్రహ శక్తి ఉంటే వారున్న ప్రాంతాల్లోనే ఉండి వారి ప్రలోభాలకు గురికాకుండా అవమాన పరుస్తున్న ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన అవిశ్వాసం పేరిట తొలగించవచ్చు కదా.బేరసారాలు చేసి లక్షలకు అమ్ముడుపోయి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఆర్థిక దాహంతో దానికి అందమైన ఆత్మాభిమానం అనే పేరు పెట్టి ప్రజల ఆలోచనలను మరలించాలనే ప్రయత్నం చేస్తూనే క్యాంపులో విలాసవంతమైన జీవితాలను గడుపుతూ అజ్ఞాతంలో ఉన్న కౌన్సిలర్లు నేడు ప్రజల ముందుకి ఎలా వచ్చి తిరుగుతారని తిరిగి మరల ప్రజాప్రతినిధిగా ఎలా ఉండాలనుకుంటున్నారు.అమ్ముడుపోయిన కౌన్సిలర్లు ఆత్మాభిమానం అనే పేరును వాడుకోవడం సమంజసం కాదని వారికి ఓట్లేసి గెలిపించిన ప్రజలు హితవు పలుకుతున్నారు.

కమ్యూనిస్టుల తీరు మనుగడకి ప్రశ్నార్థకం

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో కమ్యూనిస్టు చెందిన ఒకే ఒక కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ సైతం క్యాంపు కార్యాలయానికి తరలి వెళ్ళడం పట్ల కార్యకర్తలు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పార్టీ నిర్ణయానికి కట్టుబడకుండా పార్టీకి సంబంధంలేని అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలకడం పట్ల సిపిఐ అగ్రనాయకత్వం పరిగణిస్తుంది అని తెలుస్తుంది.అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేస్తే కౌన్సిలర్ పై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇదిలా ఉండగా స్థానికంగా ఉన్న ఓ సిపిఐ అగ్ర నాయకుడు అనుమతితోనే 23వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ క్యాంపుకు తరలినట్లు,నగదులో కొంత మొత్తం ఆ నాయకుడికి ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్న తర్వాతనే క్యాంపుకు వెళ్లినట్లు తెలుస్తోంది.ఇది ఏమైనా నేడు జరిగే అవిశ్వాస ఓటింగ్ లో సిపిఐ కాంగ్రెస్ కు అనుకూలంగా ఓటు వేస్తే వారి మిత్ర ధర్మాన్ని కాపాడుకున్నట్లు లేదంటే భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయక తప్పదని తెలుస్తుంది.సిపిఐ మిత్ర ధర్మం పాటిస్తూ కమ్యూనిస్టుల నీతి నిజాయితీని నిరూపించుకుంటుందో లేదో అనేది మరికొన్ని గంటల్లో తేలనుంది.

బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

- మారిశెట్టి వెంకటేశ్వరరావు

పాలేరు, జనవరి 04(నినాదం న్యూస్): భువనగిరి యస్ సి గురుకుల హాస్టల్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న వైష్ణవి, భవ్య లకు ప్రభుత్వం స్పందించి వారికి 50 లక్షల నష్టపరిహారం, వారి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలి అని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

96 లక్షల సి.సి రోడ్లకు శంకుస్థాపన...

- గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు
- ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 96 లక్షలు సి.సి రోడ్లుకు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అఖండ జ్యోతి కార్యక్రమం

ముదిగొండ, జనవరి 04(నినాదం న్యూస్): శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అఖండ జ్యోతి కార్యక్రమం న్యూ లక్ష్మీపురం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ అఖండ జ్యోతి కార్యక్రమంలో దీక్షా స్వాములు, భక్త మహాశయులు, గ్రామ ప్రజలు, గ్రామ మహిళలు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే దీక్షా స్వాములు ప్రజలందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు, భక్త మహాశయులు అందరూ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. డీజే ఆట పాటలతో జల బిందెల కార్యక్రమం కనువిందు గా జరిగింది.

వెంకటేశ్వర ఆలయంలో సాంస్కృతిక దీక్ష యజ్ఞం

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ఆరుర్ గ్రామంలో గల వెంకటేశ్వర ఆలయంలో సోమవారం సాంస్కృతిక దీక్షయజ్ఞం నిర్వహిస్తున్నట్లు విహెచ్పి జనార్దన్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా గుమ్మాల్ల సత్యం జీ హాజరవుతున్నట్టు తెలిపారు. భక్తులుఉదయం 9 గంటల వరకుఆలయ ప్రాంగణానికి చేరుకోవాలని జనార్ధన్ విజ్ఞప్తి చేశారు.

డ్రైవర్ అన్న ఆత్మహత్యలు వద్దు... నేను ఉన్నా

- మాజీ మంత్రి హరీష్‌శ్‌రావు

సంగారెడ్డిప్రతినిధి, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్): ఆటో డ్రైవరన్న.. ఆత్మహత్యలు వద్దన్నా అంటూ మాజీ మంత్రి హరీష్ రావు కోరారు. సంగారెడ్డి పటాన్ చేరులో మాజీ మంత్రి హరీష్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లు అధైర్య పడకండి అండగా ఉంటామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం పఠాన్ చెరువులో ఆటో డ్రైవర్లతో హరీశ్ రావు మాట్లాడారు. ఆటో కార్మికులు ఈఎంఐలు కూడా కట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో నడి రోడ్డుమీద పడ్డామని వాపోయారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..6.5 లక్షల మంది ఆటో డ్రైవర్ల తరపున అసెంబ్లీలో బీఆర్ఎస్ గళం విప్పుతుందన్నారు. ఆత్మహత్యలు వంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించిరు. ప్రభుత్వం నెలకు 10 వేలు ఇచ్చేదాక పోరాడుదామని భరోసానిచ్చారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ఆటో కార్మికులు, తదితరులు ఉన్నారు.

నెర్రెలు బారిన చెన్నారం గ్రంథాలయం

- ఎప్పుడు కులీపోతుందని భయపడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

పాలేరు, జనవరి 04(నినాదం న్యూస్): నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో గత 30 సంవత్సరాల క్రితం గ్రంథాలయం ఎర్పాటు చేశారు. ఒక రెండు సంవత్సరాలు మాత్రమే ఈ గ్రంథాలయంలో బుక్స్ ఏర్పాటు చేశారు.తర్వాత అప్పటినుండి ఇప్పటివరకు గ్రంథాలయంలో ఎలాంటి బుక్స్ ఏర్పాటు చేయ్యలేదు, అదేకాకుండా ఈ గ్రంథాలయాన్ని గ్రామంలో కొన్ని రోజులు రెవిన్యూ అధికారులు వాడుకున్నారు,ఇప్పుడు రేషన్ షాపు కి వాడుకుంటున్నారు, ఈ గ్రంథాలయం శిధిలావస్థలో ఉన్నది ఇప్పుడు ఈ గ్రంథాలయం నేర్రెలు భారీ ఉన్నది ఎప్పుడూ కూలిపోతుందోనని ప్రజలు భయపడుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఖమ్మంలో నేర్రెలుబారిన గ్రంథాలయం కుప్ప కూలిన విషయం తెలిసిందే, ఎలాంటి ప్రమాదమూ జరగలేదు, కాని ప్రభుత్వం ఆస్తులు నష్టం జరిగినంకనే ప్రభుత్వ అధికారుల స్పందించే పరిస్థితి ఏర్పడ్డది, ఈ గ్రంథాలయం పై కూడా అధికారులు దృష్టి సారించి కోత్త నిర్మాణం చేపట్టాలని లేకపోతే ఎప్పుడూ కులుతుందోనని ప్రజలు అందోళ పడుతున్నారు.

ఘనంగా యువ నేత యుగంధర్ జన్మదిన వేడుకలు

అనాథ శరణాలయాలలో ఆసుపత్రిలో బ్రెడ్లు, పళ్ళు పంపిణీ

- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాల ఏర్పాటు

సత్తుపల్లి ఫిబ్రవరి 4(నినాదం న్యూస్): ఖమ్మం జిల్లా యువ నాయకుడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అభిమానుల దేవాలయాలలో పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం జిల్లాల వ్యాప్తంగా తుమ్మల అనుచరులు ఆయా నియోజకవర్గాల, మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేకులను కత్తిరించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేస్తూ... సంబరంగా మిఠాయిలు పంచుకున్నారు. యువనేత యుగంధర్ జన్మదినం పురస్కరించుకొని అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువ నాయకులు తుమ్మల యుగంధర్ స్వయంగా పాల్గొని రక్తదానం చేశారు. అలాగే మదర్ తెరిసా సేవా సంస్థలు వృద్ధాశ్రమాలలో అన్నదాన, బ్రెడ్ పండ్లను యువ నాయకుడు పుట్టిన సందర్భంగా పంపిణీ చేశారు. యువకులకు క్రీడా సామాగ్రి కిట్టులను కానుకగా అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో పేషెంట్లకు, బాలింతలకు పళ్ళు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆలయాలలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం వియ్యం బంజర ఆర్కే ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, అలుగోజు చిన్నస్వామి, కాకా వెంకటేశ్వర్లు, కీసర శ్రీనివాసరెడ్డి, వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేకును కత్తిరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. యువనేత యుగంధర్ జన్మదినం పురస్కరించుకొని యువకులకు క్రీడా సామాగ్రి కిట్టులను ఆళ్ల రాజా కానుకగా అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు, బాలింతలకు పళ్ళు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంది వెంకటేశ్వర్లు, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, షేక్ కరిముల్లా, చీకటి చిన్న నరసింహారావు, పసుమర్తి ఉమా మహేశ్వరరావు, మేక తొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, నవజీవన్, రాజబోయిన కోటేశ్వరావు, దొంతు మాధవరావు, అన్నపురెడ్డి శ్రీనివాస్, కావిడి శ్రీను, వంగా వెంకటేశ్వరరావు, వంగా దామోదర్, పసుమర్తి విశ్వనాద్, షేక్ బాషా, కర్రి కమలాకర్, కోమటి కృష్ణారావు, బల్లి కాసులు, ముక్కెర భూపాలరెడ్డి, దూదిపాళ్ల ప్రసాద్, మల్లెల రాజ, గోదా చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయ శిఖరం ఏర్పాటుపై సమీక్ష

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం(కలుశం) శిఖరని ఏర్పాట్లు విషయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేకే శేఖర్ యాదవ్ పాల్గొని చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో మేడ్చల్ జిల్లా అఖిల భారత యాదవ సభ అధ్యక్షుడు సోమేశ్ యాదవ్, మేడ్చల్ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఉపాధ్యక్షుడు సింహం యాదవ్, గాజుల రామారం సర్కిల్ అఖిల భారతీయ యాదవ మహాసభ మహిళా అధ్యక్షురాలు రేణుక యాదవ్, జగద్గిరిగుట్ట మల్లన్న ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గండి రాజు యాదవ్, జగద్గిరిగుట్ట 126 డివిజన్ అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు. వారితోపాటు జగద్గిరిగుట్ట డివిజన్ అఖిల భారత యాదవ సభ ఉపాధ్యక్షులుగా పండరి యాదవ్ ట్రెజరర్, చిన పండరిని, కమిటీ సభ్యులందరూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

మాజీ ఎమ్మెల్యే సంద్రపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం

- నిన్ను గెలిపించిన పార్టీని విమర్శిస్తావా..
- నిధులు లేకుండానే వెయ్యి శంకుస్థాపనలు..
- గెలిచిన రెండో నెలలోనే పార్టీకి వెన్నుపోటు..

సత్తుపల్లి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): తల్లాడ మండలం అన్నారగూడెంలో మాజీ శాసనసభ్యుడు సంద్ర వెంకట వీరయ్య కాంగ్రెస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం నాడు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాఘవయి దయానంద్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకట వీరయ్య పై ధ్వజమెత్తారు. 2018 శాసనసభ ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభిమానులతో గెలిచిన నువ్వు రెండు నెలల్లోనే మంత్రి పదవి వస్తుందనే దుర్బుద్ధితో టి.ఆర్.ఎస్ పార్టీలోకి చేరాడని ఎద్దేవా చేశారు. నిధులు లేకుండానే రాష్ట్ర అభివృద్ధి పేరుతో వెయ్యి శంకుస్థాపన చేసి సొంత కార్యకర్తలను కూడా మోసం చేశాడని ఆరోపించారు. మట్టా దంపతులు ఇద్దరు డాక్టర్లని ప్రతినిత్యం ప్రజా సేవలో ఉండేవారని వారిని విమర్శించే స్థాయి నీది కాదని మరోసారి కాంగ్రెస్ పార్టీని గానీ, మట్టా దంపతులు గాని విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్తావని హెచ్చరించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో వంద కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు గాను వివిధ శాఖలకు నివేదికలు ఇచ్చామని, వాటిలో 35 కోట్ల రూపాయలకు సంబంధించిన పనులు మంజూరు అయ్యాయని, మిగిలిన 65 కోట్ల రూపాయలు మంజూరు దశలో ఉన్నాయని తెలిపారు. రెండు నెలల్లోనే అభివృద్ధి పనులకు 100 కోట్ల రూపాయలను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దని ఇది మాజీ ఎమ్మెల్యే గ్రహించాలని హితుపలికారు. ఈ కార్యక్రమంలో శివా వేణు, పసుమర్తి చంద్రరావు, చీకటి రామారావు, దాసరి చంద్రశేఖర్ రెడ్డి, బండి గురునాథరెడ్డి, కొత్తూరు ప్రభాకర్ రావు, ఉడతనేని అప్పారావు, తోట సృజలా రాణి, వంకాయలపాటి శ్రీనివాసరావు, ఏలూరు సత్యం, సుబ్బారెడ్డి, కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులతో తీన్మార్ మల్లన్న సోదరుడు

పెనుపల్లి, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్) : చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) సోదరుడు వెంకటేష్ పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులను సంప్రదించారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న చింతపండు నవీన్ కుమార్ కు మద్దతు తెలపాలని పెనుబల్లి మండలం యడ్లబంజర్ గ్రామానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు రామిశెట్టి మనోహర్ నాయుడు ని కలసి కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఆరో తేదీ లోపు తమ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేయించు కోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల నరసింహారావు,రామిశెట్టి రాజారావు, వనమా సాయి ఉమేష్ చంద్ర, పులి రాంబాబు, బన్నే భద్రయ్య, గౌర్రాజు వెంకటేశ్వరరావు, బన్నే వెంకటేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.

కేఆర్ఎంబీకి కృష్ణా జలాలను అప్పగించడం ప్రభుత్వం చేతకానితనమే..

- కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చాక అసహనం పెరిగింది
- శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులకు కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల నల్గొండకు తీవ్ర నష్టం
- అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదు..?
- తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీనే.
- కార్యకర్తలందరూ కష్టపడండి..
- ఎంపీ సీటు మనదే..
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



కోదాడ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
కృష్ణా జలాల పంపిణీని కెఆర్ఎంబికి అప్పగించటం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.... కృష్ణా జలాలపై కేంద్రం పెతనంతో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలు సాగు, తాగునీరు కోసం కేంద్రం అనుమతి కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల కృష్ణ జలాల ట్రిబ్యునల్ వివాదం ప్రధాని మోడీ తీర్చడానికి 9 ఏళ్లకు పైగా పట్టిందన్నారు. నాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి కృష్ణా జలాల విషయంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలు తీర్చుకుంటాయని కేంద్రం తల దూర్చవద్దని కరాకండిగా మాట్లాడి పోరాడారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కరువుతో కొట్టుమిట్టాడుతుంటే ఒక్క తడి నీరు కోసం కెసిఆర్ కోదాడ నుండి నాగార్జునసాగర్ వరకు పాదయాత్ర చేశారని కెసిఆర్ పోరాటానికి తలగ్గిన ప్రభుత్వం ఒక పంట నీరు విడుదల చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ హక్కుల కోసం కెసిఆర్ పోరాడుతారన్నారు. గత పది ఏళ్లలో సాగునీరు తాగునీరు తో పాటు నాణ్యమైన విద్యుత్ అందించామని తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కష్టాలు తెస్తుందన్నారు. రాష్ట్ర రైతాంగానికి కెసిఆర్ అండగా ఉంటారన్నారు కెసిఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ పనితీరు బయటపడిందని విమర్శించారు. పార్టీకి ఓటు వేసిన ప్రజలు తప్పు చేశామని బాధపడుతున్నారన్నారు. అనంతరం మునగాల మండలానికి చెందిన సర్పంచులను సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ , మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, సొసైటీ చైర్మన్లు, గ్రామ శాఖ అధ్యక్ష ,కార్యదర్శులు, మండల కమిటీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ చలో ఢిల్లీ...

కోదాడ, జనవరి 4 (నినాదంన్యూస్)
దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీల గణన చేపట్టాలని, లేనిపక్షంలో పార్లమెంట్ ముట్టడి తప్పదని బీసీ సంఘం నాయకులు హెచ్చరించారు. బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించి, జనాభా దామాషా ప్రకారం బీసీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు.బీసీల డిమాండ్ల కోసం ఈ నెల 8 9 ఢిల్లీలో జరిగే బీసీల సదస్సుకు సంబంధించి పోస్టర్ను ఆదివారం ఆవిష్కరించారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ కులగణన చేపడతామని మాట ఇచ్చి, బీజేపీ ప్రభుత్వం నేడు ఇచ్చిన హామీని విస్మరిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పచ్చిపాల వేణుమాధవ్ ,మధు యాదవ్, కొల్లూరు వెంకటేశ్వర్లు, శీలం సైదులు, పోరళ్ళ సత్యనారాయణ, ఉపేందర్, నరసయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ పదవి కీలకమైంది

నూతనకల్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పదవి ఎంతో కీలకమైందని సోమ్లతండా కార్యదర్శి వెంకన్న అన్నారు. సర్పంచుల పదవి కాలం పూర్తి కావడంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గాలకు ఆదివారం సన్మానం నిర్వహించారు. సర్పంచ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు విరమణ పదవులకే తప్ప ప్రజాసేవకు కాదని ఐదేళ్ల పదవీకాలం ముగియడంతో వీడ్కోలు కార్యక్రమంలో ప్రజలకు చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ కన్నీళ్ల మధ్య వీడుకోలు సమావేశాన్ని ముగించారు మరో సారీ ఆయనకే సర్పంచ్ గా గెలిపించుకుంటామని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మదర్ నాయక్, రేషన్ డీలర్ సోనీ, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, వార్డ్ నెంబర్లు, ఖీమానాయక్, లిమా, రామచంద్రు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, కులపెద్ద నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతులు తీసుకురావడం అభినందనీయం...

కోదాడ, జనవరి 4 (నినాదం న్యూస్)
కోదాడ శాసన సభ్యురాలుగా గెలిచిన ఉత్తమ్ పద్మావతి రెడ్డి నెల రోజులలోనే నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతులు తీసుకు రావడం చాలా అభినందినీయమని మునగాల యూత్ కాంగ్రెస్ నాయకులు సిరికొండ చందర్రావు అన్నారు. ఆదివారం అయిన మాట్లాడుతూ....ఇకనుంచి భవిష్యత్తులో అనేక సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో ప్రజలకు అందుతాయని నియోజకవర్గ రైతాంగం ఉత్తమ్ పద్మావతి రెడ్డిని నిరంతరం గుర్తు చేసుకుంటారని, రానున్న రోజులలో రైతాంగం వారి వెంట నడుస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు.

ఎస్ఎస్సీ, ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత కోసం కృషి చేయాలి

కాటారం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
కాటారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలను ఆదివారం గిరిజన గురుకుల సంక్షేమశాఖ రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ అధికారి (ఏ.ఓ.) బి. శంకరయ్య సందర్శించారు. సందర్శనలో భాగంగా ఆయన కళాశాలలోని విద్యార్థులతో, అధ్యాపక, ఉపాధ్యాయులతో మరియు సిబ్బంది తో వేరు వేరు గా సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ విద్యా సంవత్సరం పబ్లిక్ పరీక్షలలో ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్ లో 100 శాతం ఫలితాలు సాధించేందుకు పక్కప్రణాళికతో విద్యార్థులని సంసిద్ధులని చేయాలని, ప్రతి విద్యార్థి అరవై శాతానికి పైగా మార్కులతో, ఉత్తీర్ణత సాధించేలా, మెరుగైనా ఫలితాలకి కృషి చేయాలని ఉపాధ్యాయులని కోరారు. దానికి అనుగుణంగా విద్యార్థులు.. ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ, కష్టించి మంచి ఫలితాలు సాధించి, గురువుల మరియు తల్లిదండ్రులు శ్రమకి తగిన గుర్తింపు తేవాలని కోరారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జె.కె. బుచ్చయ్య మాట్లాడుతూ... గురుకులం సూచనల మరియు ఆదేశాల మేరకు, పక్కా ప్రణాళికతో... రాబోవు పబ్లిక్ పరీక్షల్లో ఇంటర్ మరియు పదవ తరగతిలో 100 శాతం ఫలితాల కోసం శ్రమిస్తున్నామని, ఉత్తమ ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ హరిగొప్పుల రాజేందర్, ఉపాధ్యాయులు బి. రాజు, సిరిసిల్ల శ్రీనివాస్,జి. రాకేష్, సాయి లక్ష్మి, సంధ్యారాణి, స్వప్న, సంపత్, కృష్ణమాచారి, గోపాలకృష్ణ, సంతోష్, రాజేశ్వరస్వామి, సర్దార్ సింగ్, రామకృష్ణ, రాజయ్య, నరసింహ, పి.డి. మంతెన శ్రీనివాస్, ఏ.ఎన్. ఎం. ప్రీతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ్, పద్మావతిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం

- లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు నిధులు మంజూరు పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం..

కోదాడ టౌన్, జనవరి 4 (నినాదం న్యూస్)
రెడ్ల కుంటలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల మంజూరుకు శాంతినగర్ లో ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫ్లెక్సీలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మావతి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రెడ్ల కుంట, శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్లకు నిధులు మంజూరు చేయించారని కృతజ్ఞతలు తెలిపారు. ఆయకట్టు రైతాంగానికి చివరి ఎకరా భూమి వరకు నీళ్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతిలు జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎంపీపీ మల్లెల రాణి, జడ్పిటిసి కృష్ణకుమారి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తావరపు.పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి. రామారావు, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షుడు దేగ. శ్రీధర్ మైనార్టీ నాయకులు. బషీర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మాతంగి.బసవయ్య, రెడ్ల కుంట సర్పంచ్ లీలా,అప్పారావు, పిఎసిఎస్ డైరెక్టర్ ఓరుగంటి. శ్రీనివాస్ రెడ్డి, అంబడికర్ర. శ్రీనివాసు, శరభయ్య ముస్తఫా,బాగ్దాద్ రెడ్లకుంట ,శాంతినగర్, నల్ల బండ గూడెం చిమిర్యాల ,కూచిపూడి, గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ నాయకురాలపై దాడి హేయమైన చర్య

కోదాడ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
ఓ మహిళ ఎమ్మెల్యేగా ఉన్న కోదాడ నియోజకవర్గంలో మహిళలపై మహిళ నాయకురాలపై దాడి చేయడం మహిళలను అవమానించడమేనని,మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో కోదాడ మాజీ ఎంపీపీ కవితా రాధారెడ్డిపై దాడి జరగడంతో వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోదాడలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు మాధవి పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం పట్ల తీవ్రంగా ఖండించారు. తమ హయాంలో దాడులు లేకుండా ప్రశాంతంగా పరిపాలనను నిర్వహించామన్నారు. ఈ రెండు దాడుల్లో మహిళలు అని చూడకుండా వారి పైన కూడా దాడి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇంతవరకు పోలీసులు ఎటవంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు.. టిఆర్ఎస్ కార్యకర్తలకు అందరికీ పార్టీ అండగా ఉంటుందని, ఎవరు అధైర్య పడద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- బీఆర్ఎస్ శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలి
- పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులంతా సత్తా చాటాలని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో వైదేహి టౌన్‌షిప్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఇటీవల గుండెపోటుతో అకాల మరణం పొందిన బీఆర్ఎస్ నేత, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్ర విష్ణు మృతి పట్ల బీఆర్ఎస్ శ్రేణులంతా రెండు నిమిషాల పాటు మౌనం పటించాయి. దివంగత నేత, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు సేవలను భాస్కర్ రావు స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో భాస్కర్ రావు మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందటం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టో లో కాంగ్రెస్ పార్టీ పొందుపర్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించుకున్న తెలంగాణ ఓటర్లంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పార్టీ కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దని సూచించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తను ఆదుకునే బాధ్యత తమదేనని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా క్షణం ఆలోచించకుండా ఆదుకుంటామని అన్నారు. తాము అధికారాన్ని కోల్పోయినప్పటికీ పార్టీ బలంగా ఉన్నదని, కార్యకర్తలేవరూ అధ్కైర్యపడొద్దని తెలిపారు. సోమవారం టీఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. ఈ సమావేశానికి కార్యకర్తలంతా పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని భాస్కర్ రావు కోరారు. కార్యక్రమంలో టీఎస్ ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి షోయబ్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మగ్దూం పాషా, బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా మైనారిటీ నాయకులు మధార్ బాబా, ఖాజామొయినోద్దీన్, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇంఛార్జీలు, వార్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్ర సంఘం జిల్లా కమిటీ మెంబర్‌గా బొర్రా నవీన్

కోదాడ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
నల్లగొండ జిల్లా నెహ్రూ యువ కేంద్ర సంఘటిత అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా బొర్రా నవీన్‌ను నియమించినట్లు ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తన అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని బాధ్యతాయుతంగా వ్యవహరించి నెహ్రూ యువశక్తి కేంద్ర సంఘత్ బలోపేతానికి కృషి చేస్తా అన్నారు.

ఎంపీ ఎన్నికల్లో హుస్నాబాద్ ఇన్చార్జిగా చిదురాల సురేష్

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
ఆదివారం రోజు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి ద్వివేది ,సయ్యద్ ఖలీద్ కి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి , కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పక్షాన హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జీగా బాధ్యతలు ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఇట్టి నియామకానికి సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రివర్యులు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కిహుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రేపల్లి రంగనాథ్ పడాల రాహుల్,తూంకుంట అంక్షరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంధ్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిదురాల సురేష్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రివర్యులు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వములో అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన విధంగా కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కష్టపడి పని చేసి కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కష్టపడి పని చేసి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇస్తామన్నారు.

రైస్‌మిల్ లారీ డ్రైవర్స్ క్లీనర్స్‌ల సమస్యను పరిష్కరించాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ సమస్యలను పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక సిఐటియూ కార్యాలయంలో మిర్యాలగూడ రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్స్ క్లీనర్లకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి యూనియన్ అధ్యక్షులు కోమళ్ల నరసింహ, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బాబురావు, చిట్టి మల్ల సైదులు, సహాయ కార్యదర్శులు ఎస్కే లతీఫ్, జమ్ముల హనుమంతరావు కోశాధికారి రేమల్ల సత్యనారాయణ చింతలచెరువు వెంకటేష్, కుంచం రాజు, వెంకటేష్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో మేజర్లకు నీరు..!

- తీరనున్న తాగునీటి సమస్య..!!

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చొరవతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పరిధిలోని పలు మేజర్లకు ఆదివారం నీటి విడుదల జరిగింది. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు,రైతులు ఎమ్మెల్యేను మూడూ రోజుల క్రితం కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తాగునీటి అవసరాలకు తగిన నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డిని రెండు రోజుల క్రితం కలిసి కోరారు. స్పందించిన సిఎం నీటి విడుదలకు హామీ ఇచ్చారు.మారోవైపు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్వయంగా రంగంలో దిగి నీటిపారుదల శాఖ మంత్రి,ఎన్ఎస్పి ఆదికారులపై ఒత్తిడి తెచ్చి నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరడంతో ఆధికారులు వెంటనే నీటి విడుదల చేశారు.దీంతో తాగునీటి సమస్యతో పాటు కొంత సాగునీటి సమస్య తీరుతుందని రైతులు తెలిపారు.నీటి విడుదల మరో మూడు నాలుగు రోజులు కొనసాగనుంది.

కోట గుళ్ళు అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

కాటారం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ళు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, సుమతి దంపతులు అన్నారు. ఆదివారం వారి కుమారుడు కరణ్ జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి గణపతికి, గణపేశ్వర స్వామివారికి అభిషేకం నందీశ్వరునికి భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గోశాలలో పనిచేసే వారికి రూ.20 వేల వేతనాన్ని కుమారుడి జన్మదినం సందర్భంగా అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు వేతనాన్ని అందజేసిన డాక్టర్ దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

చింతపల్లి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ని ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, దేవరకొండ ఇంచార్జ్ పోతెం సహదేవ మాదిగ, మారుపాక గోపాల్ మాదిగ,వింజమూరు కృష్ణయ్య మాదిగ,ఎర్ర జగన్ మాదిగ,మాసని పెద్దయ్య మాదిగ,ఆరెకంటి యాదయ్య మాదిగ ల సమక్షంలో ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా సందే ఏసు మాదిగ, ఉపాధ్యక్షులుగా ఆరెకంటి యాదయ్య మాదిగ, నల్ల శ్రీకాంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా, ఎర్ర కిరణ్ మాదిగ, కొడుదూటి లక్ష్మణ్, ముస్కు శ్రీను, కార్యదర్శిగా ఆరెకంటి భార్గవ్, ఎర్పుల డావలయ్య మాదిగ, ప్రచార కార్యదర్శిగా ఆలంపల్లి వెంకటయ్య మాదిగ, గార్లపాటి మల్లయ్య మాదిగ, గ్యార ఓంకార్, సహాయ దర్శిగా వింజమూరు మల్లేష్, ఆదిమల్ల శేఖర్ , సందే నాగేష్ మాదిగ, కోశాధికారిగా కొడిదూటి శంకర్, ఏర్పుల రాజు లు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ నాయకులుగా అంకురి నాగరాజు మాదిగ, కుర్మేటి రాజు మాదిగ, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

యువత క్రీడలలో ముందుండాలి..

- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఏసిపి కిషోర్ కుమార్..

పరకాల, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
గ్రామాలలో యువత క్రీడలలో పాల్గొని ముందుండాలని క్రీడలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గత నెలరోజుల నుండి నిర్వహించడం జరిగింది. ఆదివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎసిపి కిషోర్ కుమార్, మరియు గ్రామ సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతి 20వేల రూపాయలు వంగపల్లి టీం కి పాడి వాసుదేవరెడ్డి బహుకరణ చేయడం జరిగింది. రెండవ బహుమతి గూడూరు టీం కి దూదిపాల విజయపాల్ రెడ్డి 10000 రూపాయల బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై శివకృష్ణ ,బుర్ర దేవేందర్, కట్కూరి దేవేందర్ రెడ్డి, పర్న మల్లారెడ్డి ఉపసర్పంచి పరశవేని అశోక్, వార్డ్ మెంబర్స్ గోగుల రవీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు దూదిపాల రఘుత్తమ్ రెడ్డి. శనిగరం శ్రీనివాస్. టోర్నమెంట్ ఆర్గనైజర్స్ బొల్లారం అనిల్ కుమార్, శనిగరపు మహిపాల్ ,గంగారం శంకర్ , యూత్ సభ్యులు శనిగరం చిరంజీవి ,బొల్లారం రమేష్, సిద్ధంకి రాజు, కొమ్ముల మహిపాల్, శనిగరపు అంకుష్, గంగారం అనిల్, శనిగరపు వెంకటేష్, బొల్లారం నాగరాజు, దితరులు పాల్గొన్నారు.

బ్లూ రిబ్బెన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అధ్వర్యంలో కెరీర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)

బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల 6 –7 తేదీలలో జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో కెరీర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు బ్రాంచ్ నిర్వాహకులు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తేదీ ఉదయం 10 నుండి 12 గంటల వరకు అన్ని ఫైనల్ ఇయర్ బీఎస్సీ లైఫ్ సైన్స్ , ఫిజికల్ సైన్స్ విద్యార్థులకు 7 వ తేదీన మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు అన్ని బి ఎ , బీకాం కాంబినేషన్ కోర్స్ విద్యార్థులకు కార్పొరేట్ ఇన్స్టిట్యూషనల్ ట్రైనర్ అర్ కృష్ణ ప్రసాద్ చేత కెరీర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రోగ్రాం లో ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, క్రిటికల్ క్రియేటివిటీ థింకింగ్, పాజిటివ్ ఆటిట్యూడ్, లీడర్షిప్, కమ్యూనికేషన్ స్కిల్స్, టైం మేనేజ్మెంట్ మోటివేషన్ , తదితర అంశాల్లో నిపుణుల చేత నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఇతర వివరాలకు 7702345063 కు సంప్రదించాలని కోరారు.

చెకుముకిలో సత్తాచాటిన వివేకవర్ధిని విద్యార్థులు

కేసముద్రం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)

చెకుముకి రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను శనివారంజిల్లా అధ్యక్షకార్యదర్శులు బ్రహ్మం, దయానంద్,ముఖ్య అతిథి జాయింట్ కలెక్టర్ డేవిడ్ రాజ్, అతిథులు నెహ్రూ రాథోడ్, వెంకట్రాములు, డా. అనిల్ గుప్త ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో శ్రీ వివేకవర్ధినీ విద్యార్థులు చెరుకు హార్షిని, సయ్యద్ అర్షియా, బీరెల్లి ఓం సాయి లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు.

స్నేహ సొసైటీ సేవలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు

- స్నేహ సొసైటీ అధ్యక్షులు డా.మహపాల్

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
స్నేహ సొసైటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందాయని దానికి ప్రధాన కారణం స్నేహ సొసైటీ సిబ్బంది అంకిత భావంతో పని చేయడమేనని స్నేహ సొసైటీ అధ్యక్షులు డా.మహపాల్ అన్నారు. ఆదివారం నగరంలోని మారుతినగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్ ప్రధాన కార్యాలయంలో స్నేహ సొసైటీ యొక్క ప్రత్యేక సాధారణ సభ స మావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్నేహ సొసైటీ అధ్యక్షులు డా.మహపాల్ హాజరై ప్రసంగించారు. . ప్రధానంగా దివ్యాంగుల సంక్షేమం, హెచ్ ఐవి నివారణ, హింసకు గురైన మహిళల సంక్షేమం లాంటి అంశాలతో స్నేహ సొసైటీ అందిస్తున్న సేవలు సమాజానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. ఏ సంస్థ అయిన విజయవంతంగా నిర్వహించబడాలంటే ఆర్థిక వనరులు పుష్కలంగా ఉండాలని మనందరం స్నేహ సొసైటీ కార్యక్రమాలకు సహాయాన్ని అందించాలని కోరారు. స్నేహ సొసైటీ మేనేజ్ మెంట్ కమిటీలోకి కొత్తగా వచ్చిన సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారరు. అదే విధంగా దీర్ఘకాలంగా కోశాధికారిగా పని చేసి తీవ్ర అస్వస్థతకు గురైన గంగాధర్ కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాబోయే ఏప్రిల్ మాసంలో స్నేహ సొసైటీ యొక్క సిల్వర్ జూబ్లి ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం స్నేహ సొసైటీ 2024 కాలామని ఆవిష్కరించారు. అంధ విద్యార్థులు శకుంతల, వికాస్ తన గానంతో అందరినీ అబ్బురపరిచారు. అనంతరం స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతిలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఉపాధ్యక్షురాలు డా.సవితారాణి, కార్యదర్శి సిద్దయ్య, సంయుక్త కార్యదర్శి షేర్ల దయానంద్, కోశాధికారి శివ ప్రసన్న, కార్యవర్గ సభ్యులు తాటి వీరేశం, టి.సుధాకర్, బి.వి.రమణారెడ్డి, మాజీ కార్యవర్గసభ్యులు

సోమేశ్వర్లు, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉమ, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, మానసిక వికలాంగుల పాఠశాల సిబ్బంది, అంధుల పాఠశాల సిబ్బంది, స్నేహ టిఐ నిజామాబాద్ సిబ్బంది, సఖీ కేంద్రం సిబ్బంది, షెల్టర్ల సిబ్బంది పాల్గొన్నారు.

లక్కవరం పాలకవర్గానికి ఘనంగా సన్మానం

- గ్రామ అభివృద్ధిలో వారు చేసిన సేవలు అభినందనీయం...
- కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, నరసింహారెడ్డి..

కోదాడ, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
మండల పరిధిలోని లక్కవరం గ్రామ పాలకవర్గాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, గొండ్రియాల సొసైటీ మాజీ చైర్మన్ బుర్రా నరసింహారెడ్డి,గ్రామ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు.ఐదు సంవత్సరాలు సర్పంచ్ పదవి కాలం పూర్తి కావడంతో ఆదివారం రైతు వేదికలో వారిని పూలమాలలతో,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు ఏండ్లుగా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని,గ్రామ అభివృద్ధికి వారు అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు.అనంతరం సర్పంచ్ కూరపాటి భూపతి మాట్లాడుతూ... సర్పంచ్ గా ఐదు సంవత్సరాలలో గ్రామంలోని నాయకులు,ప్రజలు,యువత,గ్రామపంచాయతీ అధికారులు,సిబ్బంది నాకు పూర్తి సహకారాన్ని అందించారని వారు చూపిన సహకారంతో,స్ఫూర్తితోనే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ

మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి,గొండ్రియల సొసైటీ మాజీ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి,లక్కవరం గ్రామ సర్పంచ్ కూరపాటి భూపతి,ఉపసర్పంచి కబీర్ సాహెబ్,ఎంపీటీసీ కరిష అనూష,నాగుల్ మీరా,శాంతినగర్ నాయకురాలు గునుకుల స్వరూప రెడ్డి,వార్డ్ సభ్యులు దేవరపల్లి నాగిరెడ్డి, ఉప్పునూరి నాగమణి,కత్రం వెంకటరామమ్మ, పాలపాటి జయంతి,మొలుగురి సంజీవరావు,కోఆప్స్ ను దేవరపల్లి కోటి రెడ్డి,నాయకులు కత్రం వీరారెడ్డి,ఉప్పునూరి వెంకటరెడ్డి, మాజీ సర్పంచి కుమ్మరి ముక్కంటి,తీగుళ్ల రామారావు,ె ంహిమాన్, కూరపాటి అచ్చయ్య,మసి సురేష్,కంకణాల వేలాద్రి,సురేందర్ రెడ్డి,నాగులు మీర,కుమ్మరి సర్వేస్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూర్ సమ్మక్క జాతర ఏర్పాట్ల పరిశీలన

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ఈవో పి. కిషన్ రావు ఆదివారం పరిశీలించారు. 30 ఏండ్లకు పైగా చరిత్ర కలిగిన ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రానున్నారు. ఈ మేరకు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఆయనతో కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గుడికందుల రాజు తదితరులు ఉన్నారు.

బీజేపీ అధ్యక్షుడు దినేశ్‌కు సన్మానం

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడి గా ఎన్నికైన దినేష్ కులచారిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కన్వీనర్ పోతంకర్ లక్ష్మీ నారాయణ, సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దినేశ్ మాట్లాడుతూ కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని, దీనికి తానే నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, ప్రపంచంలోని అతి పెద్ద పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని గర్వపడ్డారు. ఉన్నత స్థానాలకు చేరుకునేలా, బీసీ నాయకులు పని చేయాలని దిశానిర్దేశం చేశారు. వేదిక ఏదైనా, సహచర బీసీ నాయకులు ఉన్నత స్థానాల్లో ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఉన్నతమైన ఆశయాలతో ముందుకు వెళుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీసీ జెఏసి అధ్యక్షులు బొబ్బిలి నర్సయ్య, సంఘం ఉపాధ్యక్షులు రామడుగు

బాల కిషన్, రాష్ట్ర కార్యదర్శి సుజిత్ సింగ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి లావణ్య, నగర అధ్యక్షులు రతన్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రావు, శ్యాం, నాయకులు శివకుమార్, చింతకాయల రాజు, సురేష్, విద్యార్థి విభాగం అధ్యక్షులు నవతే ప్రతాప్, కృష్ణ, అంబటి శ్రీనివాస్ గౌడ్, ఈరుముల శ్రీనివాస్, కస్తూరి కృష్ణ, చైతన్య, అమంద్ ప్రవీణ్, యోగేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
ముల్కనూర్ ఉన్నత పాఠశాలలో 1996–97 పదో తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మండలంలోని ముల్కనూర్ లో ఆదివారం సందడిగా సాగింది. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డ సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కలుసుకుని చిన్ననాటి బాల్యస్మృతులు గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనాలు..పలకరింపుల తో సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఆనాటి గురువులకు పాదపూజ చేసి సన్మానించారు. ఈ అపురూప క్షణాలను సెల్‌ఫోన్ లలో బంధించారు.గురువుల ఆశీస్సులు తీసుకున్నారు. అప్పట్లో జరిగిన సన్నివేశాలను గుర్తు చేస్తూ నేమరు వేసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో స్థిరపడి ఉన్నామని దీనికి కారణం ఆరోజుల్లో గురువులు నేర్పిన క్రమశిక్షణే అని కొనియాడారు.అనంతరం ఆత్మీయ విందు ఆరగించారు.

కిసాన్ మోర్చారాష్ట్ర అధ్యక్షులు పెద్దోళ్ల గంగారెడ్డికి ఘనంగా సన్మానం

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
కిసాన్ మోర్చారాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన తర్వాత మొదటి సారిగా జిల్లా కార్యాలయానికి విచ్చేసిన పెద్దోళ్ల గంగారెడ్డికిబీజేపీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఓబీసీ రాష్ట్ర కార్యక సభ్యులు శ్రీల శ్రీనివాస్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ దొంతులు రవిలు గంగారెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దోళల గంగారెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయి కార్యకర్తలతో పార్టీ బలోపేతం ఎలా చేయాలి ఎక్కనుంచి పని చేయాలి. పార్టీ యేక్క ముఖ్య ఉద్దేశం వివరించారు. అలాగే మోడీ పథకాలను

ప్రజల్లోకి ఎట్ల తీసుకువెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మండల అధ్యక్షులు రోషలల్ బార్ ,బిజెపి ఆఫీస్ సెక్రటరీ దొంతుల రవి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ , మధు, సురేష్ ,వినోద్, మీసాల శ్రీనివాస్, ఆకుల శీను, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వాహనాలు నిలిపితే చర్యలు తప్పవు

పరకాల, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
జాతీయ రహదారి 163 వ ప్రధాన రహదారిపై వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తప్పవని ఆదివారం వాహనాల తనిఖీ లో భాగంగా దామెర ఎస్సై కొంక అశోక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన చిరు వ్యాపారస్తులు వ్యాపారం నిర్వహించకూడదని సరి. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో ఇప్పటికే జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగిందన్నారు. వాహనదారులు తమ ప్రయాణంలో రహదారులపై నిలుపవద్దన్నారు. జాతీయ రహదారి పక్కనే వాహనాల పార్కింగ్ కోసం ప్రదేశాలు ఏర్పాటు చేశామని, ఆ ప్రదేశాల్లో వాహనాలు నిలుపుకొని విశ్రాంతి తీసుకోవచ్చని తెలిపారు. చిరు వ్యాపారులు జాతీయ రహదారికి దూరంగా తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. జాతరకు వెళ్ళే భక్తులు పోలీసుల సూచనలకు అనుగుణంగా తమ ప్రయాణాన్ని సాగిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణీకులకు ఏమైనా సమస్యలు ఏర్పడితే పోలీస్ శాఖ వారి టోల్ ఫ్రీ నంబర్ 100 కు తెలియజేయాలని సూచించారు.

రైల్వే ఉద్యోగి కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సహాయం

కేసముద్రం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)

రైలు కిందపడి దుర్మరణం పాలైన రైల్వే ఉద్యోగి పాండు కుటుంబానికి రైల్వే శాఖ నుంచి 25 వేలు, సిసిఎస్ నుంచి మంజూరైన 10వేల రూపాయలను మృతుని భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రాజమౌళి, మజ్దూర్ యూనియన్ సెక్రటరీ యుగంధర్ యాదవ్, వైస్ చైర్మన్ భాస్కరరావు, జే ఈ సురేష్ సుధాకర్ వంశీ రమేష్ రవీందర్, సంతోష్ పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి

- అల్ యూత్....చలో కొయ్యూర్
- కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆహ్వాన కరపత్రాలు ఆవిష్కరణ
- వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్

కాటారం, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
బారత రాజ్యాంగ నిర్మాత, బారత రత్న డా.బాబా సాహెబ్ అంబెడ్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అల్ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 (ఏఈడబ్ల్యుఎస్) జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న ఆదివారం మల్హార్ మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో రమాబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అల్ ఎంప్లాయిస్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడారు అల్ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో ఈ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. మెరుగైన సమాజ నిర్మాణం కృషి చేయాలనుకునేవారు,మహనీయుల అభిమానులు మంథని,కాటారం డివిజన్ల నుంచి ఉద్యోగులు, కార్మికులు,కర్షకులు,అంబేద్కర్ వాదులు,విద్యార్థులు, మేధావులు, కులమత,లింగ విబేధాలు లేకుండా సబండా వర్గాల ప్రజలు వందలాదిగా స్వచ్ఛందగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఉత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరికి సొసైటీలో ఉన్న వనరుల మేరకు మాత రమాబాయి జీవిత చరిత్ర గ్రంథాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు..ఈ

కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు యాదవ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేశారపు నరేశ్,ఇందారపు ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మ,బోడ బాపు,కత్తెరమల్ల శ్రీనివాస్, లింగమల్ల రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

డబ్బులకు అమ్ముడు పోయే చరిత్ర బీఆర్ఎస్ పార్టీది...

- అవిశ్వాసంలో ఓడిపోతామనే భయంతో టెక్నికల్ సాకుతో గెలిచారు...
- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంది.
- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్...

జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో కలిసిన కౌన్సిలర్లు 10లక్షలకు అమ్ముడుపోయారని అవాస్తవాలు శృష్టిస్తున్నారనీ అమ్ముడుపోయే చరిత్ర బి.ఆర్.ఎస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీది కాదని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టిలో చేరిన ప్రతీ కౌన్సిలర్ కు అండగా ఉంటూ ఆరు గ్యారంటిలను ప్రజల్లోకి తీసుకు వెళ్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పైన ఉన్న నమ్మకంతో జమ్మికుంట మున్సిపాలిటీ నుండి 13 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టిలో చేరారు.స్థానిక చైర్మెన్ అవినీతి పై కౌన్సిలర్ల విసుగెత్తి అవిశ్వాసం పెట్టారనీ ఆయన తెలిపారు.అవిశ్వాసం ఒడిపోతామనే భయంతో టెక్నికల్ సమస్యను సాకుగా చూపి గెలిచారన్నారు ప్రజా పాలన,ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు కొరకై స్థానిక ప్రజలకు చేరడం కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా కట్టుబడి ఉన్నామన్నారు.మొన్ననే నర్సింగ్ ఉద్యోగులకు అవకాశాలు ఇచ్చామని రాబోయే రోజుల్లో పోలీసు వ్యవస్థలో కూడా అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానం ప్రతి హామీని నెరవేరుస్తమన్నారు.పార్టీలో ప్రాధాన్యత అందరికీ ఉంటుందనీ ప్రజా పాలన నచ్చి కౌన్సిలర్లు,సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు.పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయని రానున్న ఎంపీ,సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల్లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అందరినీ కలుపుకొని పోయి పార్టీని ముందుకు తీసుకుపోతామని పేర్కొన్నారు. సమ్మక్క – సారలమ్మ జాతర వస్తుందనీ హుజురాబాద్ లో 11 నుండి 14 సమ్మక్క జాతరలు జరుగుతున్నాయన్నారు.దానికి సంభందించి చైర్మన్ ను ఎన్నుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారనీ తెలిపారు. రానున్న ఎంపీ ఎలక్షన్ లో హుజూరాబాద్ నుండి భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వము మారుతుందనీ సి.ఎం. మారుతారు అనే మాటలు అపండి మారుతారనే అనే అపోహ సృష్టిస్తున్నారు. అంతర్గత సమావేశాలు జరుపుతున్నారనీ తెలిపారు.బలుపు చూసుకొని విర్రవీగితే ఊరుకోరనీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారనీ పేర్కొన్నారు.బీజేపి, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను చూసి ప్రజలు విసిగి పోయారన్నారు. ఈ సమావేశంలో పిసిసి నెంబర్ పత్తి కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్ ఎర్రం సతీష్ రెడ్డి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి మొలుగురి సదయ్య సీనియర్ నాయకులు ముద్దమల్ల రవి ఎండి సలీం అయోధ్య గౌడ్ పాతకాల అనిల్ ప్రవీణ్ అశోక్ పట్టణంలోని వార్డు అధ్యక్షులులతో పాటు కాంగ్రెస్ పార్టీ చెందిన 13మంది జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థికసాయం

మల్యాల, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మల్యాల మండల కేంద్రానికి చెందిన తాటిపాముల ప్రియాంక అనే బాధితురాలికి నేస్తం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న నేస్తం హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులు బాధితురాలి కుటుంబ సభ్యులకు ఆదివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మ్యాదరి లవర్ కుమార్, మహమ్మద్ నాఫీసుద్దీన్ కొప్పుల అజయ్ బొట్ల శేఖర్ బండారి చందన్ కుమార్ తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు జర్సీల పంపిణీ

కరీంనగర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న యూత్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటున్న కొత్తపల్లి క్రికెట్ టీం సభ్యులందరికీ క్రికెట్ జెర్సీలను అందించిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి దివంగత నేత ఎమ్మెల్సీ మనువడు మేనేని రోహిత్ రావు .ఈ సందర్భంగా రోహిత్ రావు మాట్లాడుతూ, యువకులు క్రీడాల పట్ల మంచి ఆసక్తి చూపించాలని కోరారు. యువత క్రీడాలతో మంచి ఆరోగ్యం ధ్రుడత్వం మానసిక ఉల్లాసం కలిగి ఉంటారని, సోదరా భావము పెరుగుతుందని చెప్పారు.మాజీ ఏంపి ఏంఎస్ఆర్ మీద ఇలాంటి వాటిని ప్రొచ్చా ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమం కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయం లో నిర్వహించగా కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

డాక్టర్లే ప్రత్యక్ష దేవుళ్లు

- పేదవాడికి సైతం నాణ్యమైన సేవలను అందించండి
- హైవేలపై జరిగే ప్రమాదాల్లో క్షత గాత్రులకు తక్షణ వైద్యం అందించండి
- జూనియర్ డాక్టర్లకు సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్స్ సమగ్ర అవగాహన కల్పించడం భేష్
- తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ సదస్సులో బండి సంజయ్

కరీంనగర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
సమాజంలో ఏ రంగానికి లేని గౌరవం ఒక్క వైద్య వ్రుత్తికే ఉందని, అందుకే డాక్టర్లను ప్రత్యక్ష దేవుళ్లుగా భావిస్తూ వైద్యో నారాయణోహరి అని పిలుస్తుంటారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈరోజు కరీంనగర్ బైపాస్ సమీపంలోని వి కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ ఆర్థోపెడిక్ డాక్టర్ అసోసియేషన్ 9వ సదస్సుకు బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డాక్టర్ గురువారెడ్డి, బంగారు స్వామి సహా పలువురు డాక్టర్లు హాజరైన ఈ సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. ఏమన్నారంటే,తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ సర్జన్స్ 9వ సదస్సును కరీంనగర్ లో నిర్వహించు కోవడం ఆనందంగా ఉంది. మూడు రోజులుగా జరుగుతున్న ఈ సదస్సులో భాగంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. మాములుగా ఇట్లాంటి కాన్ఫరెన్స్ లు ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, కోల్ కత్తా వంటి మెట్రో నగరాల్లో పెడతారు. ఇంత గొప్ప కాన్ఫరెన్స్ ను నా పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్ లో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. నిత్యం బిజీబిజీగా ఉండే డాక్టర్లంతా వెయ్యి మందికి పైగా ఇక్కడ ఒకేచోట కలవడం కూడా మామూలు విషయం కాదు. ఢిల్లీ ఎయిమ్స్, ముంబయి, హైదరాబాద్, బెంగళూరు, కోల్ కత్తా వంటి నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేరుగాంచిన సర్జన్స్ ఇక్కడికి వచ్చి ఆర్థోపెడిక్ రంగంలో వస్తున్న మార్పులను, లేటెస్ట్ టెక్నాలజీని, కొత్త కొత్త సర్జరీ పద్ధతులను ప్రాక్టికల్ గా వివరిస్తూ జూనియర్ డాక్టర్లకు అనేక విషయాలపై అవగాహన కల్పిస్తుండటం గొప్ప విషయం. దీనిద్వారా పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిర్వహించే సర్జరీలపై కూడా మారుమూల ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగే అవకాశముంది.వాస్తవానికి ఇంటర్నెట్ వచ్చిన తరువాత సమాచారానికి కొదవలేదు. ఎంత సమాచారం ఉన్నా ఒక మనిషికి, మనిషికి మధ్య జరిగే చర్చల ద్వారా ఎక్కువ నాలెడ్జ్ వస్తుందన్నారు.

మెడికవర్ ఆసుపత్రి సేవలు అభినందనీయం

కరీంనగర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
కార్పొరేట్ సామాజిక బాధ్యతగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి చేస్తున్న ఉచిత వైద్య సేవలు అభినందనీయమని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ఆదివారం 52 వ డివిజన్ లో కార్పొరేటర్, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అఖిల్ ఫిరోస్ నేతృత్వంలో ముకరంపుర మదీనా మజీద్ సమీపంలోని కేకే హైస్కూల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు. సుమారు 300 మందికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలోని పేద ప్రజలు నివసించే అన్ని డివిజన్లో మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి బీపీ, షుగర్ పరీక్షలతోపాటు ఖరీదైన గుండె వైద్యానికి సంబంధించిన ఈసీజీ, 2డి ఇకో టెస్టులు, గుండె, జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ వైద్యుల కన్సల్టేషన్, ఉచిత మందులు ఇస్తూ వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వైద్య సేవలతో పాటు క్రమం తప్పకుండా హెల్త్టాక్లు ఏర్పాటు చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా సడెన్ హార్ట్ ఎటాక్ లతో ఎవరు చనిపోకూడదనే ఉద్దేశంతో సిపిఆర్ శిక్షణను రెగ్యులర్గా ఇస్తూ సుమారు పదివేల మందికి సిపిఆర్ పై అవగాహన కల్పించారని వెల్లడించారు. మెడికవర్ ఆసుపత్రి నిరుపేదల కోసం అందిస్తున్న వైద్య సేవలను అందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, డివిజన్ ప్రెసిడెంట్ అజీముల్లా ఖాన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ రామనాథం, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కార్తీక్, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిష్టా రావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యంగా చదివి ఉన్నతంగా ఎదగాలి

- జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్

జగిత్యాల, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
కృషి పట్టుదలతోనే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలో గల వాల్మీకి ఆవాస సేవా భారతి బాలల సంరక్షణ వసతి గృహాన్ని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకు ధనిక తేడా పేద తేడాలు ఉండవని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు రావాలని విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు ఏర్పరుచుకుంటే జీవితం సాఫీగా సాగుతుందని అన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే పట్టుదల, కృషితో పాటు కఠోర సాధన అవసరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డ్రైవర్ నాగన్న విద్యార్థులకు ఒక రోజుకు సరిపడా భోజనాన్ని కావలసిన రూ.3016 రూపాయలను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా వాల్మీకి ఆవాస సేవా భారతి నిర్వాహకులు మల్లేశంకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పి లు ప్రభాకర్ రావు భీమ్రావు డిఎస్పీ లు వెంకటస్వామి, రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

- చదువుతో పాటు సంస్కారం ముఖ్యం...
- పదో తరగతి విద్యార్థుల కు మోటివేషన్ క్లాసు.
- ప్రముఖ సైకాలజీస్ట్ రవికాంత్

జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే చదువు కష్టంగా కాకా ఇష్టంగా చదవాలని, విద్యతో పాటు సంస్కారం కూడా అవసరమని తల్లిదండ్రులను,గురువులను, పెద్దలను గౌరవించాలని అలాగే జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని ప్రముఖ సైకాలజీస్ట్ రవికాంత్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో స్థానిక పి.వి.ఆర్ గార్డెన్స్ లో జమ్మికుంట ట్రస్మా అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రవేట్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమానికి ప్రధాన వక్తగా ప్రముఖ సైకాలజీస్ట్ ప్రొఫెసర్ రవికాంత్ హాజరై విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై భయాన్ని వీడి ఏ విధంగా చదవాలో ప్రతి అంశాన్ని ప్రొజెక్టర్ ద్వారా చూపిస్తూ విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా వివరించి విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపారు.నిరుపేద కుటుంబాల నుండి ఉన్నత స్థాయిలో పేరుపొందిన ప్రముఖ గూగుల్, మైక్రో సాఫ్ట్ కంపనీ లలో ఉద్యోగులు సాధించిన ప్రముఖుల గురించి విద్యార్థుల వివరిస్తూ వారి లక్ష్యాలను పెంపొందిస్తూ ఉన్నత శిఖరాల వైపు వెళ్ళుటకు విద్యార్థులకు మోటివేషన్ చేసి ఉన్నతమైన మార్కులు సాధించడానికి విద్యార్థులకు వివిధ విజయం సాధించిన వ్యాపారవేత్తలని, క్రికెటర్లని, రాజకీయ నాయకుల జీవిత చరిత్రలు చూపిస్తూ పరీక్షల్లో మార్కులు రాకుంటే ఆత్మహత్యలు లాంటివి చేసుకోకుండా, జీవితంలో మార్కులతో సంబంధం లేకుండా ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా వెళ్లాలని విద్యార్థులకు మోటివేషన్ చేశారు.. అనంతరం ట్రస్మా రాష్ట్ర సలహాదారు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ పిల్లలు భారతీయ సంస్కృతిని సాంప్రదాయాలను అవలంబిస్తూ ఆధునిక జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు.. జమ్మికుంట ప్రైవేట్ పాఠశాలలు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పాఠశాలలకు దీటుగా గత 30 సంవత్సరాలుగా మార్కులలోనైనా, గ్రేడులలోనైనా గట్టి పోటీని ఇస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను రాష్ట్రస్థాయి ర్యాంకులను తీసుకొస్తూ విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎలాలేని సేవలు చేస్తున్నా యాజమాన్యాలకు అభినందించారు..కరీంనగర్ లోని రేసొనన్స్ జూనియర్ కాలేజి చైర్మన్ అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి తర్వాత ఎలాంటి విద్యా అవకాశాలు ఉన్నాయో ఏఏ విద్యను అభ్యసిస్తే ఎలాంటి అవకాశాలు పొంది జీవితాలను ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చునో విద్యార్థులకు మార్గదర్శనం చేశారు..ఈ జమ్మికుంట మండల ట్రస్మా అధ్యక్షులు డా. పుల్లూరి సంపత్ రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరేం సంజీవా రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూసిపట్ల తిరుపతి రెడ్డి, మండల విద్యాధికారి విడవు శ్రీనివాస్, జమ్మికుంట పాఠశాలల కరస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు, బెన్ని, రఘుపతి రెడ్డి, రమణా రెడ్డి, కృష్ణా రెడ్డి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట పట్టణ సీఐ బర్పటి రమేష్ బదిలీ

జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
జమ్మికుంట పట్టణ సీఐ బర్పటి రమేష్ బదిలీపై వెళ్లారు. సుమారు 9 నెలల క్రితం రమేష్ జమ్మికుంట పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించి జమ్మికుంటలో విధులు నిర్వహించారు. జమ్మికుంటకు వచ్చిన అతి తక్కువ సమయంలోనే బదిలీపై వెళ్లడం స్థానికంగా ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. సిఐ రమేష్ ను కరీంనగర్ సిపికి అటాచ్గా వెళ్ళినట్టు సమాచారం. ప్రస్తుతం జమ్మికుంట ఇన్చార్జి సిఐగా హుజురాబాద్ రూరల్ సీఐ సంతోష్ కుమార్ కు బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది.

దుబ్బ మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి వారిని ఆదివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావుతో పాటు అభినయ్ రావు, భోగం వెంకటేష్, జక్కే రవీందర్,కొలుగురి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి టీజేఎస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్కా కమలాకర్

మల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
తెలంగాణ జనసమితి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్కా కమలాకర్ శనివారం రాత్రి కాంగ్రెస్లో చేరారు. మెట్ పల్లి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంఛార్జి, పీసీసీ డెలిగేట్ సభ్యులు కమలాకర్ కు పార్టీ కండువ కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లను పక్కాగా అమలు చేసి దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిలుపనున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ని భారీ మెజారిటీతో గెలుపించేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎల్లాల జలపతి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మరిపెల్లి మల్లయ్య, కోటగిరి ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి

- నియోజకవర్గ ఇంచార్జి వోడితెల ప్రణవ్

జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
వీణవంక మండలం చల్లూర్ గ్రామ శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ లో టీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ఆదివారం రోజున హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈసందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వోడితెల ప్రణవ్ బాబు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీ హుజురాబాద్ నియోజకవర్గం నుండి అందించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన వారు పాతవారితో కలిసి పనిచేయాలని వారన్నారు నియోజకవర్గంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతామని అలాగే అభివృద్ధిలో నియోజకవర్గని గత ప్రభుత్వాల కంటే గొప్పగా చేసి చూపిస్తామని మండలంలో అవినీతికి తావు లేకుండా ప్రజా పరిపాలన ప్రజలకు అందిస్తామని కష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచిన సీనియర్ కార్యకర్తలను గుండెలకు హద్దుకుని వారిని గుర్తిస్తామని కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన చెల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ కాదాసీ రాజమల్లు , మధుసూదన్, మాజీ వార్డ్ మెంబర్లు నాయకులు చేరినారు నర్సిహులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అలుగువెల్లి కుమార్ రెడ్డి, రాచపల్లి కుమార్, సుధాకర్ రెడ్డి, లతో పాటు మాజీ వార్డ్ మెంబర్లు నాయకులు చేరినారు మల్లారెడ్డిపల్లి గ్రామం నుండి దూలం వెంకటేష్, దూలం శ్రీనివాస్, ముద్దసాని సమ్మయ్య చేగుంట శ్రీనివాస్ కొలిపాక పోతే లింగం. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, టిపిసిసి సభ్యులు కర్ర భగవాన్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, ఎంపీటీసీ జీడీ దేవేందర్ మాజీ సర్పంచులు మేకల ఎల్లారెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సతీష్, నాయకులు చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, జున్నుతుల మధుకర్ రెడ్డి, పెద్ది సంపత్ రెడ్డి, రాచపల్లి సంపత్, నిమ్మల సమ్మయ్య, గడ్డం కుమార్, సంధి సురేందర్ రెడ్డి, దూలం సమ్మయ్య, ఎండి ఎజాజ్ పాషా, పల్లెర్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మీరూ రాత్రిళ్లు నిద్రకు ముందు బ్రష్ చేయట్లేదా?

ఈ విషయం తెలుసుకోండి..

దంతాల సంరక్షణలో చాలా మంది తగిన జాగ్రత్తలు తీసుకోరు. ఫలితంగా అనేక నోటి సమస్యలకు గురవుతుంటారు. దంతాల సంరక్షణకు బ్రషింగ్ అనేది ముఖ్యం. అలాగే దంతాల పరిశుభ్రతకు కూడా ఇదే అత్యంత ఉత్తమ మార్గం.రోజూ పళ్లను శుభ్రంగా తోముకోవడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. చాలా మంది పళ్ళు తోముకోవడంతో తమ రోజును ప్రారంభిస్తారు. అయితే రాత్రి పడుకునే ముందు పళ్లు తోముకోవడం చేయరు. రోజు ప్రారంభంలో ఏ విధంగా అయితే పళ్లు తోముకుంటారో.. రోజు ముగింపులో కూడా పళ్లు తోముకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ విధంగా రోజుకు రెండుసార్లు దంతాలను బ్రష్ చేయాలని సూచిస్తున్నారు. నిద్ర లేవగానే ఒకసారి, నిద్రపోయే ముందు ఒకసారి. కానీ చాలామంది ఈ విషయంలో అశ్రద్ధ వహిస్తుంటారు.అమెరికన్ డెంటల్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం.. ఉదయం పళ్ళు తోముకోవడం ఎంత ముఖ్యమో రాత్రిపూట పళ్ళు తోముకోవడం కూడా అంతే ముఖ్యం. ఉదయం కంటే రాత్రిపూట పళ్ళు తోముకోవడం చాలా ముఖ్యమట. మనం రోజంతా

తినే ఆహారం, రాత్రిపూట నోటిలో రకరకాల బ్యాక్టీరియా పేరుకుపోయేలా చేస్తుంది. ఈ స్థితిలో పళ్లు తోమకుండా నిద్రపోతే ఆరోగ్యానికి మరింత హానికరం. దీంతో దంతక్షయం, చిగుళ్ల ఇన్‌ఫెక్షన్ సమస్యలు తలెత్తుతాయి. పళ్ళు కూడా చిన్న వయసులోనే రాలిపోతాయి. రాత్రిపూట పళ్లు తోమకుండా నిద్రపోతే ఎలాంటి సమస్యలు వస్తాయో ఇక్కడ తెలుసుకుందాం..రాత్రి పళ్లు తోముకోకుండా నిద్రపోతే నోటిలో బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఈ బ్యాక్టీరియా దంత క్షయాన్ని పెంచుతుంది. ఇది జీర్ణ సమస్యలను కూడా పెంచుతుంది.దంతాల మధ్య ఇరుక్కున్న ఆహారం నుంచి బాక్టీరియా యాసిడ్ విడుదల చేస్తుంది. ఈ యాసిడ్ పంటి ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. ఇా రోజూ జరిగితే దంతాలు, చిగుళ్లకు సంబంధించిన రకరకాల సమస్యలు తలెత్తుతాయి.రాత్రిపూట పళ్ళు తోముకోకపోతే ఫలకం పేరుకుపోతుంది. మరుసటి రోజు ఉదయం పళ్ళు తోముకున్నా ఈ ఫలకం పూర్తిగా తొలగిపోదు. ఈ ఫలకం నోటి దుర్వాసనకు కారణమవుతుంది.నోటిలోని ఎర్రటి గ్రంథులు పగటిపూట కంటే రాత్రిపూట తక్కువ లాలాజలాన్ని ఉత్పత్తి చేస్తాయి. లాలాజలం నోటిలోని బ్యాక్టీరియాను కడగడానికి సహాయపడుతుంది. కానీ రాత్రిపూట అలా జరగదు. పళ్ళు తోముకోవడం వల్ల బ్యాక్టీరియా పేరుకుపోతుంది. లాలాజలం సరిగా పనిచేయదు. ఇది దంతాలు, చిగుళ్ల సమస్యలను పెంచుతుంది. కాబట్టి రాత్రి భోజనం చేసిన తర్వాత పళ్లు తోముకోవడం చాలా అవసరం.

లవంగం టీ లాభాలు తెలిస్తే, అస్సలు వదిలి పెట్టరు..

ప్రతీ ఒక్కరి వంటింట్లో కచ్చితంగా ఉండే సుగంధ ద్రవ్యాల్లో లవంగం ఒకటి. వంటకానికి రుచిని మాత్రమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేయడం లవంగం కీలక పాత్ర పోషిస్తుంది.అందుకే ప్రతీ వంటకంలో తప్పకుండా లవంగాలను ఉపయోగిస్తుంటాం. ఇందులో ఎన్నో ఔషధ గుణాలు శరీరానికి మేలు చేస్తాయి. రోగనిరోధక శక్తి పెంచడంలో, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో లవంగం కీలక పాత్ర పోషిస్తుంది. ఇక లవంగాన్ని ప్రతీ రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా లవంగంను టీ చేసుకొని తాగడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని చెబుతున్నారు. ఇంతకీ లవంగం టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..లి మనలో చాలా మంది శరీరంలో అధిక ఉష్ణోగ్రతతో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారికి లవంగం టీ ఎంతగానో ఉపయోగపడుతుంది. వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా శరీరంలోని ఉష్ణోగ్రతలు పెరగడం, తగ్గడం జరుగుతుంది. ఈ సమస్యకు లవంగాల టీతో చెక్ పెట్టొచ్చు. ప్రతీ రోజూ ఉదయం లవంగాలతో చేసిన టీని తాగితే ఎంతో మేలు జరుగుతుంది.లి చలికాలంలో చాలా మంది

దగ్గు సమస్యతో బాధపడుతుంటారు. విపరీతమైన దగ్గు కారణంగా ఊపిరితిత్తుల సమస్యల బారిన పడుతుంటారు. కాబట్టి ఈ సమస్య నుంచి ఉపశమనం లభించడానికి లవంగాలతో చేసిన టీని తీసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు దగ్గు నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలో కఫాన్ని తొలగించేందుకు కూడా ఉపయోగపడుతాయి. ఇక లవంగాల టీని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగువుతుంది. మరీ ముఖ్యంగా చలికాలంలో మనలో చాలా మంది జీర్ణక్రియ సంబంధిత సమస్యలతో బాధపడుతుంటారు. జీర్ణక్రియ మందగిస్తుంది, దీంతో మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు వెంటాడుతాయి. అయితే ఈ సమస్య నుంచి ఉపశమనం లభించాలంటే లవంగాలతో చేసిన టీని తీసుకుంటే మంచి ఫలితం లభిస్తుంది.

మీరు అజీర్ణ సమస్యతో బాధపడుతున్నారా?

ఆధునిక జీవన శైలికి అలవాటు పడిన వారిలో రకరకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయి . అజీర్ణం అనేది చాలా మందిని వేధించే సమస్య. ఈ సమస్య ఉన్నప్పుడు, తిన్న ఆహారం జీర్ణం కాకపోవడం, వికారం, గుండెల్లో మంట, వాంతులు వంటి ఇతర లక్షణాలు కనిపిస్తాయి.ఈ సమయంలో ఏమీ అక్కర్లేదని అనిపించడం సహజం. ఇలాంటప్పుడు ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం మంచిది. ఇంట్లో ఉండే వస్తువులతో అజీర్తి సమస్యను అధిగమించవచ్చు .అజీర్ణం కోసం ఇంటి నివారణలు:మజ్జిగలో ఉప్పు కలిపి రోజూ తాగితే అజీర్తి సమస్య కూడా తీరుతుంది.భోజనం తర్వాత అల్లం నమలడం వల్ల కూడా అజీర్ణం నయమవుతుంది.భోజనం తర్వాత అరటిపండు తినడం వల్ల అజీర్తి సమస్యను దూరం చేసుకోవచ్చు.ఎండుమిర్చి, వెల్లుల్లిని కొద్ది మొత్తంలో కలిపి వేయించి భోజనంలో తీసుకుంటే జీర్ణశక్తి కూడా మెరుగై అజీర్తి సమస్య దరిచేరదు.భోజనానికి ముందు కొన్ని జీలకర్రను నోటిలో వేసుకుని నమిలితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది.నిమ్మరసాన్ని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి రోజుకు మూడుసార్లు

సేవిస్తే అజీర్తి తగ్గుతుంది.నిమ్మరసం తాగడం వల్ల అజీర్ణం వల్ల వచ్చే పులుపు నుంచి ఉపశమనం లభిస్తుంది.రోజూ యాపిల్ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.పసుపు పొడిని వంటలో కలపడం వల్ల కూడా అజీర్ణం తగ్గుతుంది.భోజనం తర్వాత ఏలకులను బాగా నమిలితే అజీర్తి సమస్య దూరమవుతుంది.పుదీనా ఆకులను రోజూ నమలడం వల్ల ఆహారం జీర్ణమై అజీర్తి సమస్య దరిచేరదు.తులసి రసాన్ని రోజూ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.అజీర్తి సమస్య ఉన్నప్పుడు లవంగాలను కషాయం చేసి తాగితే మంచిది.భోజనం చేసిన తర్వాత పొట్టు తీసిన ఖర్జూరాన్ని తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది.

కీళ్ల నొప్పులు ఉన్నవారు ఈ అలవాట్లను తగ్గించుకోవాల్సిందే!

చాలా మంది కీళ్ల నొప్పులు సమస్యతో బాధ పడుతున్నారు. అందులోనూ చలి కాలంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వయస్సు మళ్లిన వారిలో కీళ్ల నొప్పులతో పాటు మోకాళ్ల నొప్పులు, నడుమునొప్పులు కూడా వస్తాయి.వాతావరణంలో పరిస్థితుల మార్పుల వల్ల కూడా ఇలాంటి నొప్పులు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కీళ్ల నొప్పులు ఉన్నవారు తప్పకుండా కొన్ని రకాల జాగ్రత్తలు పాటించాలి. ప్రస్తుతం యువతకు కూడా ఇలాంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కీళ్ల నొప్పుల బారిన పడకుండా ఉండాలంటే.. తప్పకుండా కొన్నింటికి దూరంగా ఉండాలి.

ఒత్తిడి తగ్గించుకోవాలి:

కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు రావడానికి ప్రధాన కారణం ఒత్తిడి అని నిపుణులు అంటున్నారు. కాబట్టి ఈ నొప్పులతో బాధ పడేవారు ఖచ్చితంగా ఒత్తిడి, ఆందోళన వంటి వాటికి దూరంగా ఉండాలి. వీలైనంతగా ప్రశాంతంగా ఉండేందుకు ట్రై చేయండాలి. కీళ్ల నొప్పులతో బాధ పడేవారు మెడిటేషన్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ఒత్తిడి కూడా తగ్గుతుంది.

నిద్ర చాలా ముఖ్యం:

ప్రస్తుతం చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధ పడుతున్నారు. రాత్రి పూట తగిన మోతాదులో నిద్ర పోవడం చాలా మంచిదని నిపుణులు అంటున్నారు. ఐదు లేదా ఆరు గంటలు నిద్ర పోయే వారిలో ఖచ్చితంగా కీళ్ల నొప్పులు వస్తాయని అంటున్నారు. అలాగే కొంత మంది కంటిన్యూగా పని చేస్తూ ఉంటారు. కాబట్టి వీలైనంత వరకూ రెస్ట్ తీసుకోవడం ఉత్తమం. సాధ్యమైనంత వరకు కూర్చుని పని చేయాలి.

ఈ ఆహారాలకు దూరంగా ఉండాలి:

శీతాకాలంలోనే కాకుండా సాధారణంగా కీళ్ల నొప్పుల సమస్యతో బాధ పడేవారు.. కొన్ని రకాల ఆహారాలకు ఖచ్చితంగా దూరంగా ఉండాలి. లేదంటే మరింతగా ఈ ఆహారాలు కీళ్లపై ప్రభావం చూపిస్తాయి. కీళ్ల నొప్పులు ఉన్నవారు బఠానీలు, బంగాళదుంప, టమాటాలు, తేనె ఉన్నఆహారాలను తీసుకోక పోవడం చాలా మంచిది. అంతే కాకుండా శీతా కాలంలో కీళ్ల నొప్పులతో బాధ పడేవారు కూడా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

ముఖేష్ అంబానీ మరో కీలక ఒప్పందం

మీడియా పరిశ్రమలో ఇది అతిపెద్ద విలీనం

ముఖేష్ అంబానీ భారతీయ మీడియా పరిశ్రమలో రికార్డ్ సృష్టించబోతున్నారు. అంబానీ దేశంలో రెండు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లతో పాటు 100కి పైగా ఛానెల్‌లను కలిగి ఉండనున్నారు.విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీని ముఖేష్ అంబానీ విలీనం చేయడం దాదాపు ఖాయమని భావిస్తున్నారు. ప్రస్తుతం ఇరు సంస్థల మధ్య చర్చలు చివరి దశకు చేరుకున్నాయి. స్టార్ ఇండియా, వయాకామ్ 18 విలీనం తర్వాత 100 కంటే ఎక్కువ టీవీ ఛానెల్‌లు, రెండు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను కలిగి ఉంటుంది.

ఎవరి వాటా ఎంత?

ఒప్పందం తర్వాత, స్టార్-వయాకామ్‌లో రిలయన్స్ వాటా 2018లో 51 శాతానికి పెరుగుతుంది. మరోవైపు, డిస్నీలో ఈ షేర్ 40 శాతానికి చేరుకుంటుంది. ఉదయ్ శంకర్, జేమ్స్ మర్డోక్‌ల బోధి త్రీ సిస్టమ్స్ 7-9 శాతం వాటాను సొంతం చేసుకోనున్నాయి. విలీనం తర్వాత ఈ యూనిట్‌లో ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. అందువల్ల, కొత్త కంపెనీకి అనుబంధ సంస్థలను తయారు చేయడంలో ఎటువంటి సమస్య ఉండదు. మార్చి 31, 2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో స్టార్, వయాకామ్18 రూ. 25,000 కోట్ల ఆదాయాన్ని సేకరించాయి.ఈ కొత్త కంపెనీకి టీవీ, డిజిటల్ రైట్స్ మాత్రమే ఉండవు. ఇండియన్ సూపర్ లీగ్, ప్రొ కబడ్డీ లీగ్‌లకు కూడా హక్కు



ఉంటుంది. సంబంధిత అధికారుల ప్రకారం.. క్రికెట్ ప్రసార హక్కుల నష్టం, డిస్నీ, హాట్‌స్టార్ కస్టమర్ల క్షీణతను పరిగణనలోకి తీసుకుని రిలయన్స్ స్టార్ ఇండియా విలువ %వి%4 బిలియన్లకు సెట్ చేయవచ్చు. అందుకే వీరిద్దరి కొత్త కంపెనీ వాల్యుయేషన్ 8 బిలియన్ డాలర్లు అవుతుంది.రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు శుక్రవారం ర్యాలీని చూశాయి. ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ షేరు 3 శాతం పెరిగింది. మార్కెట్ ముగింపు తర్వాత కంపెనీ షేర్లు 2.18 శాతం లేదా రూ.62.05 పెరిగి రూ.2914.75 వద్ద ముగిశాయి. కంపెనీ షేరు ఆల్ టైమ్ హై రూ.2,949.90కి చేరుకుంది. సోమవారం కంపెనీ షేరు రూ.3000 మార్కును దాటే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అందువల్ల కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.20 లక్షల కోట్లుగా ఉంటుంది. ఈ డీల్‌తో రిలయన్స్ గ్రూప్ చాలా లాభపడనుంది. ఇన్వెస్టర్లు కూడా లాభపడతారు.

ఇందన యాతనలకు ఇథనాల్‌తో చెక్..

ప్రస్తుత రోజుల్లో పెట్రోల్ ధరలు సామాన్యుడిని బెంబేలెత్తిస్తున్నాయి. ముఖ్యంగా వాహన నిర్వహణ భారాన్ని పెట్రోల్ ధరలు ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వాలను కూడా ఈ ధరలు భయపెడుతున్నాయి.ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితుల్లో క్రూడ్ ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. అంతేకాకుండా పెట్రోల్ కార్లతో వెలువడే కాలుష్యం వల్ల అనేక పర్యావరణ సమస్యలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్ రహిత ఇందనంతో నడిచే వాహనాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా ఇథనాల్ సాయంతో నడిచే వాహనాలపై దృష్టి పెట్టాలని కార్ల తయారీ కంపెనీలు చాలా సార్లు కేంద్ర ప్రభుత్వం కొన్ని సూచనలు చేసింది. ఈ నేపథ్యంలో కొన్ని కంపెనీలు ఆ దిశగా చర్యలు ముమ్మరం చేశాయి. తాజాగా ప్రముఖ కార్ల తయారీ కంపెనీ అయిన టయోటా ఇథనాల్‌తో నడిచే కార్లను రిలీజ్ చేసింది. ప్రస్తుతం నిర్వహిస్తున్న భారత్ మొబిలిటీ ఎక్స్‌పో ఈ కార్లను పరిచయం చేసింది. కాబట్టి ఈ కార్ల ఫీచర్లతో పాటు ఇథనాల్ కార్ల వల్ల కలిగే మేలును ఓ సారి తెలుసుకుందాం.భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో టయోటా తన ఫ్లెక్స్ ఫ్యూయల్ ఇన్నోవా హైక్రాస్‌ను ప్రదర్శించింది. ఇది దాని హైబ్రిడ్ ఇన్నోవా హైక్రాస్ అధిక ఇథనాల్ మిశ్రమంతో నడిచేలా సవరించారు. ఈ ఫ్లెక్స్ ఫ్యూయెల్ పవర్‌ట్రెయిన్ అదే 2.0 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను ఎలక్ట్రిక్ మోటారుతో పని చేస్తుంది. అయితే ఈ

కారు 20 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఇథనాల్ మిశ్రమంతో నడుస్తుంది. స్టాండర్డ్ ఇన్నోవా హైక్రాస్‌తో పోల్చితే ఈ కారు ఇప్పటికే 60 శాతం విద్యుత్‌తో నడవడం వల్ల తక్కువ ఉద్గారాలను రిలీజ్ చేస్తుంది. ఈ కారు హైక్రాస్ ప్రత్యేక ఈవీ మోడ్‌ను కలిగి ఉంది. అయితే ఫ్లెక్స్ ఇంధన ఇంజిన్ మరింత తక్కువ ఉద్గారాలను రిలీజ్ చేస్తుంది.ఇథనాల్ మిళిత ఇంధనంతో పనిచేయడం వల్ల వివిధ భాగాలతో సహా ఈ ఇంధనంతో నడపగలిగేలా ఈ ఇంజిన్‌లో చాలా మార్పులు చేశారు. కారుకు సంబంధించిన ఫ్యూయల్ పంప్, ఎగ్జాస్ట్, ఇతర ప్రాంతాల్లో మార్పులు కనిపిస్తున్నాయి. ఈ కారు లుక్స్ పరంగా ఎలాంటి మార్పులు లేకపోయినా ఇంజిన్‌లో మాత్రం గణనీయమైన మార్పులు ఉన్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.ఎక్స్‌పోలో టయోటా ఇతర కార్లుటయోటా కార్లల్లో హైడ్రోజన్‌తో నడిచే మిరాయ్ హైడ్రోజన్‌ను కూడా ప్రదర్శనలో ఉంచారు. ప్రపంచవ్యాప్తంగా హైడ్రోజన్‌తో నడిచే కొన్ని కార్లలో ఇది ఒకటి. మిరాయ్ ఒక రాడికల్ డిజైన్‌తోతో లేటెస్ట్ ఎడిషన్‌లో చాలా ప్రాక్టికాలిటీతో ఫీచర్లు ఉన్నాయి. అలాగే టయోటా హైరైడర్ సీఎన్‌జీ కూడా ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా ఉంది.

క్షణాల్లో ఎల్ఐసీ పాలసీ స్టేటస్ చెకింగ్..

ఎల్ఐసీ ఈ సర్వీసెస్‌తోనే సాధ్యం

జీవిత బీమాతో కలిగే ప్రయోజనాలపై ఇటీవల కాలంలో అందరూ తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గతంతో పోలిస్తే అధికంగా జీవిత బీమా పాలసీలు తీసుకుంటున్నారు. చాలా మంది జీవిత బీమా పాలసీలో ఎల్ఐసీలోనే తీసుకుంటారు.అయితే పాలసీను తీసుకోవడం ఎంత ముఖ్యమో? ఎప్పటికప్పుడు పాలసీ స్టేటస్‌ను తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఈ నేపథ్యంలో ఎల్ఐసీ బీమా పాలసీలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి కొన్ని నిర్దిష్ట విధానాలను అందుబాటులో ఉంచింది. ముఖ్యంగా ఎల్ఐసీ ఈ-సర్వీసెస్‌లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ఎప్పటికప్పుడు మీ ఎల్ఐసీ పాలసీ స్టేటస్‌ను తెలుసుకోవచ్చు. చాలా మంది ఈ విషయంపై అలసత్వం వహించడం వల్ల జరిమానాలు చెల్లించాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఒకప్పుడు ఎల్ఐసీ బ్రాంచ్ లొకేషన్‌లలో వ్యక్తిగతంగా మాత్రమే అందించబడిన ఈ ఈ-సేవలు ఇప్పుడు అనేక ఫీచర్లకు యాక్సెస్‌ను అందిస్తాయి. బ్రాంచ్ కార్యాలయానికి వెళ్లకుండానే మీ ఎల్ఐసీ పాలసీ సమాచారంతో పాటు స్థితిని ఎలా తెలుసుకోవాలో? ఓ సారి చూద్దాం.ఎల్ఐసీ పాలసీ స్టేటస్ ధ్రువీకరణ ఇలాలైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లాలి.హోమ్‌పేజీలో "కస్టమర్ సర్వీసెస్" ట్యాబ్‌పై క్లిక్ చేయాలి."కస్టమర్ సర్వీసెస్" ట్యాబ్ కింద పాలసీ స్టేటస్‌ను ఎంచుకోవాలి.యూజర్ నేమ్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి లాగిన్ అవ్వాలి.లాగిన్ అయిన తర్వాత మీ పాలసీ వివరాలు, ప్రస్తుత స్థితిని వీక్షించాలి. మీకు ఎక్కువ పాలసీలు ఉంటే మీరు ఎల్ఐసీకు చెందిన ఈ-సర్వీసెస్ టూల్స్ విభాగంలో 'ఎన్‌రోల్ పాలసీ' ఎంపికను ఉపయోగించి వాటిని జోడించవచ్చు.పాలసీ నంబర్‌పై క్లిక్ చేయడం ద్వారా మీ ఎల్ఐసీ పాలసీ స్థితి వివరాలను తనిఖీ చేయవచ్చు. పాలసీ పేరు, టర్మ్, టేబుల్ నంబర్, తదుపరి ప్రీమియం గడువు తేదీ, హామీ మొత్తం వంటి పాలసీ వివరాలు ప్రదర్శితమవుతాయి.కొత్త యూజర్లు తనఖీ చేయడం ఇలాఎల్ఐసీ హోమ్ పేజీలో ఈ-సర్వీసెస్ కోసం నమోదు చేసుకోవాలి.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను పూరించి, ఎల్ఐసీ లాగిన్ ఆధారాలను సృష్టించుకోవాలి.అందించిన ఈ-మెయిల్ లింక్ ద్వారా నమోదును నిర్ధారించాలి.పాలసీ నంబర్, పుట్టిన తేదీ, ప్రీమియం మొత్తం మొదలైన వివరాలను నమోదు చేసి, సమర్పించు క్లిక్ చేయడం ద్వారా మీ పాలసీని నమోదు చేయవచ్చు.రిజిస్ట్రేషన్‌కు ఇవి మస్ట్‌మీ పేరు మీద చెల్లుబాటు అయ్యే ఎల్ఐసీ ఉండాలి.సేవా పన్ను లేకుండా వాయిదాల ప్రీమియంలు చెల్లించి ఉండాలిపుట్టిన తేదీ, నెల, సంవత్సరం వంటి వివరాలను ఉంచుకోవాలి.హెచ్చరికల కోసం చెల్లుబాటు అయ్యే మొబైల్ నంబర్‌తో పాటు ఈ-మెయిల్ఎల్ఐసీ పాలసీ నమోదురిజిస్ట్రేషన్‌ను సమర్పించిన తర్వాత ఆన్‌లైన్ ఎల్ఐసీ పాలసీ నమోదు ఫారమ్‌ను పొందడానికి "అవును" క్లిక్ చేయాలి.ప్రతి పాలసీకి అవసరమైన వివరాలను నమోదు చేయండి.నమోదు సమయంలో లేదా తర్వాత లాగిన్ చేయడం ద్వారా ప్రింటవుట్ తీసుకోండి.ఫారమ్‌పై సంతకం చేసి, రసీదు కోసం పేర్కొన్న సమీప ఎల్ఐసీ బ్రాంచ్‌కి సమర్పించాలి.గుర్తుంచుకోవాల్సిన వివరాలుఅవసరమైన తనిఖీల తర్వాత పాలసీల ధ్రువీకరణ పూర్తవుతుంది.నిర్దిష్ట కార్యాచరణలకు అధీకృత యాక్సెస్ కోసం నమోదు అవసరం.పాలసీలు వార్షిక ప్రీమియం చెల్లింపులపై ఆధారపడి ఉంటాయి కానీ కొంచెం అదనపు ఛార్జీతో నెలవారీ, త్రైమాసికం లేదా సగం వార్షికంగా చేయవచ్చు.

షాపుల్లో క్రెడిట్ కార్డ్‌పై 2 శాతం ఎక్కువ కట్ చేస్తున్నారా?

ఆ ఛార్జ్ ఎందుకో తెలుసా?

దేశంలో క్రెడిట్ కార్డ్ వినియోగదారుల సంఖ్య నిరంతరం పెరుగుతోంది. కానీ మనలో చాలా మందికి క్రెడిట్ కార్డులు సరిగ్గా ఉపయోగించని పక్షంలో అవి మీ జేబుపై ప్రభావం చూపుతాయని మర్చిపోకండి.క్రెడిట్ కార్డ్‌తో లింక్ అయిన అనేక ఛార్జీలు ఉన్నాయి. వాటిలో చాలా వరకు ప్రత్యక్ష ఛార్జీలు అయితే, స్వైప్ ఛార్జీలు వంటివి పరోక్షంగా కస్టమర్ నుండి తీసుకుంటారు. స్వైప్ ఛార్జీలు అంటే ఏమిటి.. ఈ డౌట్ చాలామందికి వస్తుంది. రెస్టారెంట్‌లో బిల్లును చెల్లించినప్పుడు లేదా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసినప్పుడు, స్వైప్ ఛార్జ్ విధిస్తారు. దీనినే ఇంటర్‌చేంజ్ ఫీజు అని కూడా అంటారు. ఈ ఛార్జీలు సాధారణంగా కార్డ్ నెట్‌వర్క్ ద్వారా నిర్ణయిస్తారు. ఇవి క్రెడిట్ కార్డ్ చెల్లింపు వ్యవస్థలో కీలకమైన భాగంగా ఉంటాయి.లావాదేవీ ప్రాసెసింగ్, మోసాల నివారణ చెల్లింపు, మౌలిక సదుపాయాల నిర్వహణ వంటి అనేక ఇతర కార్యాచరణ ఫీజులను కు కూడా ఈ ఛార్జీ వర్తిస్తుంది. ఇవి వ్యాపారులు, బ్యాంకులు, కస్టమర్ల మధ్య ఆర్థిక లావాదేవీలను సులభతరం చేస్తాయి.

స్వైప్ ఛార్జీలు ఎలా విధిస్తారో చూద్దాం.

మీరు మీ క్రెడిట్ కార్డ్‌ని ఏదైనా లేదా పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్‌లో స్వైప్ చేసినప్పుడు,

వ్యాపారి టెర్మినల్ మీ కార్డ్ వివరాలను చదివి, చెల్లింపు గేట్‌వే ప్రాసెసర్ ద్వారా క్రెడిట్ కార్డ్ నెట్‌వర్క్‌కు ఫార్వార్డ్ చేస్తుంది. కార్డును జారీ చేసిన బ్యాంక్ లావాదేవీని ధృవీకరిస్తుంది. తర్వాత, దానిని నెట్‌వర్క్ ద్వారా అంగీకరిస్తుంది లేదా రిజెక్ట్ చేస్తుంది.వివిధ కార్డ్‌లకు ఈ ఛార్జీ మారుతూ ఉంటుంది. కానీ సాధారణంగా, కార్డ్ లావాదేవీపై, ఆ లావాదేవీ విలువలో దాదాపు 2% స్వైప్ ఛార్జీ ఉంటుంది. మరోవైపు, లావాదేవీ విలువలో 2.5 3% వరకు స్వైప్ ఛార్జీ ఉంటుంది. సాధారణంగా క్రెడిట్ కార్డ్ స్వైప్ ఛార్జీలను వ్యాపారి చెల్లిస్తారు. కానీ ముందు చెప్పినట్టుగా.. ఇది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కస్టమర్‌పై కూడా ప్రభావం చూపుతుంది. చాలా మంది వ్యాపారులు ఉత్పత్తులు, సేవల ధరలను పెంచుతారు. దీని అర్థం కస్టమర్ జేబులో నుండి ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందుకే స్వైప్ ఛార్జీలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడం ముఖ్యం.ముందుగా, స్వైప్ ఛార్జీల గురించి మీకు తెలిస్తే, మీరు సరైన నిర్ణయం తీసుకోవచ్చు. వ్యాపారి మీ నుండి స్వైప్ ఛార్జీలు తీసుకుంటున్నందు వల్ల, మీరు నగదు లేదా క్రెడిట్ కార్డ్ ద్వారా చెల్లింపులు చేయాలా వద్దా అన్నది నిర్ణయించుకోగలరు. ఉత్పత్తి మొత్తం విలువపై స్వైప్ ఛార్జీల ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడు మీకు అర్థమై ఉంటుంది. మీరు ఉత్పత్తులు, సేవల కోసం మెరుగైన ప్రణాళిక, బడ్జెట్‌ను కూడా కలిగి ఉంటారు. మీరు కార్డ్ అందించే రివార్డ్‌లు, ప్రయోజనాలతో పాటు విధించిన స్వైప్ ఛార్జీలను కూడా కంపేర్ చేయవచ్చు. రివార్డ్‌లు.. స్వైప్ ఛార్జీల కంటే ఎక్కువగా ఉంటేనే, కార్డ్‌ని యూజ్ చేయడం కరెక్ట్. లేకపోతే, మీరు మరో పేమెంట్ మెథడ్ కోసం వెదకాలి. అందుకే క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించే ముందు క్రెడిట్ కార్డ్ స్వైప్ ఛార్జీల గురించి అన్నింటినీ తనిఖీ చేయాలని గుర్తుంచుకోండి. ఎందుకంటే ఇది మీ పాకెట్‌లను నేరుగా ప్రభావితం చేస్తుంది.

వాస్తు జ్యోతిష్య అవార్డు అందుకున్న వీరాచారి

సుల్తానాబాద్, ఫిబ్రవరి 04 (నినాదం న్యూస్):
జ్యోతిష్య వాస్తు రంగములో విశిష్టమైన కృషి చే సినందుకు గాను వాస్తు జ్యోతిష్య అవార్డును బ్ర హ్మశ్రీ చిలుమోజు వీరనారాయణచార్యులు అం దుకున్నారు. ఈ మేరకు స్వామి వివేకానంద నే తాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు 2024 సందర్భంగా యువ చైతన్య వెల్ఫేర్ సొ సైటీ విశ్వకర్మ సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ, చిలుమోజు వీరనారాయణ చా ర్యులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు రంగములో వి శిష్టమైన కృషి చేసినందుకు గాను తెలుగు వెలు గు స్ఫూర్తి జ్యోతిష్య రత్న జాతీయ పురస్కారం తో నంది అవార్డు నిర్వహణ కమిటీ చైర్మన్ బ్ర హ్మశ్రీ,వలబోజు,మోహన్ రావు, కోఆర్డినేటర్ బ్ర హ్మశ్రీ పోలోజు,రాజ్ కుమార్చార్యులు ఆదివారం జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం సందర్భం గా టీఎన్జి ఓ భవన్ లో జరిగిన ఉత్సవాల ము గింపు కార్యక్రమములో అధ్యక్షులు శాంతి కృష్ణ సేవా సమితి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్యులు విశ్వ క ర్మ సేవా ఫౌండేషన్ చైర్మన్ బ్రహ్మశ్రీ డాక్టర్ వల బోజు,మోహన్ రావు,తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు,రాజ్ కుమార్, యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షు లు జొన్న గోని, యాదగిరి గౌడ్ విశ్వకర్మ గాయత్రి నాట్య కళా వేదిక అధ్యక్షురాలు శ్రీమతి వేము లవాడ రాధిక చేతులమీదు గాజాతీయ పుర స్కారాల మహోత్సవం నంది అవార్డు గ్రహీత బ్ర హ్మశ్రీ చిలుమోజు వీరనారాయణచార్యులుకి అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా అవార్డు అంద జేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

జగిత్యాల జిల్లా అడ్వైజర్ కమిటీ సభ్యుడిగా అన్వేష్

సుల్తానాబాద్, ఫిబ్రవరి 04 (నినాదం న్యూస్):

సుల్తానాబాద్ మండలం ?రెబ్బల్ దేవ్ పల్లి గ్రా మానికి చెందిన ఏబీవీపీ ఊషణ అన్వేష్ యాద వ్ ని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబ డే నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జగిత్యాల జి ల్లా అడ్వైజర్ కమిటీ సభ్యునిగానియమించారు .ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ యువ జన సంఘాలకు నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమాల్ని తె లియజేసి యువజన సంఘాలు పాల్గొనేలా చే సి,సంఘాలని బలోపేతం చేయడానికి కృషి చే శానని అన్నారు.అలాగే వివిధ గ్రామాలలో యు వజన సంఘాలు సమాజ సేవ కార్యక్రమాలు చే యడానికి అవగాహన సదస్సులు నిర్వహించా నని తెలిపారు.తన నియమకానికి సహకరించి న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీ ప్ కుమార్కిబిజెపి పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ కి నియోజకవర్గ బిజెపి సీనియర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

బలవీర హనుమాన్ ఆలయంలో వైభవంగా సుందరకాండ పారాయణం

మంథని ఫిబ్రవరి 4(నినాదం న్యూస్):

మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేటలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయంలో గత మూడు రోజులుగా వైభవంగా కొనసాగిన సుందరకాండ పారాయణం ఆదివారం ముగిసింది. సుందరకాండ పారాయణంతో పాటు మన్యూసూక్త జపము, అష్టోత్తర శత కలశ కార్యక్రమాలను వేదక్తంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం శ్రీగణపతి పూజ స్వస్తి పుణ్యాహ వచనము, మాతృక అఖండ దీపారాధన, రిత్విక్ వరణము,దేవతా స్థాపనము, పారాయణ జపము, అగ్నిస్థాపనము, హారతి, మంత్రపుష్పం కార్యక్రమములు నిర్వహించారు. శనివారం ఉదయం సాయంత్రం వరకు జపము పారాయణము, హవనము, కలశస్థాపనము, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు దేవతా పూజ, మూలమంత్ర హవనము, పూర్ణాహుతి తోపాటు మహా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితులు నల్లగొండ మధన గోపాల్ శర్మ, దుద్దిళ్ల మారుతి శర్మల ఆధ్వర్యంలో వొజ్జల గణేష్, మార్వాక ప్రశాంత్ శర్మ దుద్దిళ్ల సంతోష్ శర్మ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీబలవీర హనుమాన్ స్వామిని సుందరంగా అలంకరించగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

మంథని వాసికి సేవారత్న అవార్డు

మంథని ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు ప్రకటించిన సేవ రత్న అవార్డు మంథని వాసికి దక్కింది. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో మంథని మండలం మల్లారం గ్రామానికి చెందిన యువకుడు పొట్ల శ్రీకాంత్ కు సేవరత్న అవార్డు దక్కింది. జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థవారు ప్రతిఏటా వివిధ రంగంలో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి పురస్కారాలు అందజేస్తరని మంచిర్యాల జిల్లా చాప్టర్ అధ్యక్షులు ఆర్మూర్ల రాజు తెలిపారు. సేవ రత్న అవార్డు గెలుచుకున్న శ్రీకాంత్ ను పలువురు అభినందించారు.

మంథని మున్సిపల్ పరిధిలో కుక్కల దాడిలో గొర్రె మేక పిల్లల మృతి

మంథని ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):
మంథని పట్టణ సమీపంలోని బోయిన్ పేటలో ఆదివారం సాయంత్రం కుక్కల దాడిలో గొర్రె మేక పిల్లల మృతి చెందాయి. బోయిన్ పేట కు చెందిన పరశువేనా రాజయ్య యాదవ్ గొర్రెలను మేత కోసం బయటకి తీసుకపోగా ఇంటి వద్ద గొర్రె మేక పిల్లలను ఒక షెడ్డులో ఉంచగా ఆ షెడ్డు లోపలికి పోయి కుక్కలు ఒక్కసారిగా గొర్రెలపై మేక పిల్లలపై దాడి చేసి హతమార్చాయి. దీంతో రాజయ్యకు దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని రాజయ్య బోరున వినిపిస్తూ చెప్పాడు. గ్రామంలో కుక్కలు సైరవిహారం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరారు.

నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు

-ఆదాయం రెట్టింపు కోసం బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూనా వైన్స్ యజమాన్యం

ఎక్సైజ్ అధికారుల దర్శన భాగ్యం ఎప్పుడు.?

వార్తాపత్రికల్లో అనేక కథనాలు వచ్చిన అధికారుల నిర్లక్ష్యం వెనక గోప్యం ఏమిటి?

గుడి బడి తేడా లేకుండా వెలుస్తున్నా బెల్ట్ షాపులు

మంథని ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్)
ముత్తారం మండల కేంద్రంలో రోజు రోజుకి విచ్చలవిడి గా మందు దుకాణాలు దర్శనమిస్తున్నాయి. ఇష్టానుసారంగా ఎవరికి ఇష్టమైన అంత రేటుకు అమ్మకాలు జరుగుతున్నాయి. వైన్ షాప్ లో ఎక్సైజ్ శాఖ నిర్ణయించిన నిష్ఠిత ధరకి మద్యం విక్రయించడం కొనసాగించాలి,కానీ వైన్ షాపులు తంతు చూస్తే అధిక వసూలు చేస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.మద్యం అధిక విక్రయ%శీ% లక్ష%శీ%గా ముత్తరాం మండలంలో బెల్ట్ షాపులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. వైన్ షాపు యజమానులు విక్రయాలు టార్గెట్లను అధిగమించేందుకు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి,మండల పరిధిలో వందలాది బెల్ట్ షాపులు కనివిని ఎరుగని రీతిలో వెలిశాయని దీంతో వీధి వీధిలో గుడి ముందు బడి ముందు మందు బాబులు జోగుతున్నరని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మద్యం వ్యాపారం జోరుగా సాగేందుకు వైన్ షాప్ యాజమాన్యం బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఇందులో ఎక్సైజ్ అధికారులు మమేఖంగా ఉండడంతో మద్యం షాపుల ఓనర్లు మునుపెన్నడు లేని విధంగా మద్యం విక్రయాలు జోరుగా కొనసాగిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మండలంలో వందలాది బెల్ట్ షాపుల దందా ఏదేచ్ఛగా సాగుతుండ టం ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని బెల్ట్ షాపులను నిర్మూలించాల్సిన అధికారుల నిర్లక్ష్యంపై గ్రామ ప్రజలు తీవ్ర కోప స%శీ%ద్రంలో ఉన్నారు. తమ పిల్లలు భవిష్యత్తు తమ కుటుంబ భవిష్యత్తు ఏమైపోతాయని ఈమద్యం తాగి కుటుంబ పోషణ కూడా తమ భర్తలు పట్టించుకుంటలేరని తమ జీవితాలను ఈ బెల్ట్ షాపులు ఉండటం వల్ల చిన్న భిన్నం అయిపోతున్నాయని గ్రామ ప్రజలు వారి గోడును వెళ్లగక్కారు. అక్రమంగా వెలిసిన బెల్ట్ షాపులు పచ్చని సంసారంలో నిప్పులు పోస్తున్నాయని ప్రశాంతంగా ఉన్న కుటుంబాల్లో బెల్ట్ షాపులు అశాంతిని రేపుతున్నాయని అందుబాటులో బెల్ట్ షాపులు ఉండడంతో మద్యానికి బానిసలు అవుతున్నారని దీంతో కుటుంబాల్లో గొడవలు కలతలు నిత్యకృత్య%శీ% అవుతునాయని. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ మద్యానికి బానిసలు అవుతున్నారని బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలను తమ ఇష్టానుసారంగా సాగిస్తు. కుటుంబాల వినాశనానికి కారణమైన బెల్ట్ షాపులను రద్దు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఆదాయం రెట్టింపు కొరకు బెల్ట్ షాపులకు ప్రోత్సాహం ఇస్తున్న వైన్ షాప్ యాజమాన్యం.అంతేకాకుండా తమ ఆదాయం రెట్టింపు కోసం బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న వైన్ షాప్ యజమాన్యం వివిధ రకాల బ్రాండ్లు కలిగిన, కింగ్ ఫిషర్ బీర్, రాయల్ స్టాక్, ఐబీ, ఎంఎచ్ మద్యం బాటిల్ లను బెల్ట్ షాపులకు తరలిస్తూ మైదాన ప్రాంతంలో విక్రయాలు జరగని మద్యం సీసాలను వైన్ షాపుల్లో ఉంచుతూ మద్యం ప్రియులు మద్యం శేవించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా చేస్తున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా బెల్ట్ షాపుల దందాకు అవకాశం ఇస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్స్ ప్రధానంగా వినిపిస్తున్నాయి. మద్యం షాపుల వద్ద ఎమ్మార్పీ ధరల పట్టిక ఏర్పాటు చేయాలని. నిష్ఠిత ధరలకే విక్రయాలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎక్సైజ్ అధికారుల దర్శన భాగ్యం ఎప్పుడు.?
సిండికేట్ కనుసైగలోనే ఇదంతా జరుగుతుందని మండల పరిధిలోగల బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు కొరడాలు చూపించకుండా చిన్న చిన్న షాపుల పై మాత్రం వారి అధికారాన్ని చాలఇస్తున్నారని. అక్రమ మందు దోపిడీదారులు అరికట్టరని బడి గుడి అని తేడా లేకుండా బడికి వెళ్లే దారిలోనే మద్యం దుకాణాలు విచ్చడవిడిగా తెరిచి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఆటంకం కలిగిస్తున్నారని అధికారుల దర్శన భాగ్యం ఎప్పుడు అవుతుంది అని ప్రజలు వాపోతున్నారు%శీ

వార్తాపత్రికల్లో అనేక కథనాలు వచ్చిన అధికారుల నిర్లక్ష్యం వెనక గోప్యం ఏమిటి.?
పలుమార్లు వార్త పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులకి ఫిర్యాదు ఇచ్చినప్పటికీ దాన్ని తేలిగ్గా కొట్టి పారేస్తున్నారని పలుమార్లు కథనాలు వార్తలు రాస్తున్నప్పటికీ అధికారులు చలనం లేకుండా వ్యవహరిస్తున్నారనిగ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా కళ్ళు తెరిచి ఉన్నత అధికారులు సంబంధిత శాఖ వారు అడ్డదిడ్డంగా వెలుస్తున్నా వందలాది బెల్ట్ షాపులపై కొరడా విధించాలని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వారి పై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

25 ఏళ్ల తర్వాత అ'పూర్వ' విద్యార్థుల కలయిక

రామగిరి, ఫిబ్రవరి 04 (నినాదం న్యూస్):
సెంటినరీ కాలనీలో ప్రగతి ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది.1999-2000 సంవత్సరంలో తెలుగు మీడియం లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 25 సంవత్సరల తర్వాత విద్యార్థులందరూ ఒకే వేదిక వద్దకు చేరడంతో, వారిలో ఆనందోత్సవాలు వెల్లువెత్తాయి. ఒకే వేదిక మీదికి రావడంతో ప్రస్తుతము ఎవరు ఏమి చేస్తున్నారు, తమ కుటుంబాల గురించి ఉత్సాహంగా చెప్పుకున్నారు. సహపంక్తి భోజనాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు. కేశవరెడ్డి,డైరెక్టర్ మిర్యాల రాజిరెడ్డి, మిర్యాల నాగరాజా కుమారి, దేవేందర్ రెడ్డి,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా

-ఫోటోగ్రాఫర్లకు పరివార్ కార్డుల పంపిణీ

-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ఫిబ్రవరి 04: (నినాదం న్యూస్):
జిల్లాలోని ఫోటోగ్రాఫర్ ల సంక్షేమానికి కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ప్రైవేట్ హాల్లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్ల మేళాకు ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల సౌకర్యార్థం ఫోటో భవ నిర్మాణానికి కృషి చేస్తానని, 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయకుమార్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, ఫోటోటెక్ టీం ఓం ప్రకాష్, జూలూరి మధు,జిలా కార్యవర్గ సభ్యులు, 14 మండలాల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారిలతో అధిక సంఖ్యలో ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి, ఫిబ్రవరి 04: (నినాదం న్యూస్):
తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలంటూ పెద్దపల్లి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలోని నేతలు చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, వినోద్, ప్రేమ్ సాగర్ రావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా కేవలం కేసులు ఉన్నవారికి కాకుండా ఉద్యమంలో క్రియాశీలకంగా ఉన్న వారికి కూడా పథకం వర్తించేలా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమకారులు తమ జీవితాలను త్యాగం చేశారని అన్ని విధాల నష్టపోయారని గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తీవ్ర నిరాశతో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్న తమను గుర్తించి ఆదుకుంటారో ఏమో అని ఉద్యమకారులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారుల అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడ నారాయణ రెడ్డి, సుధాకర్, రాజన్న, ప్రకాష్, సత్యనారాయణ, శంకర్, లక్మయ్య, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు...

తెలుగు వెలుగు మహానంది అవార్డు అందుకున్న సంపత్

సుల్తానాబాద్, ఫిబ్రవరి 04 (నినాదం న్యూస్): సుల్తానాబాద్ పట్టణంలోని ఆలేటి సంపత్ కు మార్ క్రీడ విభాగంలో ఉత్తమ సేవలు చేసి నం దుకు గాను తెలుగు వెలుగు మహానంది అవార్డు అందుకున్నారు. ఈ మేరకు గత పది సంవత్స రాల నుండి క్రీడారంగంలో రాష్ట్ర, జాతీయ స్థా యి పోటీలకు పలువురి విద్యార్థి విద్యార్థులను అందిం చిన సందర్భంగా స్వామి వివేకానంద, నే తాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు 2024 వేడుకలలో యువ చైతన్య వెల్ఫేర్ సొసై టీ,విశ్వకర్మ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ శాం తి కృష్ణ సేవా సమితి తెలుగు వెలుగు సాహితీ వేదిక విశ్వకర్మ గాయత్రి నాట్య కళావేదిక సహ కారంతో జరుగుతున్న జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆదివారం సుల్తా నాబాద్ పట్టణానికి చెందిన ఆలేటి సంపత్ కు మార్ కు శాలువాతో సన్మానించి బ్రహ్మశ్రీ పోలో జు రాజ్ కుమార్ మెమొంటోను అందజేశారు . ఈ సందర్భంగా తనకు అవార్డు అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్థిక సాయం అందజేత

రామగిరి ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):
రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన కన్నూరి ఓదెలు అనారోగ్యంతో మృతిచెందగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం 2000 ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి మైదా భారతి వరప్రసాద్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం మాజీ ఎంపిటిసి కన్నూరి విజయ నర్సింగరావు పొన్నం సత్యనారాయణ గౌడ్ గుడిసెల సంతోష్ కన్నూరు శ్రీకాంత్ కన్నూరు వంశీ బొడ్డు కిషన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్‌లో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని ఫిబ్రవరి 4(నినాదం న్యూస్):
కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇ%శీ%డో టు నేపాల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో మంథని షోటో ఖాన్ కరాటే ఇన్స్ట్రక్టర్ కో0ద్ర నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబర్చినారు. కటా విభాగం లో , కుమితే విభాగంలో ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించటం జరిగింది. మెడల్స్ సాదించిన విద్యార్థులు. బీర ఆదిత్య తేజ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో గోల్డ్ మెడల్, కుమీతే లో సిల్వర్, శ్రీ రాజ్ గోల్డ్ మెడల్, వడ్లకొండ శ్రీనిత కటా లో సిల్వర్, హాసిని కటా సిల్వర్, సహస్ర కటా సిల్వర్ మెడల్, శా%శీ%డిత్య సిల్వర్ మెడల్ , , నిక్షేప్ సాయి కటా లో సిల్వర్, ఐశ్వర్య కటా లో బ్రాంజ్, శివకాశి కటా లో బ్రాంజ్ మెడల్ కరాటే పోటిలలో గెలుపొందిన విద్యార్థులను మంథని షోటో ఖాన్ కరాటే జోనల్ ఇన్స్ట్రక్టర్ నూకల భానయ్య, అభినందించారు.

పరామర్శ

మంథని ఫిబ్రవరి 4(నినాదం న్యూస్): జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో కట్కూరి రాంరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పెద్దపెల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పరమార్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఆయన వెంట నాయకులు మండల అధ్యక్షుడు పోతిరెడ్డి కిషన్ రెడ్డి వైస్ ఎంపీపీ రవీందర్ రావు నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జి గా తిప్పారపు సంపత్

పెద్దపల్లి, ఫిబ్రవరి 04: (నినాదం న్యూస్): రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో యువజన కాంగ్రెస్ బలోపేతం చేసే విధంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి పార్లమెంట్ ఎలక్షన్ ఇన్చార్జిలను నియమిం చారు. పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చా ర్జిగా హుజూరాబాద్ నియోజక వర్గానికి చెందిన తిప్పారపు సంపత్ ని నియమించగా సంపత్ మాట్లాడుతూ గ్రామాల వారీగా యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని గ్రామానికి వంద మంది యువకులు కాంగ్రెస్ కి కష్టపడే విధంగా కృషి చేస్తానని పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ముందుకు వెళతామని ఈ సందర్భంగా తెలిపారు. తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి సురభి దివేది, రమేష్ బాబు లకు సంపత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్):
రాష్ట్రంలోని నిరుపేద దళితులకు దళిత బందు,3ఎకరాలు భూమి లాంటి పథకాలను అమలు చేయాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి,రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్ లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ను ఆదివారం హైదరాబాదు లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఎబిసిడి వర్గీకరణ విషయమై సుదీర్ఘంగా చర్చించారు.

ఖమ్మం నగరంలో అర్ధరాత్రి గ్యాంగ్ వార్

-రేవతీ గ్యాంగ్ వర్సెస్ తెల్దారుపల్లి యూత్

-ఘటనపై సీపీ సునీల్ దత్ సీరియస్

-చర్యలకు ఆదేశం

ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్):
ఖమ్మం నగరంలో అర్ధరాత్రి సమయాన యువకులు రెండు గ్రూపులుగా మారి సినిమా ఫైట్ ను తలపించే విధంగా కొట్లాటకు దిగారు . రూరల్ మండల పరిధిలో మద్యం మత్తులో అర్ధరాత్రి యువకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఖమ్మం నగరానికి చెందిన రేవతి సెంటర్ గ్యాంగ్, తెల్దారుపల్లికి చెందిన యువకులకు ఈ గ్యాంగ్ వార్ జరిగింది. రేవతి సెంటర్ గ్యాంగ్ పిలువబడే యువకులపై గతంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాం లో రాజకీయ నాయకులు ఈ గ్రూప్ లో సంస్కృతిని ఖమ్మం లో పెంచి పోషించారు . ఖమ్మం లోఇదే తరహా దాడులు కొత్తేం కాదు. గత నాలుగు నెలల్లో ఖమ్మం నగరంలో ఇలాంటి ఘటనలు మూడు, నాలుగు సార్లు చోటు చేసుకున్నాయి. స్థానిక నాయకుల అండదండలు ఉండడంతో అప్పట్లో పోలీసులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడంతో వీరి ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోయింది. శనివారం అర్ధరాత్రి తొలుత ఖమ్మం రూరల్ లో కొట్లాట జరుగగా అక్కడ గాయపడ్డ తెల్లారిపల్లి యువకులను పోలీసులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. విషయం తెలుసుకుని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి చేరుకున్న రేవతి సెంటర్ గ్యాంగ్ పోలీసులు ఉండగానే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 50 మంది వరకు కర్రలు, రాడ్లతో తెల్లారిపల్లి యువకులపై విరుచుకుపడ్డారు. సమాచారం మేరకు ప్రభుత్వ ఆసుపత్రి కి అదనంగా పోలీసులు వచ్చినా వారిని అదుపు చేయడానికి శ్రమించాల్సి వచ్చింది . అడ్డుగావచ్చిన ఖమ్మం రూరల్ ఎస్సై సురేష్ సహా కానిస్టేబుల్ పై దాడికి దిగడంతో వారికి గాయాలయ్యాయి. గ్యాంగ్ వార్ ఘటనను ఖమ్మం సీపీ సునీల్ దత్ సీరియస్ గా తీసుకున్నారు . దాడికి పాల్పడిన వారిపై చర్యలకు ఆదేశించారు. దాడికి పాల్పడిన రేవతి సెంటర్ గ్యాంగ్ కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోగా... మిగిలిన వారి కోసం గాలింపు కొనసాగుతున్నారు .

ముందస్తుగా పరీక్షలు చేసుకోవడంతో

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించవచ్చు

కరీంనగర్, ఫిబ్రవరి 4(నినాదం న్యూస్)
కరీంనగర్ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్సిట్యూట్, చల్మేడ క్యాన్సర్ ఇన్సిట్యూట్ ల సహకారంతో మహిళలకు ఉచిత క్యాన్సర్ అవగాహన, నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఆదివారం కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మేయర్ సునీల్ రావు బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కరీంనగర్ పట్టణంలోని కార్పొరేటర్లు, ఇతర నాయకులు ఉచిత క్యాన్సర్ శిభిరానికి ఎక్కువ సంఖ్యలో మహిళలను తీసుకొచ్చి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు.ప్రస్తుత కాలంలో క్యాన్సర్ వ్యాధి చాపకింద నీరులా ఎక్కువ మందికి వస్తున్నందున ముందస్తుగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిభిరంలో పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు.

పంటలు ఎండిపోతున్నాయని పాలేరు

పాత కాలువ గేట్లు ఓపెన్ చేసిన రైతులు

-ఖమ్మం...సూర్యాపేట జాతీయ రహదారిపై రైతుల ధర్నా

-అధికారుల ముందే గేట్లు ఓపెన్ చేసిన రైతులు

పాలేరు జనవరి 04(నినాదం న్యూస్):
పాలేరు !కూసుమంచి మండలంలో పాలేరు జలాశయం వద్ద ఖమ్మం-సూర్యాపేట రహదారి పై పాలేరు పాత కాలువ ఆయకట్టు రైతులు ధర్నా నిర్వహించారు. పాత కలువ కింద వరి, చెరుకు ఇతర పంటలు ఎండి పోతున్నాయని నీటి విడుదల చేయాలని రైతులు అధికారులను కోరగా, అధికారులు స్పందన లేకపోవడం తో రైతులే కలువ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి నీటిని విడుదల చేయాలని కోరామని , కనీసం నెలకి మూడు తడులు విడుదల చేయాలని లేకుంటే పంటలు చేతికి రావని, పెట్టిన పెట్టుబడులు రాక రైతులు నష్ట పోతున్నామని చెపుతున్నారు అందుకే నీటినీ విడుదల చేసిన రైతులు అన్నారు. అధికారులు వద్దన్నా వినకుండా రైతులు గేట్లు ఓపెన్ చేయడం జరిగిందన్నారు. త్రాగునీటికి అవసరమని చెబుతున్న వినకుండా గేట్లు ఓపెన్ చేసి ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా లో మాజీ సిడిసి చైర్మన్ జుకురి గోపాల రావు, రైతు సంఘం నాయకులు రాజు, పుల్లయ్య, నారాయణ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అటో డ్రైవర్ల అవస్థలను అసెంబ్లీలో ప్రస్తావిస్తాం

వారికి 10 వేలు ఇచ్చేలా వత్తిడి తెస్తాం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం న్యూస్): పటాన్‌చెరులో గెలిచామనే తీపి, మన ప్రభుత్వం రాలేదని చేదు ఉంది అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు... ఇది తమకు తీపి చేదుల ఉగాది పచ్చడిగా అభివర్ణించారు.. నేడు జరిగిన పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మనపై ఎంతో నమ్మకం ఉందని, అందుకే . కేవలం 1.8 శాతం ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయామని అన్నారు.. కేసీఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్మాణం, . ప్రగతి భవన్, కొత్త సచివాలయం నిర్మాణాలను కాంగ్రెస్ దుష్ప్రచారానికి వాడుకుందని వివరించారు. ప్రగతి భవన్‌లో 150 రూములు ఉన్నాయని ఉత్తమ్ కుమార్ అప్పట్లో ఆరోపించారని . ఇప్పుడు ఎన్ని ఉన్నాయని అసెంబ్లీ సాక్షిగా అడిగితే తల కిందికి వేసుకున్నారన్నారు.. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నామని, అంతే తప్ప ప్రభుత్వాన్ని కూల్చాలని, తాము అధికారంలో రావాలని కోరుకోవడం లేదని చెప్పారు.. . హామీలో విషయంలో కాంగ్రెస్ ప్రకటివంచిన తేదీలలో అమలు కాలేదు కాబట్టే ప్రశ్నిస్తున్నామన్నారు..రైతుబంధు ఇస్తున్నామని తాను చెబితే ఎన్నికల కమిషన్ దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేసి ఆపించారని, కాంగ్రెస్ పెంచిన రైతుబంధును ఇవ్వకుండా మాట తప్పిందని, వడ్లకు బోనస్ ఇవ్వలేదని హరీష్ గుర్తు చేశారు.. వృద్ధులకు 4 వేల పింఛన్ ఇస్తామని చెప్పి, చివరకు జనవరిలో 2 వేల పింఛన్ ఇవ్వకుండా ఒక నెల పింఛన్ ఎగ్గొట్టారని రేవంత్ సర్కార్ పై విరుచుకుపడ్డారు... కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందన్న చందంగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు... ఇళ్లకు ఉచిత కరెంట్, 15వేల రైతు బంధు, డిసెంబర్ 9న రుణమాఫీ.. ఇలాంటి జూటా మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు.. ప్రభుత్వ నిర్ణయంతో 15 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, . ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్లను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు... కాగా, ఎన్నికల కోడ్ వచ్చే లోపే ఎన్నికల హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ మెడలు వంచి డిమాండ్ చేద్దామని బిఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు.. ఇతర రాష్ట్రాల్లో హామీలు అమలు చేయకపోవడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వాలు పోయాయని, . తెలంగాణలోనూ అదే జరగబోతోందని జ్యోస్యం చెప్పారు.. కాంగ్రెస్ ఢిల్లీలో అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని,. దానికి వేసే ఓటు నిరుపయోగమేనని పేర్కొన్నారు తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది ఒక్క బీఆర్ఎస్ మాత్రమే అని అన్నారు. ఢిల్లీలో మన గొంతును బలంగా వినిపించాలంటే పార్లమెంటులో మనకు బలం ఉండాలని , ఎన్నికల్లో సత్తా చూపాలని కోరారు... బీజేపీ రాముడి పేరుతో ఓట్లు అడుగుతోందని, . మహిపాల్ అన్న పటాన్‌చెరులో 150 గుళ్లు కట్టించారని, కేసీఆర్ యాదాద్రి గుడి కట్టించారని అంటూ . ఆ పేరుతో తాము ఓట్లు అడగలేదన్నారు.. ఆటో డ్రైవర్ల అవస్థలను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని, వారికి నెలకు 10 వేలు ఇచ్చేలా రేవంత్ సర్కార్ పై వత్తిడి తెస్తామని హరీష్ రావు స్పష్టం చేశారు.

షాకింగ్ నిర్ణయం తీసుకున్న డార్లింగ్!

ఆ రెండు మూవీస్ తరువాతే

సలార్ 2, స్పిరిట్

ప్రభాస్ కెరీర్‌లో మరో లాంగ్ బ్రేక్ తప్పదా..? నిన్నమొన్నటి వరకు రోజు కూడా గ్యాప్ లేకుండా షూటింగ్ చేసిన రెబల్ స్టార్.. ఉన్నట్లుండి నెల రోజులకు పైగానే బ్రేక్ తీసుకోబోతున్నారా..?సడన్ బ్రేక్‌కు రీజన్ హెల్త్ ఇష్యూసా లేదంటే రిలాక్స్ అవ్వడానికే యూరప్ వెళ్లబోతున్నారా..? ప్రభాస్ సర్జరీ ఇష్యూ మళ్లీ తిరగబెట్టిందా..? గత ఆరేడు నెలలుగా క్షణం తీరికలేకుండా వరసగా షూటింగ్ చేస్తూనే ఉన్నారు ప్రభాస్. ఓ వైపు సలార్.. మరోవైపు కల్కి.. ఇంకోవైపు ఖాళీ టైమ్ దొరికినపుడు మారుతి రాజా సాబ్ లు పూర్తి చేస్తున్నారు ప్రభాస్.ప్రభాస్ కెరీర్‌లో మరో లాంగ్ బ్రేక్ తప్పదా..? నిన్నమొన్నటి వరకు రోజు కూడా గ్యాప్ లేకుండా షూటింగ్ చేసిన రెబల్ స్టార్.. ఉన్నట్లుండి నెల రోజులకు పైగానే బ్రేక్ తీసుకోబోతున్నారా..? సడన్ బ్రేక్‌కు రీజన్ హెల్త్ ఇష్యూసా లేదంటే రిలాక్స్ అవ్వడానికే యూరప్ వెళ్లబోతున్నారా..?ప్రభాస్ సర్జరీ ఇష్యూ మళ్లీ తిరగబెట్టిందా..? గత ఆరేడు నెలలుగా క్షణం తీరికలేకుండా వరసగా షూటింగ్ చేస్తూనే ఉన్నారు ప్రభాస్. ఓ వైపు సలార్.. మరోవైపు కల్కి.. ఇంకోవైపు ఖాళీ టైమ్ దొరికినపుడు మారుతి రాజా సాబ్ లు పూర్తి చేస్తున్నారు ప్రభాస్.ఇందులో సలార్ మొన్న డిసెంబర్‌లో విడుదలై దాదాపు 700 కోట్లు వసూలు చేసింది. ఇప్పుడు ఫోకస్ అంతా కల్కి, రాజా సాబ్‌పై పెట్టారు ప్రభాస్. తీరిక లేకుండా షూట్ చేస్తుండటంతో బాగా అలిసిపోయారు ప్రభాస్.అందుకే నెల రోజులకు పైగానే బ్రేక్ ఇవ్వాలని ప్రభాస్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే యూరప్ వెళ్లనున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఈ ట్రిప్ రిలాక్స్ కోసమని కొందరు చెప్తుంటే.. కాదు సర్జరీ కోసమని మరికొందరు అంటున్న మాట.బాహుబలి సమయంలోనే ప్రభాస్ కాలికి గాయాలయ్యాయి. అప్పట్నుంచి ఆ గాయాలు రెబల్ స్టార్‌ను ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. గతేడాది యూరప్ వెళ్లి కాలికి సర్జరీ కూడా చేయించుకున్నారు ప్రభాస్.ఆ తర్వాత మళ్లీ సలార్, కల్కి, రాజా సాబ్‌తో బిజీ అయిపోయారు. తీరిక లేని షెడ్యూల్స్ కారణంగా గాయం తిరగబెట్టినట్లు తెలుస్తుంది. సలార్‌లో ఫైట్ సీక్వెన్సులు చేయడంతో గాయం మళ్లీ మొదటికి వచ్చిందని.. దానికోసమే సర్జరీ కోసం యూరప్‌కు వెళ్తున్నారని ప్రచారం జరుగుతుంది.అందుకే 40 రోజుల బ్రేక్ తీసుకోబోతున్నారు ప్రభాస్. వచ్చిన తర్వాత ముందు కల్కి, రాజా సాబ్ పూర్తి చేసి.. ఆ తర్వాతే సలార్ 2, స్పిరిట్‌పై ఫోకస్ చేయబోతున్నారు ప్రభాస్. మరి నిజంగానే సర్జరీ కోసమే వెళ్తున్నారా లేదంటే రిలాక్స్ కోసమా అనేది ప్రభాసే చెప్పాలి.

రూట్ మార్చిన కీర్తి సురేష్.!

సాయి పల్లవిని ఫాలో అవుతున్న మహానటి

ఇటు కీర్తి సురేష్.. అటు సాయి పల్లవి.. ఇద్దరూ ఇద్దరే. ఇంకా చెప్పాలంటే మోడ్రన్ మహా నటీమణులు. గ్లామర్ ప్రపంచంలో ఉంటూ.. పర్ఫార్మెన్సుతో స్టార్ ఇమేజ్ తెచ్చుకున్నారు.ఇప్పుడు ఈ ఇద్దరూ ఒకేసారి ఛలో బాలీవుడ్ అంటున్నారు. మరి అక్కడ కూడా కీర్తి, సాయి పల్లవి మాయ చేస్తారా..? గ్లామర్ షో చేయకుండా స్టార్ లీగ్‌లోకి ఎంట్రీ ఇస్తారా..? పాన్ ఇండియన్ ల ట్రెండ్ మొదలయ్యాక.. సింగిల్ లాంగ్వేజ్‌కు పరిమితం కావడానికి హీరోయిన్లు కూడా ఆసక్తి చూపించడం లేదు.ఇటు కీర్తి సురేష్.. అటు సాయి పల్లవి.. ఇద్దరూ ఇద్దరే. ఇంకా చెప్పాలంటే మోడ్రన్ మహా నటీమణులు. గ్లామర్ ప్రపంచంలో ఉంటూ.. పర్ఫార్మెన్సుతో స్టార్ ఇమేజ్ తెచ్చుకున్నారు.ఇప్పుడు ఈ ఇద్దరూ ఒకేసారి ఛలో బాలీవుడ్ అంటున్నారు. మరి అక్కడ కూడా కీర్తి, సాయి పల్లవి మాయ చేస్తారా..? గ్లామర్ షో చేయకుండా స్టార్ లీగ్‌లోకి ఎంట్రీ ఇస్తారా..?పాన్ ఇండియన్ ల ట్రెండ్ మొదలయ్యాక.. సింగిల్ లాంగ్వేజ్‌కు పరిమితం కావడానికి హీరోయిన్లు కూడా ఆసక్తి చూపించడం లేదు. అందుకే ముంబైలోనూ జెండా ఎగరేయాలని చూస్తున్నారు.తాజాగా కీర్తి సురేష్, సాయి పల్లవి కూడా ముంబై ట్రైన్ ఎక్కేసారు. తెరీ రీమేక్‌లో వరుణ్ ధావన్‌తో కీర్తి జోడీ కడుతుంటే.. అమీర్ ఖాన్ తనయుడు జునైద్‌తో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు సాయి పల్లవి.జవాన్‌తో బాలీవుడ్‌ను ఊపేసిన అట్లీ.. ప్రస్తుతం హిందీలో నిర్మాతగా మారారు. తెరీని వరుణ్ ధావన్‌తో తనే నిర్మాతగా రీమేక్ చేస్తున్నారు. ఖలీస్ ఈ కు దర్శకుడు. ఇందులో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.ఈ మధ్యే మూవీ ఓపెనింగ్ జరిగింది. తాజాగా సోషల్ మీడియాలో కీర్తి ఫోటో పోస్ట్ చేస్తే.. డేట్స్ ఇవ్వు అమ్మా అంటూ వరుణ్ ధావన్ రిప్లై ఇచ్చారు.. ఇది వైరల్ అవుతుందిప్పుడు. మరోవైపు సాయి పల్లవి చెల్లి పెళ్లి పనులతో కొన్ని రోజులుగా షూటింగ్‌కు దూరంగా ఉన్నారు.త్వరలోనే నాగ చైతన్య తండేల్ సెట్‌లో జాయిన్ కానున్నారు. దాంతో పాటు జునైద్ నెక్స్ట్ షెడ్యూల్ జపాన్‌లో జరగనుంది. తండేల్ షెడ్యూల్ తర్వాత అమీర్ కొడుకు కు వెళ్లనున్నారు సాయి పల్లవి. మొత్తానికి ఈ ఇద్దరు హీరోయిన్ల జాతకాలు బాలీవుడ్‌లో ఎలా మారనున్నాయో చూడాలి.

ఎల్లోరాశిల్పంలా హెయలుపోతున్న కృతిసనన్..

చూస్తే ఫిదా అవ్వాల్సిందే

సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన వన్ నేనొక్కడినే తో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది పొడుగుకాళ్ల సుందరి కృతిసనన్. వన్ నేనొక్కడినే ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయినప్పటికీ కృతిసనన్ నటనకు , అందానికి మంచి మార్కులు పడ్డాయి.సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన వన్ నేనొక్కడినే తో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది పొడుగుకాళ్ల సుందరి కృతిసనన్.వన్ నేనొక్కడినే ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయినప్పటికీ కృతిసనన్ నటనకు , అందానికి మంచి మార్కులు పడ్డాయి.ఆతర్వాత నాగ చైతన్యతో కలిసి దోచేయ్ అనే చేసింది. ఈ నిరాశపరిచింది. దాంతో బాలీవుడ్ కు తిరిగి చెక్కేసింది.అక్కడ వరుసగా ఆఫర్స్ అందుకుంటూ బిజీ హీరోయిన్ గా మారిపోయింది. ఇటీవలే ఆదిపురుష్ తో తిరిగి తెలుగు ప్రేక్షకులను

పలకరించింది.ఇక సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అభిమానులతో టచ్ లో ఉండే కృతిసనన్ తాజాగా కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది

ట్రెండింగ్‌లో 'కుర్చీ మడతపెట్టి'.. విడుదలకి అద్భుతమైన స్పందన

గుంటూరు కారం నుంచి మరో వీడియో సాంగ్ రిలీజ్ అయ్యింది. మెగా డాటర్ నిహారిక సిల్వర్ స్క్రీన్ రీ ఎంట్రీకి రెడీ అవుతున్నారు. ఓ మలయాళ లో నిహారిక హీరోయిన్‌గా నటిస్తున్నారు.మూడున్నర దశాబ్దాల తరువాత మణిరత్నం, కమల్ హాసన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న థగ్ లైఫ్. విజయ్ సేతుపతి, సూరి లీడ్ రోల్స్‌లో వెట్రిమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన సూపర్ హిట్ మూవీ విడుతలై. బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ స్క్విడ్ గేమ్ సీక్వెల్ నవంబర్ 22 నుంచి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.గుంటూరు కారం నుంచి మరో వీడియో సాంగ్ రిలీజ్ అయ్యింది. రిలీజ్‌కు ముందే సూపర్ హిట్ అయిన కుర్చీ మడతపెట్టి పాట ఫుల్ వీడియో రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఈ పాటలో మహేష్ చేసిన మాస్ డ్యాన్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన గుంటూరు కారం ఇప్పటికీ మంచి వసూళ్లు సాధిస్తోంది.మెగా డాటర్ నిహారిక సిల్వర్ స్క్రీన్ రీ ఎంట్రీకి రెడీ అవుతున్నారు. ఓ మలయాళ లో నిహారిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈ కు సంబంధించిన ఎనౌన్స్‌మెంట్ వచ్చింది. మద్రాస్‌కారన్ అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ మూవీలో షేన్ నిగమ్ హీరోగా నటిస్తున్నారు. ఎస్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.మూడున్నర దశాబ్దాల తరువాత మణిరత్నం, కమల్ హాసన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న థగ్ లైఫ్. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ నెక్స్ట్ షెడ్యూల్‌ను రష్యాలో ప్లాన్ చేసింది చిత్రయూనిట్. ఇటీవల చెన్నైలో జరిగిన తొలి షెడ్యూల్‌లో కమల్ హాసన్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు.విజయ్ సేతుపతి, సూరి లీడ్ రోల్స్‌లో వెట్రిమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన సూపర్ హిట్ మూవీ విడుతలై. తెలుగులో విడుదల పేరుతో రిలీజ్ అయిన ఈ ఇక్కడ కూడా మంచి విజయం సాధించింది. రోటర్‌డామ్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించిన ఈ మూవీకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 15 నిమిషాల పాటు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు ప్రేక్షకులు. బస్టర్ వెబ్ సిరీస్ స్క్విడ్ గేమ్ సీక్వెల్ నవంబర్ 22 నుంచి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీనికి స్క్విడ్ గేమ్ ది ఛాలెంజ్ అనే టైటిల్ పెట్టారు. తొలి భాగంలో కనిపించిన చాలా పాత్రలు సీక్వెల్‌లోనూ ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతుంది.